నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల
శుక్రవారం 31 అక్టోబర్ 2025 15 పేజీలు
సూర్య www.suryaa.com 19వ వసంతంలోకి



# అన్నదాత కష్టార్జితం వర్షార్పణం





## - భారీ వర్షానికి సెంటర్లలో తడిచిన ధాన్యం...
## - నీటిపాలైన వరి పంట పొలాలు..





సూర్య ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రతినిధి

గత రెండు రోజులుగా తుఫాన్ ప్రభావంతో కురిసిన భారీ వర్షానికి అన్నదాతలను అతలాకుతలం చేసింది. గత పక్షం రోజుల నుండి రైతన్నలు వరి పంటను కోసి వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల సెంటర్‌కు తరలించి అరబోశారు. గత రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురిసిన భారీ వర్షానికి ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాలలో రైతులు కోసిన వరి పంట ధాన్యం మంగళవారం రాత్రి నుండి గురువారం ఉదయం వరకు కురిసిన భారీ వర్షానికి ఆరబోసిన వరి ధాన్యం కుప్పల కిందికి నీరు వచ్చి తడిచి ముద్దయ్యాయి. ఆరుగాలం కష్టించిన తమ కష్టార్జితం ఒక్క రోజులోనే తుఫాన్ ప్రభావంతో తమ పంట పొలాలు వరి ధాన్యం కుప్పలు కన్నీటి పాలయ్యాయని రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. తడిచిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేసి తమను ఆదుకోవాలని రైతులు డిమాండ్ చేశారు. (వివరాలు లోపలి పేజీల్లో)









# క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉంటూ ప్రజలను ఆదుకోవాలి






- రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో ప్రభుత్వ అధికారుల సెలవులు రద్దు
- తుఫాన్ నష్టంపై సమగ్ర నివేదిక సిద్ధం చేయాలి
- మంత్రులు, అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించాలి
- ప్రాణ నష్టం సంభవించకుండా చర్యలు
- 24/7 అత్యవసర సిబ్బంది అందుబాటులో ఉండాలి
- మొంథా తుఫాన్ సహాయక చర్యలపై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన సీఎం

సూర్య కరీంనగర్ ప్రతినిధి 2లో

# అధైర్యపడొద్దు నష్టపోయిన రైతులను ఆదుకుంటాం

- చిగురుమామిడి మండలంలోని పలు గ్రామాల్లో పర్యటించిన మంత్రి పొన్నం ప్రభాకర్
- నష్టపోయిన రైతుల వివరాలను నమోదు చేయాలని ఆదేశం



సూర్య చిగురుమామిడి 2లో

# క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉంటూ ప్రజలను ఆదుకోవాలి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**




మొంథా తుఫాన్ నేపథ్యంలో మంత్రులు, అధికారులు ప్రభావిత ప్రాంతాలలో క్షేత్ర స్థాయిలో అందుబాటులో ఉంటూ ప్రజలను ఆదుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. మొంథా తుఫాన్ సహాయక చర్యలపై సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వర రావు, ఉత్తంకుమార్ రెడ్డి, సీతక్క, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. రామ కృష్ణారావులతో కలిసి అన్ని జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ నుండి హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రానికి మండల స్థాయి అధికారి ఇంచార్జిగా పెట్టాలని, ధాన్యం కొనుగోలు చేయడం, అవసరమైన గన్ని బ్యాగులు, టార్పాలిన్ కవర్లు అందుబాటులో పెట్టుకోవడం, ధాన్యం తరలింపు, అవసరమైతే స్థానికంగా ధాన్యం స్టోర్ చేయడం వంటి పనులు చేపట్టాలని అన్నారు. ప్రతి రోజు ధాన్యం కొనుగోలు కేంద్రం నుండి కలెక్టర్ కు క్షేత్రస్థాయి పరిస్థితులపై రిపోర్ట్ అందించాలని అన్నారు. ప్రతి కలెక్టరేట్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని, ధాన్యం కొనుగోలు ప్రభుత్వానికి చాలా కీలకమని, జిల్లా కలెక్టర్లు ప్రత్యేకంగా శ్రద్ధ పెట్టి క్షేత్ర స్థాయిలో పని చేయాలని అన్నారు. మొంథా తుఫాన్ వల్ల దెబ్బతిన్న రోడ్ల వద్ద వాహనాల రాకపోకలు నిలిపి వేయాలని అన్నారు. ఉధృతంగా ప్రవహించే వాగులు, నీటి వనరుల సమాచారం తెలుసుకొని, వాటికి సమీపంలో ఉన్న రోడ్లు, వంతెనలపై రాకపోకలను నిలిపివేయాలని, దీని కోసం స్థానిక పోలీస్ అధికారుల సహకారం తీసుకోవాలని అన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో భారీ వర్షాలు పడటం వల్ల తీవ్రంగా నష్టం జరిగిందని అన్నారు. పంట కోతల సమయంలో ఇలాంటి తుఫాన్ రావడం దురదృష్టకరమని, రైతులకు మొంథా తుఫాన్ తీవ్ర ఆవేదన కలిగించిందని సీఎం తెలిపారు. వరదల నేపథ్యంలో విద్యుత్ పునరుద్ధరణ యుద్ధ ప్రాతిపదికన జరిగేలా యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని, విద్యుత్తు స్తంభాలు, ట్రాన్స్ ఫార్మర్, ఇతర పరికరాలు ఫీల్డ్ లో సిద్ధం పెట్టుకోవాలని, విద్యుత్ సిబ్బంది సెలవులు రద్దు చేయాలని, మొబైల్ ట్రాన్స్ ఫార్మర్ లు సన్నద్ధం చేయాలని, ప్రజలకు నిరంతరాయ విద్యుత్ సరఫరా ఉండేలా చూడాలని అన్నారు. తుఫాన్ వల్ల ప్రాణ నష్టం జరగకుండా అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఉమ్మడి జిల్లా ఇంచార్జి మంత్రులు క్షేత్ర స్థాయిలో అందుబాటులో ఉంటూ ప్రజలను ఆదుకోవాలని అన్నారు. డిజాస్టర్ మేనేజ్మెంట్ యాక్ట్ క్రింద అవసరమైతే ఫంక్షన్ హాల్ లను వినియోగిస్తూ పంటలను స్టోర్ చేయాలని అన్నారు. ఎస్.డి.ఆర్.ఎఫ్ బృందాలను అవసరమైన జిల్లాలకు తరలించాలని అన్నారు. తుఫాన్ ప్రభావిత ప్రాంతాలలో కలెక్టరేట్ లలో టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేయాలని అన్నారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని, అక్కడ వారికి అవసరమైన వైద్యం, ఆహారం, ఇతర ఏర్పాట్లు చేయాలని అన్నారు. ప్రధాన కార్యదర్శి కె రామకృష్ణారావు మాట్లాడుతూ మొంథా తుఫాన్ తెలంగాణ రాష్ట్రంపై తీవ్ర ప్రభావం చూపిందని అన్నారు. మరో 2 రోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున అధికారులు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. తుఫాన్ కారణంగా వచ్చిన భారీ ఆస్తి నష్టం నేపథ్యంలో ప్రజలకు అండగా నిలిచేలా ప్రభుత్వ యంత్రాంగం పని చేయాలని అన్నారు. ఆర్ అండ్ బీ, పంచాయతీ రాజ్ సంబంధించి దెబ్బతిన్న రోడ్లు యుద్ధ ప్రాతిపదికన తాత్కాలిక మరమ్మత్తులు చేసి వాహనాల రాకపోకలను వీలైనంత మేరకు పునః ప్రారంభించాలని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా దెబ్బతిన్న కాల్వలు, తెగిపోయిన చెరువులు, మీడియం ప్రాజెక్టుల నష్టం అంచనాలను తయారు చేయాలని అన్నారు. ఈ సమావేశంలో కలెక్టర్ సిపి లతోపాటు అడిషనల్ కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, లక్ష్మీ కిరణ్, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, ఆర్డీవో మహేశ్వర్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



## అధైర్యపడొద్దు నష్టపోయిన రైతులను ఆదుకుంటాం.

**సూర్య చిగురుమామిడి**

చిగురుమామిడి మండలములో భారీ వర్షాలతో నష్టపోయిన రైతులు ఎవరు అధైర్యపడొద్దని,నష్టపోయిన రైతులను ప్రభుత్వం తరఫున ఆదుకుంటామని రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హామీ ఇచ్చారు. మండలంలో వరద ప్రభావిత ప్రాంతాల్లో గురువారం రాష్ట్ర రవాణా,బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పర్యటించారు. చిగురుమామిడి నుండి వస్తున్న వరద ప్రభావంతో సీతారాంపూర్ చౌరస్తా నుండి గ్రామం లోపల వరకు దెబ్బతిన్న రోడ్డును,కూలిన విద్యుత్ స్తంభాలు,దెబ్బతిన్న పంటలను పరిశీలించారు. వరద ప్రభావంతో వరి పొలాల్లోకి పూర్తిక ఇసుక మేటలు వేయడంతో తీవ్రంగా నష్టపోయరాని,నష్టపోయిన రైతులను ప్రభుత్వం తరుపున ఆదుకుంటామని హామీ ఇచ్చారు. అనంతరం ఇందుర్తి కోహెడ మధ్య లోలెవెల్ బ్రిడ్జిపై నుండి వరద వెళ్తుండటంతో దానిని పరిశీలించారు. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అడిషనల్ కలెక్టర్ అశ్వినీ తానాజీ వకడే,సీపీ గౌస్ ఆలం,హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతి రెడ్డి,ఇతర ముఖ్య నేతలు,అధికారులు మంత్రితో పరిశీలించారు. అనంతరం మంత్రి పొన్నం ప్రభాకర్ ఇందుర్తి లో లెవెల్ బ్రిడ్జి లో పై నుండి వరద ఉధృతంగా ప్రవహిస్తుందని,ఇది ఈ సంవత్సరంలో మూడు సార్లు ఇలా పై నుండి వరద పోతుందన్నారు. ఇందుర్తి నుండి కోహెడ వెళ్ళే ఈరోడ్డు లో బ్రిడ్జి పై నుండి వరద వెళ్ళడం వల్ల రాకపోకలు ఇబ్బందులు కలుగుతున్నాయి. ఇందుర్తి కోహెడ మధ్య హైలెవల్ బ్రిడ్జి మంజూరు చేస్తామన్నారు. రేపు ముఖ్యమంత్రి ఇక్కడికి వచ్చినప్పుడు ఈ బ్రిడ్జిపై రిప్రజెంటేషన్ ఇస్తామన్నారు. ఇది కరీంనగర్ జిల్లా సిద్దిపేట జిల్లా మధ్య ఉన్న లింక్ రోడ్డు,వరదలకు కొట్టుకుపోయిన రోడ్లు,నష్టపోయిన పంటలను మొత్తం రికార్డ్ చేయాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చామన్నారు. కరీంనగర్ జిల్లాకి సంబంధించి రైతులకు ఎక్కడ ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటుందన్నారు.

# తుది దశలో ఉన్న ఇండ్లను పూర్తి చేయాలి

**- గృహ ప్రవేశాలకు సిద్ధం చేయాలి**

**-ఇందిరమ్మ ఇళ్లకు ఇప్పటిదాకా దాదాపు రూ. 49 కోట్ల 85 లక్షల ఆర్థిక సాయం లబ్ధిదారుల బ్యాంక్ ఖాతాలో జమ**

**-వివిధ దశల్లో ఉన్న ఇండ్లు వేగంగా నిర్మించాలి -ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**-ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల పురోగతిపై వివిధ శాఖల అధికారులతో సమీక్ష**

**సూర్య రాజన్న సిరిసిల్ల**



జిల్లాలో తుది దశలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను పూర్తి చేసి, గృహ ప్రవేశాలకు సిద్ధం చేయాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. జిల్లాలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పురోగతిపై జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో గురువారం హౌసింగ్, గ్రామీణ అభివృద్ధి శాఖ, ఎంపీడీఓలు, మండల ప్రత్యేక అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ మాట్లాడారు. జిల్లాలో మొత్తం 7918 ఇండ్లు మంజూరు చేయగా, 5361 ఇండ్లకు ముగ్గు పోయడం జరిగిందని, 2042 బేస్ మెంట్ లెవెల్, 1011 గోడల లెవెల్, 962 స్లాబ్ లెవెల్ ఉండగా, 8 ఇండ్లు పూర్తి అయ్యాయని, ఇండ్ల లబ్ధిదారుల బ్యాంక్ ఖాతాల్లో ఇప్పటిదాకా రూ. 49 కోట్ల 85 లక్షల ఆర్థిక సహాయం జమ అయిందని తెలిపారు. నిరుపేదలకు ఇండ్లు ఖచ్చితంగా ఉండాలనే సదుద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని ప్రారంభించిందని వెల్లడించారు. అన్ని మండలాల్లో నిర్మాణం పూర్తయిన ఇండ్లను సాధ్యమైనంత త్వరగా ప్రారంభించేందుకు సన్నాహాలు చేయాలని సూచించారు ప్రతీ మండలంలో వారం రోజుల్లో కనీసం ఒక్కో ఇందిరమ్మ ఇండ్లను ప్రారంభించాలని ఆదేశించారు. విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ చూపిన కోనరావుపేట మండల అధికారులను అభినందించారు. ఇదే స్ఫూర్తిని కొనసాగించి, అన్ని ఇండ్లను పూర్తి చేసేలా చూడాలని పిలుపు ఇచ్చారు. జిల్లా వ్యాప్తంగా మంజూరైన ఇండ్ల నిర్మాణం కోసం మార్కింగ్ తప్పనిసరిగా చేయాలని, పనులు వేగంగా పూర్తి చేసేలా రోజు పర్యవేక్షణ చేస్తూ నివేదిక సమర్పించాలని ఆదేశించారు. లబ్దిదారులు ఇండ్లు నిర్మించుకోవడం, పనులు వేగవంతం చేసేందుకు అధికారులు స్వయంగా వెళ్ళి వారికి అవగాహన కల్పించాలని సూచించారు. లబ్దిదారులకు పనులు ప్రారంభించేందుకు అవసరమైన వారికి ఐకేపీ, మెప్మా మహిళా సంఘాల ద్వారా రుణాలు మంజూరు చేయాలని తెలిపారు. ఇండ్లను వేగవంతంగా పూర్తి చేయడానికి అధికారులు ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని, వారం తర్వాత మళ్లీ సమీక్ష నిర్వహిస్తాను, వచ్చే సమీక్ష వరకు ప్రగతి సాధించాలని పేర్కొన్నారు. ప్రతీరోజూ తమ పరిధిలోని గ్రామాలను ఎంపీడీఓ లు సందర్శించి, ఇండ్ల నిర్మాణాలు వేగవంతంగా జరిగేలా పర్యవేక్షించాలని, ఇండ్ల నిర్మాణాలకు సంబంధించిన సామగ్రి ధరల నియంత్రణ, తదితర అంశాలపై యజమానులతో లేబర్ అధికారి సమావేశాలు నిర్వహించాలని ఆదేశించారు. ఇసుకకు సంబంధించిన సమస్యలు ఏమైనా ఉంటే తహశీల్దార్లతో సమన్వయం చేసుకుని ఇండ్ల నిర్మాణాల ప్రగతిని పెంచాలని, ఇప్పటివరకు ఇండ్ల నిర్మాణాలు ఏయే గ్రామాల్లో ప్రారంభించలేదో దానికి సంబంధించిన వివరాలను గృహనిర్మాణ శాఖ పీడీకి సూచించారు. ప్రతి అధికారి తమ హయాంలో ఇండ్లు నిర్మించి ఇస్తే అది మర్చిపోలేని అనుభూతి అని వివరించారు. సమావేశంలో డీఆర్డీవో శేషాద్రి, జడ్పీ డిప్యూటీ సీఈఓ గీత, హౌసింగ్ పీడీ శంకర్ తదితరులు పాల్గొన్నారు.



## పంట నష్టపోయిన రైతుల వివరాల సేకరణ

**సూర్య, హుజురాబాద్**

మొంథా తుఫాన్ కారణంగా కురిసిన భారీ వర్షంతో హుజురాబాద్ మండలంలో దెబ్బతిన్న పంటలను గురువారం వ్యవసాయ శాఖ అధికారులు సేకరించారు. హుజురాబాద్ ఏడిఏ సునీత, హుజురాబాద్ ఏవో భూమి రెడ్డి లు పలు పంటలను పరిశీలించి రైతులతో మాట్లాడారు. మండలంలో పంట నష్టపోయిన రైతుల వివరాలను నమోదు చేయటం జరుగుతుందని, రైతులు అధైర్య పడొద్దని, భరోసాగా ఉండాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ నిఖిల్ కుమార్, రైతులు పాల్గొన్నారు.

## సింగాపూర్ లో రైతుల ధర్నా

**సూర్య, హుజురాబాద్ రూరల్**



హుజురాబాద్ మండలం సింగాపూర్ గ్రామం వద్ద డిబిఎల్ కంపెనీ నిర్లక్ష్యం వల్ల వంట నష్టపోయిన రైతులు గురువారం జాతీయ రహదారి పై ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా తుమ్మనపల్లి సింగిల్ విండో చైర్మన్ కౌరు సుగుణాకర్ రెడ్డి మాట్లాడుతూ డిబిఎల్ కంపెనీ చేస్తున్న రోడ్డు పనులు ఆలస్యంగా చేయడం వల్ల రైతులు తీవ్రంగా పంట నష్టపోయారని అన్నారు. పనులు చేయడంలో నిర్లక్ష్యం వల్ల 150 ఎకరాల వరి పంట రైతులు నష్టపోయారని, దీనికి నష్టపరిహారం ఎవరు చెల్లిస్తారని వారు ప్రశ్నించారు. సింగాపూర్ చెరువు వద్ద సరైన బ్రిడ్జి నిర్మాణం చేయకపోవడం వల్ల రైతులు నష్టపోవాల్సి వచ్చిందన్నారు. రైతులు చేపట్టిన ధర్నా వల్ల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగింది. రైతుల ధర్నా సమాచారం తెలుసుకున్న హుజురాబాద్ టౌన్ సిఐ కరుణాకర్ తన సిబ్బందితో వెళ్లి రైతులతో మాట్లాడి వారిని శాంతింప చేశారు. దీంతో రైతులు ధర్నా విరమించారు.

# అమరుల త్యాగాలు అజరామరం

**- జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే**

**- పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ జిల్లా కేంద్రంలో క్రొవ్వొత్తుల ర్యాలీ**

**సూర్య రాజన్న సిరిసిల్ల**

శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసు అమరవీరుల త్యాగాలు అజరామరమని రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే అన్నారు.పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలాల్లో భాగంగా రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో నేతన్న చౌరస్తా నుండి అంబేద్కర్ మీదుగా గాంధీ చౌరస్తా వరకు క్రొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించి అమరవీరులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణకై ప్రాణాలర్పించిన పోలీసు అమరవీరుల త్యాగాల ఫలితమే నేడు సమాజంలోని ప్రశాంత వాతవరణమన్నారు.ప్రజా క్షేమం కోసం పని చేస్తూ అమరులైన వారి త్యాగాలను స్మరించుకునేలా



ప్రతి సంవత్సరం అమరవీరుల సంస్మరణ వారోత్సవలు నిర్వహిస్తున్నమని,అందులో భాగంగా ఈ సంవత్సరం వారిని స్మరిస్తూ జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం, సైకిల్ ర్యాలీ ,2కె రన్, వ్యాసరచన పోటీలు,షార్ట్ ఫిలిమ్స్,ఓపెన్ హౌస్ కార్యక్రమలు నిర్వహించామన్నారు. పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ వారి ఆశయ సాధన కోసం సమాజంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా మెలగాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ శేషాద్రిని రెడ్డి, అదనపు ఎస్పీ చంద్రయ్య,డీఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, సి.ఐ లు కృష్ణ, మొగిలి, శ్రీనివాస్,వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, ఆర్.ఐలు రమేష్,యాదగిరి, మధుకర్, ఎస్.ఐలు, ఆర్.ఎస్.ఐలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.





తంగళ్ళపల్లి మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో భారీ వర్షం కారణంగా వర్షపు నీరు చేరుకుంది.



తంగళ్ళపల్లి మండలం బస్వాపూర్ గ్రామంలో వర్షపు నీటిలో ధాన్యం కుప్పలు

# రైతులకు టార్పాలిన్లు కచ్చితంగా అందజేయాలి

**- సన్నరకం ధాన్యం మిల్లర్లు తీసుకోవాలి - వర్షం తగ్గిన తర్వాత ధాన్యం ఆరబెట్టాలి**

**- వరి కోతలు వాయిదా వేసుకోవాలి - ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**సూర్య తంగళ్ళపల్లి**

తంగళ్ళపల్లి మండలం జిల్లెల్ల గ్రామంలో ప్యాక్స్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఇంఛార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ పరిశీలించారు.ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రంలో ధాన్యం కుప్పలు, వడ్ల తేమ శాతం పరిశీలించి, రైతుల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ వర్షాల నేపథ్యంలో రైతులు వరి కోతలు మరో రెండు రోజులు వాయిదా వేసుకోవాలని కోరారు.వర్షాలు పూర్తిగా తగ్గిన తర్వాత ధాన్యం ఆరబెట్టాలని సూచించారు.



కొనుగోలు కేంద్రాల నుంచి వచ్చే ధాన్యాన్ని రైస్ మిల్లర్లు అన్ లోడ్ చేసుకునేలా చూడాలని, సన్న రకం వడ్లను కూడా తీసుకునేలా అన్ని చర్యలు తీసుకోవాలని పౌర సరఫరాల శాఖ అధికారిని ఆదేశించారు.రైతులు ఆందోళన చెందవద్దని



కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి చంద్ర ప్రకాశ్,తహసీల్దార్ జయంత్ తదితరులు పాల్గొన్నారు.

## భీమేశ్వర స్వామికి హైకోర్టు జస్టిస్ ప్రత్యేక పూజలు

**సూర్య, వేములవాడ**



వేములవాడ శ్రీ భీమేశ్వర స్వామిని బాంబే హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ నందేశ్ ఎస్ దేశ్ పాండే గురువారం కుటుంబ సమేతంగా దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. దర్శనం అనంతరం వేద పండితులు, ఆలయ అర్చకులు వారికి ఆశీర్వచనం అందజేసి, స్వామివారి శేష వస్త్రం కప్పి లడ్డు ప్రసాదను అందజేశారు.

## పేదోడికి 'ఆది' అండ...

- **వైద్య ఖర్చులకు 2.50 లక్షల ఎల్వోసి**
- **మెరుగైన వైద్యం అందించాలని నిమ్స్‌కు ఆదేశం**
- **ఆది శీనన్నకు బాధిత కుటుంబీకుల కృతజ్ఞతలు**

**సూర్య, వేములవాడ**



వేములవాడ పట్టణంలోని న్యూ అర్బన్ కాలనీకి చెందిన ఎండి రజాక్ కొడుకు ఎండి జహీర్ ఖాన్‌కు ఆపదలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అండగా నిలిచాడు. అనారోగ్య సమస్యల వలన అత్యవసర చికిత్స అవసరం ఉన్నదని ఆది శ్రీనివాస్‌కు తెలియజేయగానే,తక్షణమే స్పందించాడు. నిమ్స్ ఆసుపత్రిలోని వైద్య సిబ్బందితో చర్చలు జరిపి,ప్రత్యేకమైన చికిత్స అందించవలసిందిగా వైద్యులను ఆదేశించాడు. వైద్య ఖర్చులను ప్రభుత్వం నుండి 2,50,000 రూపాయల ఎల్ఓసిని మంజూరు చేయించారు. దీంతో ఎల్ఓసి మంజూరు చేయించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌కు రజాక్ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# తడిసిన ప్రతి ధాన్యం గింజలు కొనుగోలు చేయాలి

**- బిఆర్ఎస్ పార్టీ చందుర్తి మండల అధ్యక్షులు మేకల ఎల్లయ్య**

**సూర్య చందుర్తి**

ఆరుగాలం శ్రమించి పండించిన వరి ధాన్యం అకాల వర్షాలకు తడిచి దెబ్బతిందని దీంతో రైతులు తీవ్రంగా నష్టపోయారని చందుర్తి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మేకల ఎల్లయ్య ఆవేదన వ్యక్తం చేశారు. తడిచిన ప్రతి ధాన్యపు గింజను కొనుగోలు చేసి నష్టపోయిన అన్నదాతను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి లక్ష్మీనరసింహారావు ఆదేశం మేరకు చందుర్తి, రామన్నపేట, తిమ్మాపూర్ గ్రామాల్లో పర్యటించి దెబ్బతిన్న పంటలతో పాటు కల్లాలలో తడిసిన ధాన్యపు రాశులను పరిశీలించారు. రైతులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎల్లయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని నిర్లక్ష్యం చేస్తూ రైతులను ఇబ్బందులకు గురిచే



స్తుందని మండిపడ్డారు.నిన్నటి వరకు యూరియా బస్తాల కోసం బాధలు పడ్డ రైతన్న నేడు కష్టపడి పండించిన ధాన్యాన్ని అమ్ముకునేందుకు అష్ట కష్టాలు పడుతున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. అకాల వర్షాలతో బాధపడుతున్న రైతన్నను ఆదుకోవాల్సిన మంత్రులు ఎమ్మెల్యేలు జూబ్లీ హిల్స్ ఎన్నికల ప్రచారంలో నిమగ్నమై ప్రజా సమస్యలను గాలికి వదిలేశారని విమర్శించారు. గత పదేళ్ల కెసిఆర్ పాలనలో అన్నదాతలకు అన్ని విధాలుగా అండగా ఉండి రాష్ట్రాన్ని సుభిక్షంగా తీర్చిదిద్దడమే కాకుండా తెలంగాణను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి దేశంలోనే అగ్రగామి రాష్ట్రంగా నిలబెట్టిందని గుర్తు చేశారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి తడిసిన ప్రతి ధాన్యపు గింజను కొనుగోలు చేయాలని అలాగే నేలకొరిగిన వరి పంటలను అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి నష్టాన్ని అంచనా వేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కేడీసీసీ డైరెక్టర్ జలగం కిషన్ రావు మాజీ ఏఎంసీ చైర్మన్ పెనుగుల శ్రీనివాస్ మాజీ ఎంపీపీ చిలుక పెంటయ్య, మాజీ సెస్ డైరెక్టర్ సంటి బాపురావు, నాయకులు దుమ్మ ఆనందు, రాపల్లి గంగాధర్, బొప్ప వెంకన్న, మాదాసు ప్రసాద్, అట్టపెల్లి భూమయ్య, పోతరాజు నగేష్, ఎరెడ్డి రాజిరెడ్డి గుడిసె రమేష్ పోతరాజు తిరుపతి దుద్యాల లచ్చిరెడ్డి, బొడ్డు రాజేశం,రైతులు తిప్పని మల్లేశం,బొడ్డు రాజయ్య, పోతరాజు,దేవయ్య, దుమ్మ హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

## 2కె రన్ విజయవంతం చేయాలి

**- ఎస్ఐ రాహుల్ రెడ్డి**

**సూర్య, ఎల్లారెడ్డిపేట**

ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకుని నేషనల్ యూనిటీ డే సందర్భంగా నిర్వహించే 2కే రన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎస్ఐ రాహుల్ రెడ్డి కోరారు. ఎల్లారెడ్డిపేట పాత బస్టాండ్ నుంచి కెసిఆర్ కాలనీ వరకు కొనసాగే 2కె రన్‌లో యువతీ యువకులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## వరి ధాన్యాన్ని పరిశీలించిన తహసిల్దార్...

**సూర్య వీర్నపల్లి**



వీర్నపల్లి మండలం లాల్ సింగ్ తండా గ్రామంలో తడిసిన వరి ధాన్యాన్ని తాసిల్దార్ ముక్తార్ పాషా సిబ్బందితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తామని తెలిపారు. వారి వెంట సిబ్బంది తదితరులు ఉన్నారు.

## నేడు పోలీసుల ఆధ్వర్యంలో 2 కె రన్‌లో పాల్గొనండి

**సూర్య, ఇల్లంతకుంట**

నేడు (శుక్రవారం) ఇల్లంతకుంట పోలీస్‌ల ఆధ్వర్యంలో 2 కె రన్ నిర్వహించబోయే కార్యక్రమంలో యువత, క్రీడాకారులు,వాకర్స్ పాల్గొనలని ఎస్సై సిరిసిల్ల అశోక్ గురువారం ప్రకటనలో కోరారు.శుక్రవారం ఉదయం 7గంటలకు ఇల్లంతకుంట బస్టాండ్ నుండి 2కె రన్ నిర్వహించనున్నట్లు, ఔత్సాహికులు, విద్యార్థులు, యువతి, యువకులు, వాకర్స్, క్రీడాకారులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.



# తుఫాన్‌తో రైతన్నకు తీరని నష్టం

**- కొనుగోలు కేంద్రాలలో తడిసి ధాన్యం - ఆందోళనలో అన్నదాత**
**- పంట పొలాలు నేలమట్టం**





**సూర్య మల్యాల**

ఖరీఫ్ సీజన్లో వేసిన వరిపంట చేతికి వచ్చిన పంట అకాల వర్షానికి ధాన్యం తడిచిపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు గత రెండు రోజుల నుంచి కురుస్తున్న అకాల వర్షానికి మల్యాల మండలంలోని తక్కల్లపల్లి తాటి పెల్లి నూక పల్లి మ్యాడంపల్లి మల్యాల రామన్నపేట మానాల రాజారం ముత్యంపేట మద్దుట్ల పోతారంతో పాటు పలు గ్రామాలలో పంట పొలాలను నేలమట్టమయ్యాయి పక్షంరోజుల క్రితం నుండి హార్వెస్టర్లతో రైతులు వరి పంటలను కోస్తున్నారు. ఈ నేపథ్యంలో వరి పంట కోసిన వరి ధాన్యమును కొను గోలు సెంటర్లకు తరలించి ఆర బెడుతున్నారు. కానీ తుఫాన్ ప్రభావంతో వరి ధాన్యం తరచూ కురుస్తున్న వర్షాలకు వరి ధాన్యం తడిసి ముద్ద య్యింది. దీంతో రైతన్నలు కొనుగోలు సెంటర్లలో టార్పాలిన్ కవర్ లేక ముప్పు తిప్పలు పడుతు న్నారు. మరోవైపు కురుస్తున్న వర్షానికి వరిపంట పొలాలు భూమిపై నేలమటమవుతున్నాయి. దీంతో కోసిన వరి ధాన్యం తార్పాలిన్లు లేక తడుస్తుంటే మరోవైపు కోతకు వచ్చిన పొలాలు నేలమట్టమవడంతో ఆరుగాలం కష్టపడ్డ రైతన్నకు ఆర్థిక భారంతో రైతన్నలు నష్టపోయే పరిస్థితి ఏర్పడింది. తడిసిన ధాన్యంతో పాటు తేమ శాతం చూడకుండా వరి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని రైతులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. పంటను తీవ్ర స్థాయిలో నష్టపోయిన రైతులకు ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించి రైతులను ఆదుకోవాలని రైతు సంఘాలు కోరుతున్నాయి.

# రక్తదానం చేయండి-ప్రాణాలను కాపాడండి

**- రక్తదానం చేయడానికి ప్రతి ఒక్కరూ ముందుకు రావాలి - జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**

**సూర్య జగిత్యాల**



పోలీస్ అమరవీరుల సంస్మరణలో భాగంగా పోలీసు అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ ట్రాఫిక్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్‌లో జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. బ్లడ్ డొనేషన్ క్యాంప్ కు ముఖ్య అతిథిగా జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ హాజరు అయ్యారు.ఈ సందర్భంగా డీఎస్పీలు వెంకటరమణ, రఘు చంధర్, వివిధ సర్కిళ్ల సి.ఐలు ఎస్.ఐ పోలీస్ సిబ్బంది, యువత స్వచ్ఛంద రక్తదానం చేశారు. సుమారు 200 యూనిట్ల బ్లడ్ ను రెడ్ క్రాస్ సొసైటీ సేకరించడం జరిగింది. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ అమరవీరుల సంస్మరణలో భాగంగా ప్రతీ సంవత్సరం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాలు నిర్వహిస్తున్నామన్నారు.పోలీస్ అమరవీరులను ఎప్పటికీ మర్చిపోకుండా, నిత్యం గుర్తు చేసుకోవడానికి జిల్లాలో పోలీస్ అమరవీరుల సంస్మరణ కార్యక్రమాలలో భాగంగా అనేక కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని అన్నారు. పోలీసులు చేపడుతున్న కార్యక్రమాలకు యువత నుండి అనూహ్య స్పందన రావడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. ప్రతీ మూడు నెలలకు ఒకసారి ప్రతి ఒక్కరూ రక్తదానం చేయడం ద్వారా తాజాగా శరీరంలోకి కొత్త రక్తం ఉత్పత్తి అయ్యి ఆరోగ్యంగా ఉంటామని అన్నారు. ప్రతి ఒక్కరూ రక్తదానం చేసి ఆపదలో ఉన్న వారి ప్రాణాలను కాపాడడటానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ యొక్క రక్తదాన శిబిరంలో పాల్గొని బ్లడ్ డొనేట్ చేసిన ప్రతి ఒక్కరికి పోలీస్ శాఖ తరపున అభినందనలు తెలిపారు. ఈ మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసిన ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, పోలీస్ అధికారులను అభినందించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీలు వెంకటరమణ, రఘు చందర్, డాక్టర్ దీపిక, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు సిరిసిల్ల శ్రీనివాస్, SB ఇన్స్పెక్టర్ ఆరిఫ్ అలీ ఖాన్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు సైదులు, వేణు, సి.ఐలు రామ్ నరసింహ రెడ్డి,రవి, కరుణాకర్, ఎస్.ఐలు, పోలీస్ సిబ్బంది, యువత పాల్గొన్నారు.





# పదవీ విరమణ పొందిన పోలీస్ అధికారుల సేవలు స్ఫూర్తివంతం

**- జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**

**సూర్య జగిత్యాల**




విధి నిర్వహణలో అందరి మన్ననలు అందుకొని పదవీ విరమణ పొందుతున్న ఎస్.ఐ వెంకట్ రావు, ఏ.ఎస్.ఐలు బాలాజీ,గజేంధర్,హెడ్ కానిస్టేబుల్ ప్రవీణ్‌లని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ శాలువా, పులమాలలతో ఘనంగా సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. గురువారం జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో జరిగిన పదవీ విరమణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన ఎస్పీ ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ ఎన్నో రకాల త్యాగాలతో పాటు కుటుంబాలకు దూరంగా ఉంటూ ప్రజలకు సేవలందించడం ఎంతో గర్వకారణమన్నారు. ప్రతి ఉద్యోగి జీవితంలో పదవీ విరమణ తప్పదని అన్నారు. విజయవంతంగా సర్వీస్ పూర్తి చేసిన అధికారుల సేవలను ఈ సందర్భంగా గుర్తు చేస్తూ వారి అనుభవం, సేవలు భవిష్యత్ తరాలకు ఎంతో స్ఫూర్తివంతంగా నిలుస్తాయని చెప్పారు. పదవి విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో అనందంగా వారి భావి జీవితం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షిచారు. అనంతరం పదవి విరమణ పొందిన అధికారులను పోలీసు వాహనంలో ఎక్కించి పోలీస్ బ్యాండ్‌తో ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి వెంకటరమణ, రిజర్వ్ ఇన్స్పెక్టర్ వేణు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## శబరిమల పాదయాత్రకు రెండవసారి బయలుదేరిన అయ్యప్ప దీక్ష స్వామి లక్ష్మణ్

**సూర్య, రాయికల్**



రాయికల్ మండలం రామాజీపేట గ్రామానికి చెందిన మామిడిపెల్లి లక్ష్మణ్ ఏడవ సారి శ్రీ అయ్యప్ప స్వామి మాల ధారణ చేసి, ఐదుసార్లు పెద్ద పాదం, గత సంవత్సరం మహా పాదయాత్ర చేశాడు.గురువారం ఏడవసారి మాలధారణ చేసి అభినవ శబరిమల రాయికల్ అయ్యప్ప గుడి నుండి మహా పాదయాత్రకు బయలుదేరాడు.గత సంవత్సరం,ఈ సంవత్సరం మహా పాద యాత్ర చేయడం అనేది ఎంతో అదృష్టం ఉంటేనే ఈ విధంగా భగవంతున్ని సేవించు కునే మహద్భాగ్యం కలిగిందని మామిడిపెల్లి లక్ష్మణ్ తెలిపారు. భక్తితో మానసిక పరివర్తన,స్థైర్యం లభిస్తుందని,రెండోసారి శబరిమలకు మహా పాదయాత్రకు బయలు దేరినట్లు ఆయన తెలిపారు.

## మైనింగ్, క్వారీ లీజు రెన్యువల్‌కు అనుమతి తప్పనిసరి

**- జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాల జిల్లాలో మైనింగ్, క్వారీ లీజు రెన్యువల్, నూతన క్వారీల మంజూరు కోసం రాష్ట్ర స్థాయి పర్యావరణ ప్రభావ అధ్యాయనం సంస్థ (సీయూ) జారీ చేసిన పర్యావరణం అనుమతి తప్పనిసరి అని కలెక్టర్ బి. సత్యప్రసాద్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. అనుమతికి అత్యంత ఆవశ్యకమైన జిల్లా సర్వే నివేదికను పర్యావ రణం, అటవీ, వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖ, సుప్రీం కోర్టు మార్గదర్శకాల ప్రకారం జిల్లా సర్వే నివేదికను రూపొందించినట్లు తెలిపారు. ఈ డ్రాఫ్ట్ జిల్లా సర్వే నివేదికను ప్రజా అభిప్రాయం కోసం జిల్లా వెబ్ సైట్లో https://jagtial.telangana.gov.in పొందుపర్చినట్లు పేర్కొన్నారు. ఈ డ్రాఫ్ట్ జిల్లా సర్వే నివేదికపై అభిప్రాయాలను జిల్లా మైనింగ్ కార్యాలయంనకు 21 రోజుల లోపు పంపగలరని కలెక్టర్ తెలిపారు.

## నేలకొరిగిన వరి పంటలను పరిశీలించిన వ్యవసాయ శాఖ అధికారి

**సూర్య,రాయికల్**



మొంథా తుపాన్ ప్రభావం వల్ల మండలంలోని రాయికల్, కుమ్మరిపల్లి, మహితపుర్ గ్రామాల్లో చేతికొచ్చిన పంట నీట మునిగిన వరి పంట ప్రాంతాలను క్షేత్రస్థాయిలో వ్యవసాయ శాఖ అధికారి మత్తయ్య పరిశీలించారు.పంట నష్ట ప్రాథమిక నివేదికను ప్రభుత్వానికి అందజేయనున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రైతులు నల్ల పవన్ కుమార్, నవీన్, రవీందర్ రెడ్డి, బొడుగం నరేందర్,రాజు, కొయ్యడి లక్ష్మరెడ్డి,బోడుగం మధు తదితరులు పాల్గొన్నారు.

## ఉరివేసుకుని విద్యార్థిని ఆత్మహత్య


**సూర్య ఎండపల్లి**



ఎండపల్లి మండలం కొండాపూర్ గ్రామంలో దుర దృష్టకర ఘటన చోటుచేసుకుంది. స్థానిక యువతి వెనేంక శరణ్య(16) చీరతో ఉరి వేసుకుని మృతి చెందింది. స్థానికుల సమాచారం మేరకు గ్రామానికి చెందిన యువతి ఇంటర్మీడియట్ చదువుతున్న సమయంలోనే చదువును మధ్యలో ఆపేసిందని సమాచారం. గురువారం మధ్యాహ్నం సమయంలో ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఫ్యాన్‌కి చీరతో ఉరివేసుకుంది. తండ్రి పాల డైరీలో పనులు ముగించుకుని ఇంటికి వచ్చాడు. తలుపులు తెరిచి ఉండటంతో లోపలికి వెళ్లి చూసేసరికి తన కూతురు ఉరివేసుకుని ఉండడాన్ని గమనించి షాక్‌కు గురయ్యాడు. ఈ విషయాన్ని కుటుంబ సభ్యులు పోలీసులకు తెలియజేయగా, పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని కేసు నమోదు చేశారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతికి గల కారణాలు ఇంకా తెలియాల్సి ఉంది.

## ఘనంగా ప్రెస్ క్లబ్ మాజీ అధ్యక్షుడి జన్మదిన వేడుకలు

**సూర్య మెట్‌పల్లి**



టీయూడబ్ల్యూజే(ఐజేయు) మెట్‌పల్లి ప్రెస్ క్లబ్ ప్రింట్ మీడియా మాజీ అధ్యక్షుడు ఆగ సురేష్ జన్మదిన వేడుకలు గురువారం ప్రెస్ క్లబ్ కార్యాలయంలో ప్రెస్ క్లబ్ ప్రింట్ మీడియా సభ్యులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కేక్ ను సురేష్ తో కట్ చేయించి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ జనరల్ సెక్రెటరీ మహమ్మద్ అజీమ్ 'గౌరవ సలహాదారులు దాసం కిషన్ ఉపాధ్యక్షులు జంగం విజయ్, అఫ్రోజ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ మహమ్మద్ సమీయోద్దీన్, ఐజేయు జగిత్యాల జిల్లా ఈసీ మెంబర్ షేక్ సాజిత్, కార్యవర్గ సభ్యులు పొనగని మహేందర్, పింజారి శివ కుమార్, ఎస్పీ .రమణ, యానం రాకేష్ తదితరులు పాల్గొన్నారు.



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

పెద్దపల్లి

శుక్రవారం 31 అక్టోబర్ 2025 5


# సిమ్స్ వైద్య కళాశాలలో వైట్ కోట్ వేడుక

### - హాజరైన జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

**సూర్య-గోదావరిఖని**



పట్టణంలోని సింగరేణి ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్(సిమ్స్) వైద్య కళాశాలలో గురువారం వైట్ కోట్ వేడుక కళాశాల ప్రిన్సిపల్ గడ్డం నరేందర్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ఈ వేడుకకు ముఖ్యఅతిథిగా పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష విద్యార్థుల భుజాలపై తెల్లటి కోటు ఉంచారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వైద్య కోర్సును ఎంపిక చేసుకుని నీట్ లో మంచి ఫలితాలు సాధించిన విద్యార్థులకు అభినందనలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన వైద్య కళాశాలలో రామగుండం సింగరేణి వైద్య కళాశాలలో మెరుగైన వసతులు సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. సింగరేణి వైద్య కళాశాలలో కమిట్మెంట్తో పని చేసే ఫ్యాకల్టీ అందుబాటులో ఉన్నారని, ఇక్కడ విద్యార్థులకు మంచి టీచింగ్ అందుతుందని చెప్పారు. వైద్యులుగా ప్రజలకు మెరుగైన సేవలు అందించే దిశగా నిర్దేశించుకున్న లక్ష్యాలను వైట్ కోట్ సెర్మనీ గుర్తు చేస్తుందని కలెక్టర్ తెలిపారు.సింగరేణి ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ గత 4 సంవత్సరాలుగా ఉన్నతమైన సేవలు అందిస్తుందని, విద్యార్థులకు మెరుగైన సేవలు అందిస్తూ రాష్ట్రంలోనే అత్యుత్తమ వైద్య కళాశాలగా తీర్చి దిద్దే దిశగా కృషి చేయడం జరుగుతుందని చెప్పుకొచ్చారు. రాబోయే 4, 5 సంవత్సరాలు మీ జీవితంలో చాలా కీలకం కాబోతుందని, అనేక సార్లు నిరుత్సాహపడే పరిస్థితులు రావచ్చని, ఒత్తిడి పెరగవచ్చని, ఎటువంటి పరిస్థితుల్లోనూ నమ్మకం ఆత్మవిశ్వాసం కోల్పోవద్దని ధైర్యం చెప్పారు. ఇంకా ఈ సమావేశంలో వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ గడ్డం నరేందర్, వైద్యులు లావణ్య, ప్రదీప్ చంద్ర, భాను, లక్ష్మీ, ఫరీద్, అనూష, రాజు, శిరీష తదితరులతో పాటు కళాశాల ప్రొఫెసర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# అన్నదాతను.. "ముంచి"న "మోంథా" తుఫాన్.!!

### - అన్నదాతకు తప్పని శాపం..! - భారీ వర్షాలతో రైతన్నలు అతలాకుతలం

**సూర్య, కాల్వ శ్రీరాంపూర్**

ఈ ఏడాది వర్షాకాలం మొదట్లో కొంత వర్షాలు ఎడమొఖం పెడ మొఖం పెట్టినప్పటికీ మళ్లీ ఎడతెరిపిలేని వర్షాలతో రైతాంగం అదనపు పెట్టుబడులు పెట్టి తీవ్రంగా నష్టపోతున్నామని ఒకపక్క లబోదిబో మంటుంటే.. మళ్లీ "మోంథా" తుఫాన్ అన్నదాతలను "నిండా" ముంచింది.. లోతట్టు ప్రాంతాల్లో నీరు ఇళ్లల్లోకి చేరాయి. వందల ఎకరాల్లో వరి పంట నేలకొరిగాయి. ప్రయాణికులు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.

**- ప్రత్యేకమైన గిట్టుబాటు ధరలపై ఆశలు**

మండలంలోని ఆయా గ్రామాల్లో పత్తి వరి మొక్కజొన్న పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. ముఖ్యంగా ఏడాది పత్తి పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. వరి పంట అధిక శాతం దెబ్బతిన్నట్లు రైతులు పేర్కొంటున్నారు. పత్తి చేనులో పూత కాయలు మొగ్గ రాలడంతో పాటు పత్తి చేను ఎరుపుగా పడి కృంగిపోయింది. అధిక వర్షాలతో అన్నదాతలు అధిక పెట్టుబడులు పెట్టవలసి





వచ్చింది ప్రభుత్వం ప్రత్యేకమైన గిట్టుబాటు మద్దతు ధర ప్రకటించి కొనుగోలు చేసి ఆదుకుంటేనే అప్పుల భారీ నుండి బయటపడతామని పలువురు అన్నదాతలు పేర్కొంటున్నారు.

**- కొనుగోలు కేంద్రాల్లో వరి కుప్పలు**

ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షంతో ముందుగా వేసిన వరి పంటలు కోతలు పూర్తయి కుప్పలు పెట్టడం, హార్వెస్టర్ చేసిన వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లో పోయడంతో అవి తడిసి పోవడంతో రైతులు అతలాకుతులమవుతున్నారు తుఫాను కారణంగా భారీ వర్షపాతం నమోదయింది. మండలంలో ముందుగా వేసిన వరి పంటల్లో 30 నుండి 40 శాతం వరకు వరికోతలు పూర్తయ్యాయి. కొంత మంది రైతులు తమ పొలాల వద్దనే వరి ధాన్యాన్ని ఆరబోయగా, మరి కొందరు ధాన్యం కొనుగోలు కేంద్రాలలో తీసుకొని వెళ్లి కుప్పలు పోశారు. కొంత మంది రైతుల ధాన్యం రైస్ మిల్లులకు వెళ్లగా మరి కొంత మంది రైతులవి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో, రోడ్లపై, పొలాల వద్ద కుప్పలు పోసి ఉన్నాయి.మంగళవారం ఉదయం నుండి భారీ వర్షం కురుస్తుండడంతో రైతుల పరిస్థితి దయనీయంగా మారింది.

**- రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి మండల వ్యవసాయ అధికారి నాగార్జున**



తుఫాన్ ప్రభావంతో భారీ వర్షాల మూలంగా వరి కోతలు పూర్తయిన రైతులు తమ ధాన్యాన్ని తడవకుండా ఉండేందుకు ఎత్తు ప్రాంతంలో ధాన్యం పోసి పరదాలు కప్పాలని మండల వ్యవసాయ అధికారి నాగార్జున సూచించారు. వరి కోత పూర్తికాని సమయంలో భారీ వర్షానికి పంటలు నేలకొరిగి నీట మునిగి ఉంటే మొలకలు వచ్చే పరిస్థితిలో 50 గ్రాముల ఉప్పు ద్రావణాన్ని స్ప్రే చేయాలన్నారు. వరి పొలం మడులలో నిల్వ నీటిని గండ్లు తీసి నీటిని బయటకు తీసివేయాలి, వరి కంకులు కట్టలుగా కట్టి కంకులు నీటిలో తడవకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. పత్తి చేనులో తడిసిన దూదిని ఏరవద్దు మొక్క పైన ఆరిన తర్వాత మాత్రమే దూది తీయాలి, రైతులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ ధాన్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు.

## పదోన్నతి పొందిన జిఎంకు సన్మానం

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థ (ఆర్ అండ్ డి) జిఎంగా పదోన్నతి పొంది బదిలీ అవుతున్న ఓసీపీ-2 ప్రాజెక్ట్ ఆఫీసర్ చిట్టా వెంకటరమణిని ఎంవీటిసి అధికారులు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంవీటీసీ మేనేజర్ సుజిత్ కుమార్, అసిస్టెంట్ ట్రైనింగ్ ఆఫీసర్ అనంతుల శ్రీనివాస్, ఇన్స్ట్రక్టర్స్ నాగెల్లి సాంబయ్య, మార్త వీరన్న తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక పారిశుధ్యంపై కార్యదర్శుల సమావేశం

**సూర్య, ఓదెల**

మండల ప్రజా పరిషత్ కార్యాలయము లో జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య కార్యదర్శుల సమావేశం గురువారం రోజు ఏర్పాటు చేశారు. కలెక్టర్ ఆదేశాల మేరకు తేది 03.11.2025 నుండి 11.11.2025 వరకు ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం నిర్వహించాలని, గ్రామాలలో మంచినీటి సమస్యలు, మురుగునీటి పారుదల, తడి పొడి చెత్త సేకరణ మొదలగు సమస్యలపై చర్చించారు.గ్రామపంచాయతీ ఇంటి పన్నులు, లైసెన్స్ ఫీజులు మొదలగు నవి అక్టోబర్ 31 వరకు 50%, నవంబర్ మాసం చివరి వరకు 100% పూర్తి చెయ్యాలని ఆదేశించారు. మండలంలో శనగొండ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులతో కమిటీ సభ్యులతో మాట్లాడారు. ఇప్పటి వరకు నిర్మాణం మొదలు పెట్టని వారు ఒక వారం రోజులలోపు మొదలు పెట్టుకోవాలని సూచించారు. సమావేశంలో ఎంపీడీవో జి తిరుపతి, యంపిఓ డి. షబ్బీర్ పాష, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## వర్షాల కారణంగా ఒరిగిన వరి పొలాలను పరిశీలించిన వ్యవసాయాధికారి

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం ఆదివారంపేట గ్రామంలో వర్షాలు, గాలుల వల్ల ఒరిగిన వరి పొలాలను మండల వ్యవసాయ అధికారి చిందం శ్రీకాంత్ సందర్శించారు. ఈ క్రమంలో మండల రైతులకు కొన్ని సూచనలు చేశారు. వరి పాలు పోసుకునే దశలో ఉన్నట్లయితే వరి చేలల్లో నిలిచిన నీటిని అంతర్గత కాలువలు ద్వారా తొలగించాలని, వర్షాలు తగ్గిన తర్వాత గింజ రంగు మారకుండా ఉండడానికి ప్రోపికోనజోల్ 2 ఎంఎల్/ లీటర్ నీటితో కలిపి పిచికారి చేయాలని సూచించారు. గింజ గట్టిపడి దశలో కోతకు సిద్ధంగా ఉన్న వారి పొలాల్లో నిల్వ ఉన్న నీటిని తీసివేయాలని, తర్వాత గింజ రంగు మారకుండా మొలకెత్తకుండా 50 గ్రాముల ఉప్పును 10 లీటర్ల నీటితో కలిపి పిచికారి చేయాలని సూచించారు. పంట కోత అయిపోయిన వడ్లకు సంబంధించి ఒక క్వింటాల్ ధాన్యానికి ఒక కిలో ఉప్పు కలపడం లేదా ఐదు గ్రాములు ఒక లీటర్ నీటిలో కలిపి పిచికారి చేయడం వల్ల గింజ నల్లగా మారకుండా మొలకెత్తకుండా ఉంటుందన్నారు. ఈ సందర్భంలో ఏఈఓ నవీన్, అరవింద్, రైతులు పాల్గొన్నారు.

# మత్తు పదార్థాల నిర్మూలనయే ప్రధాన లక్ష్యం

### - ధర్మపురి సిఐ రామసింహారెడ్డి

**సూర్య, ధర్మపురి**

మత్తు పదార్థాల నిర్మూలనయే లక్ష్యంగా పోలీసులు ప్రత్యేక చర్యలను తీసుకుంటున్నారని ధర్మపురి సిఐ రామ్ నరసింహారెడ్డి పేర్కొన్నారు. శాంతి భద్రత చర్యలో భాగంగా గురువారం ధర్మపురి పట్టణంలోని పాన్ షాప్, కిరాణా షాప్లలో పోలీసు నార్కోటిక్ జగిలాలతో, బాంబ్ డిస్పోజల్ టీమ్ సమగ్ర తనిఖీలు చేపట్టారు. జిల్లాలో భద్రతా చర్యలను మరింత బలోపేతం చేయడం కోసం, మత్తు పదార్థాల నిర్మూలనే లక్ష్యంగా జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ ఆదేశాల మేరకు ప్రత్యేక డ్రైవ్ కొనసాగుతోందని అన్నారు. ఈ క్రమంలో ధర్మపురి పట్టణంలో డాగ్ స్క్వాడ్, బాంబ్ డిస్పోజల్ టీమ్ సహకారంతో తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల సమయంలో బస్ స్టాండ్, పరిసర ప్రాంతాలను ఒక్కొక్కటిగా పరిశీలించారు. అనుమానస్పద వస్తువులు, ప్యాకేజీలు, సంచులు లేదా భద్రతకు ముప్పు కలిగించే అంశాలపై ప్రత్యేక తనిఖీ నిర్వహించారు. జిల్లా ఎస్పి ఆదేశాల మేరకు ధర్మపురి పట్టణంలో తనిఖీ నిర్వహించడంతో పటిష్ట భద్రతా చర్యలు మరింత కట్టుదిట్టం చేయడం జరుగుతుందని అన్నారు. పాన్ షాప్లలో గంజాయి పదార్థాలను గుర్తించే జగిలాలతో ఆకస్మిక తనిఖీలు నిర్వహించడం జరిగిందని, జిల్లాలో గంజాయి, మరే ఇతర మత్తు పదార్థాలు కలిగి ఉన్న, ఇతరులకు విక్రయించిన చట్ట ప్రకారం కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజల సహకారంతోనే భద్రతా చర్యలు సమర్థవంతంగా కొనసాగుతాయని అన్నారు. ఎవరైనా అనుమానాస్పద వస్తువులు, వాహనాలు లేదా వ్యక్తులు కనిపించిన వెంటనే పోలీస్ స్టేషన్ కు లేదా 100 నంబర్కి సమాచారం ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు ఉదయ్ కుమార్, రవీందర్, డాగ్ స్క్వాడ్, బాంబ్ డిస్పోజల్ టీమ్తో పాటు స్థానిక పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



### భారీ వర్షంతో...

# పొంగిన వాగులు, చెరువులు... మునిగిన పొలాలు

### - రాకపోకలకు ఆటంకం

**సూర్య, హుజురాబాద్**

మొంథా తుఫాన్ కారణంగా ఎడతెరిపి లేకుండా కురిసిన భారీ వర్షం వల్ల హుజురాబాద్ ప్రాంతంలో పలు గ్రామాల్లో చెరువులు, వాగులు పొంగి పొర్లుగా, పలు ప్రాంతాల్లో భారీ నీటి దాటికి కోతకొచ్చిన వరి పొలాలు నీట మునిగి రైతులను నట్టేట ముంచాయి. హుజురాబాద్ పట్టణ శివారులోని చిలుక వాగు ఉప్పొంగగా కనుకుల గిద్దె – హుజురాబాద్ ల మధ్య రాకపోకలకు అంతరాయం కలిగింది. జూపాక చెరువు భారీగా పొంగిపొర్లుతుండడంతో జూపాక కు వెళ్లడానికి తీవ్ర ఇబ్బంది కలిగింది. చిలుక వాగు ఉధృతంగా పారుతుండదంతో బతుకమ్మ సౌళ్ళు నీటితో నిండిపోయాయి. చెల్పూర్ లోని చెరువు నుండి భారీగా వాననీరు బయటకు వస్తుంది. సుమారు మండలంలోని పలు గ్రామాల్లో ఉన్న చెరువులు, కుంటలు, వాగులు వాన నీటితో నిండాయి. హుజురాబాద్ పట్టణ శివారులోని చిలక వాగు భారీ వర్షానికి ఉధృతంగా ప్రవహిస్తుండడంతో





వాగు పరిసర ప్రాంతాల్లోని పలువురి కి చెందిన వరి పొలాలు నీటితో నిండిపోయాయి. మరో రెండు రోజుల్లో వరి కోతలు చేసే సమయంలో పూర్తిగా నీటితో వరి పొలాలన్ని మునిగిపోవడం పట్ల రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. పలు గ్రామాల్లో రోడ్లపై, పొలాల్లో ఆరబోసిన వరి ధాన్యం పూర్తిగా తడిసిపోయింది. గురువారం రైతులు తడిసిన ధాన్యాన్ని ఆరబెట్టారు. అయినప్పటికి తేమ శాతం ఎక్కువ ఉండడంతో తమకు ఈ ఏడాది మద్దతు ధర లభించదేమోనని ఆవేదన చెందారు. బుధవారం ఉదయం నుండి రాత్రి వరకు 24.5 సెంటీమీటర్ల వర్షం పడడంతో పట్టణంలోని లోతట్టు ప్రాంతాలన్ని జలమయమయ్యాయి. గంగనకుంట మొత్తం నీటితో నిండి కాలువల ద్వారా గుండ్ల చెరువుకు వెళ్లాయి. గంగన కుంటలోని భూములను కొంత మంది ఆక్రమించుకోవడంతో దాని విస్తీర్ణం తగ్గి నీటి నిలువ పెద్దగా లేదని రజక వీధి కి చెందిన పలువురు అన్నారు. రెవిన్యూ అధికారులు గంగనకుంట భూములు అన్యాక్రాంతం కాకుండా చర్యలు తీసుకుంటే భారీ వర్షానికి కుంటలో మెరుగైన నీరు ఉండేదని, తద్వారా కుంట ఆయకట్టు భూములకు నీరు లభ్యం కావడమే కాకుండా భూగర్భజలాలు పెరిగే అవకాశం ఉండేదని అన్నారు. ఇప్పల నర్సింగాపూర్ నుండి కెనాల్ ద్వారా నీరు ఉధృతంగా రావడంతో పెద్దమోరి పక్కన ఉన్న బిఎస్సార్ గార్డెన్ లోకి, సాయి కన్వెన్షన్ లోకి నీరు భారీగా చేరింది. ఈ రెండు ఫంక్షన్ హాల్‌లో ఎలాంటి ఫంక్షన్స్ జరగకపోవడం వల్ల ఎలాంటి ఇబ్బందులు జరగలేదు. ఒకవేళ ఫంక్షన్స్ జరిగే వుండే సందర్భంలో వారికి తీవ్ర ఇబ్బందులు జరిగేవి. ఏకధాటిగా కురిసిన వర్షాల వల్ల ధర్మరాజు పల్లి గ్రామంలో లక్ష్మీ అనే గృహిణి ఇల్లు దెబ్బతింది. భారీ వర్షానికి జరిగిన నష్టాలను గురువారం హుజురాబాద్ ఆర్డీవో రమేష్ బాబు, తహశీల్దార్ కే. కనకయ్యలు, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు జి. సునీత, వ్యవసాయ అధికారి సిహెచ్. భూమిరెడ్డి లు పలు గ్రామాల్లో పర్యటించారు. ఆ రైలు జిపిఒ లు వివిధ గ్రామాల్లో పర్యటించి నష్టపోయిన వారి వివరాలను ప్రభుత్వానికి పంపించారు.



### పారమిత వరల్డ్ స్కూల్ విద్యార్థుల

# భువనగిరి వన్ డే కిసాన్ వ్యవసాయ క్షేత్ర పర్యటన

**సూర్య, కరీంనగర్**

అల్గునూర్‌లోని పారమిత వరల్డ్ స్కూల్ విద్యార్థులు సుమారు 200 మంది, ఉపాధ్యాయులు మరియు ఇతర సిబ్బంది పర్యవేక్షణలో భువనగిరి సమీపంలోని వన్ డే కిసాన్ వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించారు. ఫీల్డ్ ట్రిప్ లో భాగంగా ఈ పర్యటనలో విద్యార్థులు పంటల సాగు విధానాలు, సేంద్రీయ ఎరువుల తయారీ, పశు సంరక్షణ, ఆధునిక వ్యవసాయ సాంకేతిక తలు వంటి అంశాలను ప్రత్యక్షంగా వీక్షించారు. రైతులు డ్రిప్ ఇరిగేషన్, మల్చింగ్, మోట ఎలా కొట్టేవారు, యంత్ర సహాయంతో వ్యవసాయం చేస్తున్న విధానాలు వారికి ఆసక్తికరంగా అనిపించాయి. అలాగే విద్యార్థులు పూర్వకాలంలో రైతులు వ్యవసాయం చేసిన పద్ధతులను, వారు ఉపయోగించిన పరికరాలను కూడా చూశారు. అప్పట్లో కుందెన (ధాన్యం వడకట్టే పరికరం), రుబ్బురోలు (ధాన్యం లేదా పప్పులు రుబ్బడానికి వాడే రాయి పరికరం), కుమ్మరి చక్రంతో కుండలు ఎలా తయారు చేస్తారో నేర్చుకున్నారు. ఎద్దుల దున్నె, కోడవలి, గొడ్డలి వంటి సాధనాలతో రైతులు కష్టపడి వ్యవసాయం చేసేవారని తెలుసుకున్నారు. పూర్వీకులు ప్రకృతిని సంరక్షిస్తూ, వర్షాధార వ్యవసాయం చేసేవారు. తమ శ్రమతోనే కుటుంబానికి, సమాజానికి ఆహార భద్రత కల్పించేవారని విద్యార్థులు గ్రహించారు. ఈ పర్యటన ద్వారా విద్యార్థులు పంటల పెరుగుదలలో నేల గుణాత్మకత, నీటి వినియోగం, రైతుల కృషి, సేంద్రీయ సాగు ప్రాముఖ్యతను తెలుసుకున్నారు. వారిలో వ్యవసాయ పట్ల గౌరవభావం, స్వావలంబన, ప్రకృతి ప్రేమ పెరిగినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ ఎం.శ్రీకర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ వి.యూ.ఎం. ప్రసాద్, ప్రిన్సిపాల్ శ్రీ ఎం. శ్రీకర్, పాఠశాల ఉపాధ్యాయులు,సిబ్బంది పాల్గొన్నారు.



# ఐకెపి,కో- ఆపరేటివ్ సొసైటీ సెంటర్స్ హమాలి కార్మికుల సంఘం ఎన్నిక

**సూర్య, కరీంనగర్**

ఐకెపి,కో- ఆపరేటివ్ సొసైటీ సెంటర్స్ హమాలి కార్మికుల సంఘం జిల్లా అధ్యక్షులుగా మొగిలిపాలెం శ్రీనివాస్,ప్రధాన కార్యదర్శిగా కటిక రెడ్డి బుచ్చన్న యాదవ్ ఎన్నికయ్యారు.గురువారం కరీంనగర్ నగరంలోని బద్దం ఎల్లారెడ్డి భవన్ లో జిల్లా ఐకెపి, కో- ఆపరేటివ్ సొసైటీ సెంటర్స్ హమాలీ కార్మికుల సంఘం జిల్లా జనరల్ బాడీ సమావేశం నెల్లి రాజేశం అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశమునకు ముఖ్యఅతిథిగా ఏఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్. బాల్‌రాజు హాజరైనారు. సమావేశంలో నూతన జిల్లా కమిటీని ఎన్నుకోవడం జరిగింది జిల్లా అధ్యక్షులుగా మొగిలిపాలెం మల్లేశం, ఉపాధ్యక్షులుగా గుర్రురి శ్రీనివాస్,పిట్టల సమ్మయ్య, ప్రధాన కార్యదర్శిగా





కటిక రెడ్డి బుచ్చన్న యాదవ్, కార్యదర్శులుగా గంగుల ఐలయ్య,నెల్లి రాజేశం,ప్రచార కార్యదర్శిగా జంగం లింగయ్య, కోశాధికారిగా కొప్పుల భాస్కర్ లతోపాటు మరో అరుగురిని జిల్లా కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నట్లు బాలరాజు ప్రకటించారు. నూతన అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మాట్లాడుతూ హమాలీల కూలి రేట్లు పెరగడం లేదని,ఐకెపి కోఆపరేటివ్ సొసైటీ సెంటర్లలో కార్మికులందరికీ కనీస మౌలిక సదుపాయాలు కల్పించడం లేదని, త్రాగునీరు,మెడికల్ కిట్లు, టెంట్లు ఇతర సదుపాయాలు లేవని, ప్రతి హమాలీ కార్మికునికి గుర్తింపు కార్డులు ప్రభుత్వం ఇవ్వాలని, పనిచేస్తున్న క్రమంలో హమాలీ కార్మికులకు ప్రమాదవశాత్తు ఏదైనా ప్రమాదం జరిగితే ప్రభుత్వమే భరించాలని, హాస్పిటల్ ఖర్చులు, చికిత్స అందించి ఆదుకోవాలని,ప్రతి కార్మికునికి హెల్త్ ఇన్సూరెన్స్ ప్రభుత్వమే చేయించి ఇవ్వాలని, సివిల్ సప్లై గోదాముల్లో పనిచేస్తున్న కార్మికులకు ఏ విధమైన కూలి రేట్లు ఇస్తున్నారో ఐకెపి కో–ఆపరేటివ్ సొసైటీ సెంటర్లలో పనిచేసే కార్మికులకు కూడా ఆ కూలి రేట్లు వర్తింపచేయాలని, ఈ ఎస్ ఐపిఎఫ్ సౌకర్యం కల్పనకై పోరాడుతామని మల్లేశం, బుచ్చన్న యాదవ్ తెలిపారు.

## లయన్ చింతల కిషన్ పటేల్ ఆధ్వర్యంలో ఉచిత కంటి ఆపరేషన్లు

**సూర్య, కరీంనగర్**



డాక్టర్ భాస్కర్ మాదేకర్ ఉదార నేత్ర వైద్యశాల రేకుర్తి కరీంనగర్ వారి సౌజన్యంతో లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ బొమ్మకల్ లయన్ చింతల కిషన్ పటేల్, ఆధ్వర్యంలో గురువారం రోజున బొమ్మకల్ కృష్ణానగర్ డివిజన్‌కు చెందిన జింక మల్లవ్వ, జింక శాంతవ్వ, లకు ఉచిత కంటి ఆపరేషన్లు చేయించడం జరిగినది బీదవారికి నేటి రోజు వరకు 200 మెంబర్స్‌కి పైగా ఉచితంగా కంటి ఆపరేషన్లు చేయించడం జరిగినది. వారికి పండ్లు బ్రెడ్ ఇవ్వడం జరిగినది.ఇట్టి కార్యక్రమంలో లయన్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 320జి ఎన్విరోమెంట్, క్లాత్ బ్యాగ్స్ డిస్ట్రిక్ కోఆర్డినేటర్ లయన్ చింతల కిషన్ పటేల్ mjf,వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.ఇందుకు సహకరించిన ఆసుపత్రి డాక్టర్లకు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న న్యాయవాది, హిందూ వాహిని జిల్లా అధ్యక్షులు బెజ్జంకి శ్రీకాంత్

**సూర్య, కొత్తపల్లి / కరీంనగర్ రూరల్**



కరీంనగర్ పట్టణంలోని వివిధ ఫంక్షన్ హాళ్లో జరిగిన వివాహ వేడుకల్లో న్యాయవాది బెజ్జంకి శ్రీకాంత్ ప్రత్యేకంగా పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. సాంప్రదాయ గార్డెన్స్‌లో జరిగిన సౌమ్య అజయ్ కుమార్ దంపతుల వివాహానికి హాజరైన శ్రీకాంత్ గారు వారి దాంపత్య జీవితం ఆనందంతో నిండాలని కోరుకున్నారు.అలాగే వసుధ గార్డెన్స్ లో జరిగిన ప్రణయ్ సౌమిక వివాహంలో కూడా పాల్గొని నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. తదుపరి దేవి గార్డెన్స్‌లో జరిగిన హరీష్ ప్రవళిక వివాహ వేడుకలో పాల్గొని వారి జీవితం సౌఖ్య సౌభాగ్యాలతో నిండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో బెజ్జంకి శ్రీకాంత్‌తో పాటు యువ నాయకుడు జూపల్లి ధీరజ్ వర్ధతేజ,నల్లూరి సాయి,రవితేజ,ఉమేష్,అఖిల్,మహేష్,ప్రేమ్,రాము,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయాలి

**- వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొయ్యడ సృజన్ కుమార్**

**సూర్య, కరీంనగర్**



మొంతా తుపాన్ తో కురిసిన భారీ వర్షాల వల్ల నష్ట పోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొయ్యడ సృజన్ కుమార్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అరగాలం కష్టం చేసి పండించిన పంట చేతికి వచ్చే సమయంలో మొంతా తుపాన్‌తో వరి ధాన్యం, పత్తి పంట నేలమట్టం అయ్యిందని, కళ్లల్లో వడ్లు తడిసయాని, పత్తి నీటితో తడిసి ముద్ద అయ్యిందని,రైతులకు కన్నీరే మిగిలిందని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి రెవిన్యూ, వ్యవసాయ అధికారులతో క్షేత్ర స్థాయిలో పంట నష్టం పై అంచనా వేసి వెంటనే నష్ట పరిహారం చెల్లించాలని, తడిసిన ధన్యాన్ని, పత్తి ని ఎలాంటి ఆంక్షలు లేకుండా కొనుగోలు చేయాలని అన్నారు ప్రభుత్వం స్పందించి రైతులను ఆదుకోకుండా నిర్లక్ష్యం చేస్తే పండించిన పంటలకు చేసిన అప్పులు కట్టలేక ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితులు దాపురిస్తాయని వెంటనే ప్రభుత్వ అధికారులు పంట నష్టం పై అంచనాలు వేసి వారికి భరోసా కల్పించాలని సృజన్ కుమార్ కోరారు.

## క్లెయిమ్ చేసుకోని ఆర్థికపరమైన ఆస్తులను తిరిగి పొందేందుకు అవకాశం

**సూర్య, కరీంనగర్**

కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ ఆదేశాల మేరకు "మీ డబ్బు – మీ హక్కు" అనే ఇతివృత్తంతో క్లెయిమ్ చేసుకోని ఆర్థికపరమైన ఆస్తులను తిరిగి పొందేందుకు మూడు నెలల పాటు ప్రత్యేక కార్యక్రమాన్ని కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ ప్రారంభించారు. 2025 అక్టోబర్ 1 నుంచి డిసెంబర్ 31 వరకు కొనసాగనున్న ఈ కార్యక్రమం కింద బ్యాంకు డిపాజిట్లు,షేర్లు,డివిడెండ్లు, మ్యూచువల్ ఫండ్లు, బీమా వంటి క్లెయిమ్ చేయని ఆస్తులను ప్రజలు తిరిగి పొందేందుకు అవకాశం కల్పించనున్నారు. ఇందులో భాగంగా ఎంసీఏ, ఆర్బీఐ, సెబీ, ఐఆర్డీఏఐ, పీఎఫ్ఆర్డీఏ, బ్యాంకులు ఉమ్మడి శిబిరాలు నిర్వహిస్తున్నాయి. తెలంగాణలో భాగంగా కరీంనగర్ కలెక్టరేట్ ఆడిటోరియంలో నవంబర్ 1న ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు ఉమ్మడి శిబిరం జరగనుంది. ప్రజలు తమ క్లెయిమ్ చేసుకోని ఆస్తులను సంబంధిత బ్యాంకులు, బీమా సంస్థలు, మ్యూచువల్ ఫండ్ లేదా స్టాక్ బ్రోకరేజ్ సంస్థలను సంప్రదించి పొందవచ్చు. బ్యాంకుల్లో 10 సంవత్సరాలకు పైగా క్లెయిమ్ చేయని డిపాజిట్ల వివరాలు ఆర్బీఐ "ఉద్గమ్" వెబ్‌సైట్ https://udgam.rbi.org.in ద్వారా తెలుసుకోవచ్చు అని ఎస్. రాధాకృష్ణన్, చీఫ్ జనరల్ మేనేజర్, ఎస్‌బీఐ హైదరాబాద్ సర్కిల్ & రాష్ట్ర స్థాయి బ్యాంకర్స్ కమిటీ చైర్మన్ తెలిపారు.

# అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను ఆదుకుంటాం

## - చివరి గింజ వరకు ధాన్యం కొనుగోలు చేస్తాం - ప్రతిపక్షాల మాటలు నమ్మి రైతులు ఆందోళనకు గురి కావద్దు - ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**సూర్య, గంగాధర**

అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను అన్ని విధాలుగా ఆదుకుంటామని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం భరోసా ఇచ్చారు. గంగాధర వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో గంగాధర, మంగపేట, ఇస్లాంపూర్ గ్రామాల్లో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను గురువారం ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తడిసిన ధాన్యం కూడా కొనుగోలు చేసే అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కేంద్రాలకు ధాన్యం తీసుకు వచ్చే రైతులు ఇబ్బంది పడకుండా నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. కేంద్రాల వద్ద తాగునీరు,విద్యుత్ సౌకర్యం ఏర్పాటు చేయాలని, రైతుల కోసం నీడ ఏర్పాటు చేయాలని సూచించారు. కేంద్రాలకు రైతుల వివరాలను నమోదు చేసుకొని, తేమ శాతం వచ్చిన ధాన్యాన్ని వెంట వెంటనే మిల్లులకు తరలించాలని సూచించారు. ప్రతిపక్షాల మాటలు నమ్మి రైతులు ఆందోళనకు గురి కావద్దని, సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తానని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ జాగిరపు రజిత శ్రీనివాస్ రెడ్డి,సింగిల్ విండో చైర్మన్ దూలం బాల గౌడ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తోట కరుణాకర్, సింగిల్ విండో వైస్ చైర్మన్ వేముల భాస్కర్, తాసిల్దార్ అంబటి రజిత,ఎండివో రామ్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పురుమల్ల మనోహర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దుబ్బాసి బుచ్చయ్య,పడాల రాజన్న, సాగి అజయ్ రావు, దోర్నాల శ్రీనివాస్ రెడ్డి, రోమాల రమేష్, పడితపల్లి కిషన్, గుజ్జుల బాపురెడ్డి, గడ్డం అంజయ్య, కరుణాకర్, చందు, మధు, రాచమల్ల భాస్కర్, మంత్రి మహేందర్, శ్రీనివాస్, గంగాధర ప్రవీణ్ పాల్గొన్నారు.



# క "న్నీటి" పాలైన వరి "ధాన్యం"

## - అన్నదాతకు ఎంత కష్టం ఎంత నష్టం... - ఆరుగాలం కష్టార్జితం "వర్షార్పణం"... - భారీ వర్షానికి సెంటర్లలో తడిచిన ధాన్యం... - నీటిపాలైన వరి పంట పొలాలు... - తడిచిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని రైతుల డిమాండ్

**సూర్య, రామడుగు**

గత రెండు రోజులుగా తుఫాన్ ప్రభావంతో కురిసిన భారీ వర్షానికి అన్నదాతలను అతలా కుతలం చేసింది. గత పక్షం రోజుల నుండి రైతన్నలు వరి పంటను కోసి వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల సెంటర్కు తరలించి ఆరబోశారు. గత రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురిసిన భారీ వర్షానికి రామడుగు మండలంలోని గుండి గోపాలరావుపేట వెదిర వెలిచాల రామడుగు లక్ష్మీపూర్ తిరుమలపూర్ తో పాటు అన్ని గ్రామాలలో రైతులు కోసిన వరి పంట ధాన్యం సెంటర్లలో ఆరబెడుతున్నారు. ఈ క్రమంలో మంగళవారం రాత్రి నుండి గురువారం ఉదయం వరకు కురిసిన భారీ వర్షానికి ఆరబోసిన వరి ధాన్యం కుప్పల కిందికి నీరు వచ్చి తడిచి ముద్దయ్యాయి. రామడుగు మండల కేంద్రానికి చెందిన ఉత్తం కనకయ్య అనే రైతు



వరి ధాన్యం కుప్ప మొత్తం తడిచిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. తడిచిన వరి ధాన్యాన్ని మళ్లీ వేరే చోటికి ఎత్తిపోస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. గుండి గ్రామానికి చెందిన మేడి శ్రీనివాస్ గౌడ్ అనే రైతు మాట్లాడుతూ పొలం కోతకు వచ్చిన దశలో వర్షపు నీరు వచ్చి నీటిలో మునిగిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలా రామడుగు మండలంలోని ఏ గ్రామంలో చూసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ప్రభుత్వం ఉచితంగా ఇవ్వాల్సిన టార్పాలిన్ కవర్లు ఇవ్వడం లేదని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆరుగాలంకష్టించిన తమ కష్టార్జితం ఒక్క రోజులోనే తుఫాన్ ప్రభావంతో తమ పంట పొలాలు వరి ధాన్యం కుప్పలు కన్నీటి పాలయ్యాయని రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. తడిచిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేసి తమను ఆదుకోవాలని రైతులు డిమాండ్ చేశారు. భారీ వర్షానికి నేలకొరిగి నీటి పాలైన పంట పొలాలను వ్యవసాయ శాఖ అధికారులు సర్వే చేసి తమకు నష్టపరిహారం ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



# చేతికందిన పంటను లాగేసుకున్న వాన...!

## - రోడ్డుపై ఆరబెట్టిన వరి ధాన్యం... ఒక్క రాత్రిలో జలమయం...!

**సూర్య, వీణవంక**

అకాల వర్షాలు అన్నదాతలను మరోసారి కన్నీటి పాలు చేశాయి. వీణవంక కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో కురిసిన భారీ వర్షానికి రోడ్లపై ఆరబెట్టిన వరి ధాన్యం పూర్తిగా తడిసి, మొలకలు వచ్చే ప్రమాదంలో పడింది. కష్టపడి పండించిన పంట కళ్లముందే నాశనం కావడంతో రైతులు గుండెలవిసేలా రోడ్డుపైనే బోరున విలపించారు.

**- అక్కడికక్కడే వదిలివేసి...**

సాధారణంగా నూర్పిడి చేసిన ధాన్యాన్ని ఆరబెట్టడానికి రైతులు కల్లాల కోసం వెతుకుతుంటారు. చోటు దొరకకపోవడంతో అలాగే ఎండ బాగా ఉందని భావించిన రైతులు తమ ధాన్యాన్ని ప్రధాన రోడ్లపై ఆరబెట్టారు. అంతా సవ్యంగానే ఉందనే లోపు, మంగళవారం సాయంత్రం నుంచి ఈ ప్రాంతంలో ఒక్కసారిగా వాతావరణం మారిపోయింది. రాత్రికి రాత్రి ఉరుములు మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది. దీంతో రోడ్డుపై పోసిన ధాన్యపు రాశులు వరద నీటిలో చిక్కుకుపోయాయి. వర్షం తీవ్రత ఎంత ఎక్కువగా ఉందంటే, ధాన్యాన్ని కాపాడుకునే ప్రయత్నం కూడా ఫలించలేదు. తడిసిన ధాన్యాన్ని ఎలా తీసుకెళ్లాలనే దిక్కుతోచని స్థితిలో, చేసేదేమీ లేక రైతులు తమ పంటను రోడ్డుపైనే వదిలివేసి కన్నీరుమున్నీరుగా విలపించారు.

**- ఎంతో పెట్టుబడి... అంతా బూడిదపాలు....**

ఒక రైతు మాట్లాడుతూ... "ఎంతో అప్పు చేసి, కంటికి రెప్పలా కాపాడుకున్న పంట ఇది. పది రోజుల్లో చేతికి వస్తుందనుకునే లోపే వరుణుడు మాపై కనికరం చూపలేదు. ఒక్క రోజే మొత్తం ధాన్యం తడిసి, మొలకలు వస్తే ఆ ధాన్యం కొన డానికి ఎవ్వరూ రారు. మా బతుకులిక రోడ్డున పడ్డట్టే" అని ఆవేదన వ్యక్తం చేశారు. వాతావరణం కారణంగా పెట్టుబడి ఖర్చులు పెరిగాయని, ఇప్పుడు పంట పూర్తిగా నష్టం కావడంతో అప్పులు ఎలా తీర్చాలో తెలియక రైతులు తీవ్ర మనోవేదనకు గురవుతున్నారు. ప్రభుత్వం జోక్యం అవసరం పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని గ్రామస్తులు, రైతు సంఘాల ప్రతినిధులు కోరుతున్నారు. యుద్ధ ప్రాతిపదికన నష్టం అంచనా వేసి, నష్టపరిహారం అందించి, రైతులను ఆదుకోవాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.







## మాజీ మంత్రిని పరామర్శించిన మాజీ మేయర్ సునీల్ రావు

**సూర్య, కరీంనగర్**



మాజీ మంత్రి,శాసనసభ్యులు తన్నీరు హరీష్ రావు తండ్రి తన్నీరు సత్యనారాయణ రావు ఇటీవల మృతిచెందడంతో ఆయనను పరామర్శించి సత్యనారాయణ రావుకి నివాళులర్పించిన మాజీ మేయర్, బీజేపీ నాయకుడు యాదగిరి సునీల్ రావు సంతాపం వ్యక్తం చేశారు.

## ఎస్జిఎఫ్ జోనల్ స్థాయి క్రికెట్ పోటీలకు అల్ఫోర్స్ విద్యార్థులు ఎంపిక

**సూర్య, కరీంనగర్**



అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్ విద్యార్థులు ఎస్జిఎఫ్ జోనల్ స్థాయి క్రికెట్ పోటీలకు ఎంపికైన సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో సంస్థ ధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి విద్యార్థులను అభినందించారు. క్రీడల పట్ల ఆసక్తి పెంపొందించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. అండర్-17 విభాగంలో ఏ.అశ్వత్థరావు, కె.ఋషి రెడ్డి, కే.ఆశ్రిత్ పటేల్ జోనల్ పోటీలకు ఎంపికయ్యారు.కార్యక్రమంలో ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అక్రమంగా ఇసుక తరలిస్తున్న లారీ పట్టివేత

**సూర్య, తిమ్మాపూర్**

తిమ్మాపూర్ బస్టాండ్ సమీపంలో అక్రమంగా ఇసుకను ఎలాంటి అనుమతి లేకుండా పెద్దపల్లి జిల్లా నుండి సిద్దిపేటకు తీసుకెళ్తున్న లారీని తిమ్మాపూర్ బస్టాండ్ సమీపంలో పట్టుకోవడం జరిగింది.మర్రి నాగరాజు అనే వ్యక్తిని, పట్టుబడిన లారీని స్వాధీన పరచుకొని పోలీస్ స్టేషన్కి తీసుకురావడం,కేసు నమోదు చేయడం జరిగింది.ఎవరైనా ఇలా అక్రమంగా ఇసుకను తరలించినట్లయితే కేసు చెయ్యడం జరుగుతుందని ఎల్ఎండి కాలనీ ఎస్సై శ్రీకాంత్ గౌడ్ హెచ్చరించారు.

## తల్లి, కొడుకులపై గొడ్డలితో దాడి

**- కుటుంబ కలహాలే కారణమా...?**

**సూర్య, శంకరపట్నం**

శంకరపట్నం మండలంలోని కరీంపేట గ్రామంలో గురువారం రాత్రి ఘోర సంఘటన చోటుచేసుకుంది. గడ్డం రాజు, గడ్డం మల్లవ్వ అనే తల్లి, కొడుకులపై వారి బంధువులు గొడ్డలితో దాడి చేసి హత్యాయత్నం చేసినట్లు గ్రామస్తులు తెలిపారు. చొప్పదండి మండలం మంగళపల్లి గ్రామానికి చెందిన రాజు భార్య స్వప్న, బామ్మర్ది కదారి శేఖర్, అత్తతో పాటు మరో యువకుడు ఈ దాడికి పాల్పడినట్లు సమాచారం. దాడిలో రాజు, మల్లవ్వలకు తీవ్ర గాయాలు కాగా, వారిని 108 అంబులెన్స్లో కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సమాచారం అందుకున్న హుజూరాబాద్ రూరల్ సిఐ పులి వెంకట్ సంఘటనా స్థలానికి చేరుకుని విచారణ ప్రారంభించారు. కుటుంబ కలహాలే ఈ దాడికి కారణమని పోలీసులు ప్రాథమికంగా అనుమానిస్తున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. సంఘటనపై గ్రామంలో తీవ్ర ఆందోళన నెలకొంది.

## కపిల్ బాల కుటీర్ సిసిఐ హోమ్లో స్వచ్ఛభారత్

**సూర్య, కరీంనగర్**



కరీంనగర్ పట్టణంలోని కపిల్ బాల కుటీర్ సీసీఐ హోమ్లో గురువారం రోజున స్వచ్ఛ భారత్ కార్యక్రమం జరిగింది. అంతకుముందు సీసీఐ హోంను సిడబ్ల్యుసి మెంబర్ కళింగ శేఖర్, డిసిపిఓ పర్వీన్,డిసిపియు పూద రి శాంతలు సందర్శించి,మేనేజ్మెంట్ కమిటీ మీటింగ్లో పాల్గొని సీసీఐ హోమ్ నిర్వహణ తీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం ఆశ్రమంలో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని చేపట్టారు. స్వచ్ఛభారత్ కార్యక్రమం సందర్భంగా వారు మాట్లాడుతూ హోమ్లో ఉంటున్న విద్యార్థిని విద్యార్థులు మన చుట్టూ ఉన్న ప్రాంతాలను ఎప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.పరిసరాలు శుభ్రంగా ఉన్నప్పుడే ఆరోగ్యంగా ఉంటారని, అనారోగ్యం దరిచేరదన్నారు.ఇక్కడ విద్యను అభ్యసిస్తున్న పిల్లలందరూ లక్ష్యంతో చదువు కొని ఉన్నత స్థితికి రావాలన్నారు.ఇట్టి కార్యక్రమంలో కపిల్ బాలకుటీర్ ఉపాధ్యక్షులు రాజారెడ్డి, ఇంచార్జ్ వకుళాదేవి, కృష్ణవేణి,శ్రీనివాస్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

**- బిజెపి జిల్లా నాయకులు అనుమల్ల చంద్రమౌళి**

**సూర్య, కొత్తపల్లి**

కరీంనగర్ జిల్లాలో పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని బిజెపి జిల్లా నాయకులు అనుమల్ల చంద్రమౌళి ఒక ప్రకటనలో తెలిపారు. అకాల తుఫాన్ వల్ల రైతులు ఇబ్బందులకు గురయ్యారని వాటిపై సర్వే నిర్వహించి వారికి న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట అనుమల్ల మిత్ర మండల సభ్యులు పాల్గొన్నారు.

# మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం ఇవ్వాలి

**- ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ - విద్యాసంస్థల ప్రిన్సిపాళ్లతో సమీక్ష సమావేశం -సమస్యలపై ఆరా**

**సూర్య రాజన్న సిరిసిల్ల**



జిల్లాలోని అన్ని రెసిడెన్షియల్ విద్యాలయాల్లో రాష్ట్ర ప్రభుత్వ నిబంధనల మేరకు,మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం విద్యార్థులకు తప్పకుండా ఇవ్వాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, ఈఎంఆర్ఎస్ గురుకులాల డీసీఓలు, జిసిడిఓ, డీఈఓతో జిల్లా సమీకృత కార్యాలయల సముదాయంలోని ఆడిటోరియంలో గురువారం ఇంచార్జి కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ముందుగా అన్ని విద్యాలయాల్లో విద్యార్థుల సంఖ్య, ఉపాధ్యాయులు, సిబ్బంది తదితర వివరాలపై ఆ యొక్క ఆయా విద్య సంస్థల డిసిఓలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు. అన్ని విభాగాల విద్యాలయాల్లో డైనింగ్ హాల్లో మెనూకు సంబంధించిన పూర్తి వివరాలతో పెద్ద ఫ్లెక్సీ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఆహార పదార్థాలకు వినియోగించే అన్ని వివరాల రిజిస్టర్లు పక్కాగా నిర్వహించాలని సూచించారు. విద్యాలయాలకు కాంట్రాక్టర్ సరఫరా చేసే కోడిగుడ్లు, చికెన్, మటన్ ఇతర ఆహార పదార్థాల నాణ్యతను కచ్చితంగా పరిశీలించాలని స్పష్టం చేశారు. ఏమైనా లోపం ఉంటే వెంటనే తిప్పి పంపాలని ఆదేశించారు. విద్యార్థులకు ఆహార పదార్థాలు సిద్ధం చేసే సిబ్బంది కచ్చితంగా మాస్కులు ధరించాలని, కిచెన్, డైనింగ్ హాల్ ఇతర ఆవరణలో పరిశుభ్రంగా ఉంచాలని, శుద్ధమైన నీటిని విద్యార్థులకు అందించాలని సూచించారు. విద్యాలయాలు పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని ఆదేశించారు. విద్యార్థులకు అనారోగ్య సమస్యలు ఇంకా ఏమైనా ఇబ్బందులు అయితే వెంటనే జిల్లా ఉన్నతాధికారి దృష్టికి తీసుకురావాలని సూచించారు.ప్రతి విద్యాలయంలో ఫుడ్ టెస్ట్ ఆఫీసర్ ఉండాలని వారు ఆహార పదార్థాలు రుచి చూసిన తర్వాతనే విద్యార్థులకు ఇవ్వాలని ఆదేశించారు. అన్ని విద్యాలయాల్లో అన్ అకాడమీ ఇతర పోటీపరీక్షల శిక్షణ తరగతులు కొనసాగుతున్నాయా? అని ఆరా తీశారు. ఏ ఏ సమయంలో విద్యార్థులకు అందిస్తున్నారు డైలీ పరీక్షలు పెడుతున్నారా తదితర వివరాలు అడిగి తెలుసుకున్నారు.అన్ని విద్యాలయాల్లో సివిల్ ఇతర పనులు ఏమైనా మంజూరు అయ్యాయా? వాటి ప్రస్తుత పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆయా విద్యాలయాల బాధ్యులు పూర్తి వివరాలతో ప్రతిపాదనలు అందించాలని దానిపై సమీక్ష చేసి ఆయా పనులను వెంటనే ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.కార్యక్రమంలో డీఈఓ వినోద్ కుమార్, డిప్యూటీ డీఈఓ లక్ష్మీరాజం, వివిధ విద్యాలయాల ఎస్సీ, బీసీ, మైనార్టీ డీసీఓలు రవీందర్ రెడ్డి, సౌజన్య, భారతి, జీసీడీఓ పద్మజ, ఆయా విద్యా సంస్థల ప్రిన్సిపల్ తదితరులు పాల్గొన్నారు.

# ఆందోళన వద్దు విద్యార్థి క్షేమం

**- పిడుగుపాటుకు గురైన హాస్టల్ సందర్శించిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్**

**సూర్య జగిత్యాల**



జగిత్యాల జిల్లా కేంద్రంలోని ధరూర్ క్యాంపులో గల ఎస్సీ బాలుర హాస్టల్ లో ఇటీవల ఎనిమిదవ తరగతి చదువుతున్న హిమేష్ చంద్ర అనే విద్యార్థికి హాస్టల్ బిల్డింగ్ పై పిడుగు పడి తీవ్ర గాయాలు కాగా హాస్టల్ ను జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ సందర్శించి విద్యార్థు లతో మాట్లాడి సౌకర్యాలు తెలుసుకొని విద్యార్థు లకు ధైర్యం చెప్పారు.పిడుగు పాటుకు దగ్ధం అయిన గదిని పరిశీలించి,వసతి గదులు,వంట గది పరిశీలించి, హిమేష్ చంద్ర హైదరాబాద్ యశోద ఆసుపత్రిలో మెరుగైన చికిత్స పొందుతూ ఉన్నాడని ప్రాణాపాయం లేదని అన్నారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ చొరవతో ప్రభుత్వం తరపున 5 లక్షల %బూజ% మంజూరు చేసి యశోదా ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నా మన్నారు.ఎస్సీ వెల్ ఫేర్,యశోదా ఆసుపత్రి వైద్యులతో విద్యార్థీ ఆరోగ్య పరిస్థితిని గురించి మాట్లాడడం జరిగిందన్నారు.పిడుగు పాటుకు డ్యామేజ్ ఆయన గది,డ్రైనేజీ,సెప్టిక్ ట్యాంక్ సమస్య తన దృష్టికి వచ్చిందని ,డ్రైనేజీ పనులకు నిధులు మంజూరు చేయటం జరిగింది అని,సెప్టిక్ ట్యాంక్ ,గది పునరుద్ధరణ కు నిధులు మంజూరుకు కృషి చేస్తానని అన్నారు. ప్రభుత్వ హాస్టల్ విద్యార్థులకు నాణ్యమైన వైద్య అందుతుందని, నాణ్యమైన భోజనానికి 40 శాతం డైట్ చార్జీలు పెంచడం జరిగింది అని అన్నారు.ఈ కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్ సంపత్ కుమార్,మాజీ కౌన్సిలర్ శ్రీలత రామ్మోహన్ రావు, ఎం ఆర్ పి ఎస్ నాయకులు బాలే శంకర్, దుమల రాజ్ కుమార్, దుమాల గంగారం, సురుగు శ్రీనివాస్,బొల్లి అనిల్,సతీష్ తదితరులు పాల్గొన్నారు.

**విలీన గ్రామాల డివిజన్ల మౌలిక సదుపాయాల అభివృద్ధికి**

# తగిన చర్యలు చేపట్టాలి

**- కమీషనర్ ప్రఫూల్ దేశాయ్**

**సూర్య కరీంనగర్**



విలీన గ్రామాల డివిజన్ల మౌలిక సదుపాయాల అభివృద్ధి కోసం ఇంజనీరింగ్ అధికారులు తగిన చర్యలు చేపట్టాలని కమీషనర్ ప్రఫూల్ దేశాయ్ ఆదేశించారు. కరీంనగర్ నగరపాలక సంస్థ కార్యాలయంలో గురువారం రోజు ఇంజనీరింగ్ విభాగం అధికారులతో సమీక్ష సమావేశం జరిగింది. సమావేశంలో ప్రధానంగా యూఐడిఎఫ్ నిధుల అభివృద్ధి పనుల ప్రపోజల్స్, 15 ఫైనాన్స్ అభివృద్ధి పనుల ప్రపోజల్స్ తో పాటు నగరంలో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనుల పై అధికారులతొ చర్చించారు. పలు సూచనలు చేస్తూ... ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమీషనర్ ప్రఫూల్ దేశాయ్ మాట్లాడుతూ.... అర్బన్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ డెవలాప్ మెంట్ ఫండ్ కు సంబంధించిన 50 కోట్ల రూపాయల నిధులకు ప్రభుత్వం సాంక్షన్ ఇవ్వడం జరిగిందని వాటి అభివృద్ధి పనులకు సంబంధించి ప్రపోజల్స్ ను త్వరగా సమర్పించాలని ఆదేశించారు. విలీన గ్రామాల డివిజన్ల మౌలిక సదుపాయాల అభివృద్ధి పనులకు సంబంధించి రోడ్లు, డ్రైనేజీ లు, కల్వర్టులు, నీటి సరఫరా పైపులైన్లు, గ్రీన్ ఫిల్ తదితర అభివృద్ధి పనులకు ప్రణాళికలు త్వరగా సిద్ధం చేయాలన్నారు. వాటికి సంబంధించిన డ్రాయింగ్ డిజైన్స్, ప్రపోజల్స్ ప్లాన్స్ మరియు అంచనాలను తయారు చేసి రెండు రోజుల్లో అందించాలని అన్నారు. అంతే కాకుండా 15 ఫైనాన్స్ నిధులకు సంబంధించి మంచి నీటి సరఫరా పైపులైన్ ప్రపోజల్ అంచనాలను కూడ సిద్ధం చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఎస్ఈ రాజ్ కుమార్, ఈఈ సంజీవ్ కుమార్, యాదగిరి, డీఈలు లచ్చిరెడ్డి, దేవేంధర్, శ్రీనివాస్, ఓం ప్రకాష్, వెంకటేశ్వర్లు, అయూబ్ ఖాన్ ఏఈలు పాల్గొన్నారు.

## ఆదివరహ స్వామి క్షేత్రంలో కళ్యాణ మహొత్సవ వేడుకలు

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ మండల కేంద్రం లోని ఆదివరహ స్వామి క్షేత్రంలో స్వామి వారి కళ్యాణ మహొత్సవ వేడుకలు కన్నుల పండుగగా నిర్వహించారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తజనులు పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రంలో తడిసిన ధాన్యాన్ని పరిశీలించిన మంత్రి పొన్నం ప్రభాకర్

**సూర్య కరీంనగర్ / సైదాపూర్**



సైదాపూర్ లో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రం లో తడిసిన ధాన్యాన్ని, సైదాపూర్ లోని హుస్నాబాద్- హుజూరాబాద్ రోడ్డుపై నుండి ప్రవహిస్తున్న వరద నీటిని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పరిశీలించారు.ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ వరదలకు కొట్టుకుపోయిన రోడ్లు, నష్టపోయిన పంటలను మొత్తం రికార్డ్ చేయాలని అధికారులను ఆదేశించామని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేసేలా అధికారులకు ఆదేశిస్తామని అన్నారు. రైతులకు ఎక్కడ ఇబ్బందులూ లేకుండా ప్రభుత్వం అన్ని రకాల చర్యలూ తీసుకుంటుందని తెలిపారు.మంత్రి వెంట జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, సీపీ గౌస్ ఆలం, అడిషనల్ కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడేఅడిషనల్ కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, లక్ష్మీ కిరణ్, ఆర్టీవోలు మహేశ్వర్, రమేష్ బాబు పాల్గొన్నారు.

## తడిసిన ధాన్యం పూర్తి గా ప్రభుత్వమే కొంటుంది

**- ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**

**సూర్య, చొప్పదండి**



చొప్పదండి మండలంలో బుధవారం కురిసిన అకాల వర్షానికి భారీగా పంటలు నష్టపోగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం గురువారం రుక్మాపూర్ గ్రామంలో నేలకొరిగిన పంటలను స్థానిక నాయకులు, అధికారులతో కలిసి పరిశీలించారు.జిల్లా కలెక్టర్ పమేలా సత్పతితో మాట్లాడి క్షేత్రస్థాయిలో పర్యటించి పంట నష్టాన్ని అంచనా వేసి నివేదిక అందించాలని కోరారు. అలాగే కొనుగోలు కేంద్రాల్లో తడిసిన, రంగు మారిన ధాన్యాన్ని ఎటువంటి షరతులు లేకుండా కొనుగోలు చేస్తామని, రైతు పండించిన చివరి గింజ వరకు కొంటామని ఎవరూ అధైర్య పడాల్సిన పని లేదన్నారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కుటుంబ కలహాలతో వ్యక్తి మృతి

**సూర్య, వీణవంక**



?వీణవంక మండలం రెడ్డిపల్లి గ్రామానికి చెందిన సుకాసి నరేష్ (35) కుటుంబ కలహాల కారణంగా మృతి చెందాడు. ?నరేష్‌కి వివాహమై ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారు. గత కొంతకాలంగా అతను మద్యానికి బానిసై కుటుంబాన్ని నిర్లక్ష్యం చేయడంతో అతని భార్య, పిల్లలు అతన్ని వదిలి తన పుట్టింటికి వెళ్ళారు. అప్పటి నుండి నరేష్ మద్యం సేవించి ఊరివారితో, ఇంట్లో వాళ్ళతో గొడవలు పడేవాడు. ఈనెల ?28వ తేదిన రాత్రి సుమారు 9 గంటల సమయంలో నరేష్ బాగా మద్యం సేవించి తన అన్న అయిన సుకాసి సురేష్‌కి ఫోన్ చేసి విపరీతంగా తిట్టాడు. దీంతో సురేష్ నరేష్ వద్దకు వచ్చి “ఎందుకు తిడుతున్నావు..?” అని ప్రశ్నించి, నెట్టివేశాడు. నరేష్ బండ పై పడి తలకు తీవ్ర రక్త గాయాలై స్పృహ కోల్పోయాడు. ?వెంటనే అతన్ని ఎంజిఎం ఆసుపత్రి వరంగల్‌కు తరలించారు. చికిత్స పొందుతూ నరేష్ గురువారం ఉదయం మరణించాడు. ?ఈ ఘటన పై మృతుని తండ్రి సుకాసి రామయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు వీణవంక ఎస్ఐ తిరుపతి, జమ్మికుంట సిఐ లక్ష్మినారాయణ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

# అకాల వర్షానికి అన్నదాతకు అపార నష్టం.

**- నేలకొరిగిన వరి.. కల్లాలలో వరి,మొక్కజొన్న ధాన్యం తడి. - ప్రభుత్వం ఆదుకోవాలని రైతుల వినతి**

**సూర్య,రాయికల్**

అన్నదాతకు అడుఅడుగనా కష్టాలు తప్పడం లేదు..ఆరుగాలం కష్టించి పండించిన పంట,చేతికొచ్చే సమయంలో ఆకాల వర్షంనకు తడిసి ముద్దయింది. కోత కోసిన రైతన్న కల్లాలో ధాన్యం పోసి దీనంగా చూస్తున్నాడు..కాపుకొచ్చిన పంట కోయాలంటే తడితో చేనులో తండ్లాడుతున్నాడు.. వేల రూపాయలు వెచ్చించి,అష్ట కష్టాలు పడి పంట పండిస్తే వర్ణ దేవుడు కోపానికి వరి ధాన్యం తడిసిపోయి రైతులు అవస్థలు పడుతున్నారు.జగిత్యాల జిల్లా







వ్యాప్తంగా గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు పొలాల్లో కోత కొచ్చిన పంట నేల కొరిగింది.కొనుగోలు కేంద్రాలలో పోసిన ధాన్యం తడిసి ముద్ద అయ్యింది.గ్రామాలలో కొనుగోలు కేంద్రాలు ఈ మధ్యనే ప్రారంభించడంతో ఇంకా కొనుగోలు ప్రక్రియ ప్రారంభం కాలేదు.దీంతో కేంద్రాలలో ధాన్యం కుప్పలు పేరుకుపోయాయి.అలాగే చేతి కొచ్చిన పంట పొలాల్లోనే నేలకొరిగింది.దీంతో రైతులకు అడుగడుగన అవస్థలు తప్పడం లేదు.తడిసిన ధాన్యం ను వెంటనే కొనుగోలు చేయాలని,పంట నష్ట పోయిన రైతులకు నష్ట పరిహారం చెల్లించాలని ప్రభుత్వం ను కోరుతున్నారు.

### రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి..

**- ఏలేటి జలంధర్ రెడ్డి(యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు)**



అకాల వర్షానికి పంట నష్ట పోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి.కొనుగోలు కేంద్రాలలో పోసి తడిసి పోయిన ధాన్యంను వెంటనే తూకం చేసి,రైతులకు మద్దతు ధర కల్పించాలి.అలాగే మార్కెట్ యార్డు లో పోసిన మొక్క జొన్న ధాన్యం వెంటనే కొనుగోలు చేసి బస్తాలు తరలించాలి. వరి ధాన్యం తూకంలో కటింగ్ లేకుండా రైతుల ధాన్యం ను తూకం చేసి వెంటనే తరలించాలి.

# ఆకాల వర్షానికి రేకొండ గ్రామము అతలాకుతలం.

**- నాలుగు పాడి పశువులు మృతి - వందల ఎకరాల్లో పంట నష్టం.**

**సూర్య చిగురుమామిడి**

చిగురుమామిడి మండలం, బుధవారం కురిసిన అకాల వర్షానికి , జలదిగ్బంధంలో రేకొండ గ్రామం. ఏరుకొండ రమేష్ అనే రైతువి ఐదు లక్షల రూపాయల విలువ చేసే పాడి పశువులు, పశువుల కొట్టం, వరద తాకిడికి కొట్టుకపోవడముతో కన్నీరు మున్నీరవుతున్న కుటుంబ సభ్యులు. ఆర్థిక సహాయం చేసీ, రైతు కుటుంబాన్ని ఆదుకోవాలని పలువురు ప్రజా ప్రతినిధులు, వివిధ కుల సంఘాలు, నాయకులు, ప్రభుత్వాన్ని, కోరుతున్నారు. వర్ష బీభత్సానికి రేకొండ గ్రామంలో అపార నష్టం వాటిలింది, వందల హెక్టార్లు చేతుకొచ్చిన వరి పంట నీట మునగడంతో, లబోదిపోమంటున్నా రైతులు, గుర్రాల మహేందర్ రెడ్డి అనే రైతు రెండు ఎకరాల్లో చేతికొచ్చిన వరి పంట వర్షతాకిడికి నీట మునిగిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు ప్రభుత్వం ఆదుకోవాలని విజ్ఞప్తి చేశాడు. రేకొండ సెక్రటరీ గోదారి అజయ్ కుమార్ సహాయక చర్యలు చేపడుతూ, వరద తాకిడికి వాగులు ఉధృతంగా ప్రవహించడంతో అక్కడ



సిగ్నల్స్ పెట్టి ప్రయాణికులను అటు వెళ్లకుండా చూశారు. రేకొండ మత్తడి ప్రవహించే ప్రదేశంలో పిచ్చి మొక్కలను, చెట్లను, పుక్లింగ్ సహాయంతో తొలగించి, రాకపోకలకు అంతరాయం లేకుండా చూడాలని, ఇరువైపులా తాడు కట్టి ,తాడు సహాయముతో గ్రామస్తులు దాటే విధంగా చూడాలని గ్రామస్తులు, సంబంధిత అధికారు లను, ప్రజాప్రతినిధులకు విజ్ఞప్తి చేస్తున్నారు.రే ఒకొండ గ్రామం నుండి ,బొమ్మనపల్లి మీదుగా, హుస్నాబాద్ వెళ్లాలంటే రేకొండ మత్తడి ఉధృతంగా ప్రవహించడంతో రాకపోకలు నిలిచిపోయాయి, రేకొండ నుండి, మొగిలిపాలెం ,మీదగా కరీంనగర్ వెళ్లాలంటే రేకొండ వాగు దాటనివ్వకపోవడంతో, కరీంనగర్ వెళ్లాలంటే ఇబ్బంది పడుతున్న గ్రామస్తులు, రేకొండ నుండి ఎగ్లాస్పూర్ మీదుగా, హుజురాబాద్ వెళ్లాలంటే తొక్కుడు బండల వాగు ఉధృతంగా ప్రవహించడంతో బావుల కాడికి వెళ్లే రైతులకు, ప్రయాణికులకు ఇబ్బందిగా మారిందని, గత 30 సంవత్సరాల నుండి వర్షం కురిసినప్పుడు తొక్కుడు బండల వాగు దాటిని వ్వకపోవడంతో నాన్న ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని రైతులు తెలియజేశారు. వరద ఉధృతి తగ్గుముఖం పట్టినప్పుడు కూడా ,తొక్కుడు బండలు,పాకూరు పట్టి జారడంతో, ప్రయాణికులు రైతులు, తొక్కుడు బండల వాగు మీద జారిపడి కాళ్లు, చేతులు, విరిగిపోతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. తొక్కుడు బండల వాగు పైన బ్రిడ్జి నిర్మించి, ప్రమాదాలను అరికట్టాలని, రేకొండ గ్రామస్తులు, ప్రయాణికులు, రైతులు, కంతాల సంజీవ రెడ్డి, చంచల సంపత్ , చంచల వీరయ్య, కాంతాల.లక్షమారేడ్డి,చెంచాల మల్లయ్య, మంత్రి పొన్నం ప్రభాకర్ కు, విజ్ఞప్తి చేస్తున్నారు.

# రంగుమారిన ధాన్యం ప్రభుత్వం కొనుగోలు జరుగేనా.... అన్నదాత వ్యద తీరేనా....

**- తూఫాన్ ప్రభావం తో కొనుగోలు కేంద్రాల్లో తడిసి ముద్దైన ధాన్యం మొలకెత్తి రంగు మారుతున్న ధాన్యం**

**- అడగడుగునా అన్నదాతకు అష్ట కష్టాలే**

**సూర్య గంగాధర**

ఆరు కాలం కష్టపడి అధిక పెట్టుబడులు పెట్టి పంటలు వేస్తే అన్నదాత కన్నీరుని మిగులుతుంది. మంతా తుఫాన్ తో గంగాధర మండలంలో అన్ని గ్రామాలలో కురిసిన భారీ వర్షాలకు మార్కెట్ యార్డులో ధాన్యం తడిసి ముద్దగా భారీ వర్షానికి చేతి కొచ్చే పంట నేలకొరిగింది. కొనుగోలు కేంద్రాలలో ధాన్యం మొలకేత్తుతుంది. ధాన్యం రంగు మారుతుంది.. ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చెసేనా అంటూ రైతులు మీమాంస లో పడ్డారు.వరి కోతల మొదలై దాదాపు 20 రోజులు గడిచిపోయిన ధాన్యం తూకం వేయడంలో జాప్యం జరగడం అన్నదాతలకు తీరం నష్టాన్ని చవిచూస్తుంది. నేచర్ పేరుతో కాలయాపన చేస్తూ కొనుగోలు





కేంద్రాల్లో దాన్యం తోకమేయకుండా జాప్యం చేస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తుఫాను ప్రభావంతో రైతులు కొనుగోలు కేంద్రాలకు తీసుకొచ్చిన ధాన్యం తడిసి ముద్దవ్వడంతో పూర్ణ విలపిస్తున్నారు. అధిక పెట్టుబడులు పెట్టి ఇబ్బందులు ఎదుర్కొని పంటలు పండించి మార్కెట్ యార్థుల్లో అమ్ముకుందామంటే వరణుని దాటికి రైతు కుదెలుగా మారాడు. కోసిన పంటలు తడిసి ముద్దవడం ఓ వైపు, వర్షం దాటికి పంట నెలకొరిగి తీవ్ర నష్టం తెచ్చి పెట్టిందని ఆవేదన వ్యక్తం చేస్తూన్నారు.ప్రభుత్వం వెంటనే చొరవ చూపి ధాన్యం తూకం ప్రారంభించి రంగు మారినా.. మొలకెత్తిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని ప్రజాప్రతినిధులు, అధికారులు చొరవ చూపాలని కోరుతున్నారు.

## జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో మండల కాంగ్రెస్ నాయకులు

**సూర్య, ఎల్లారెడ్డిపేట**



జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి నవీన్ యాదవ్ ఎన్నికల ప్రచారంలో ఎల్లారెడ్డిపేట మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. గురువారం జూబ్లీహిల్స్ లో గడప గడపకు వెళ్లి 11న జరిగే ఉప ఎన్నికల్లో నవీన్ యాదవ్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొమ్మాటి నర్సయ్య, వైస్ చైర్మన్ గుండాడి రాంరెడ్డి, గంభీరావుపేట మండల అధ్యక్షుడు హమీద్, వీర్నపల్లి మండల అధ్యక్షులు భూత శ్రీనివాస్, డైరెక్టర్ మేండే శ్రీనివాస్ యాదవ్, తాజా మాజీ సర్పంచ్ పడిగల రవీందర్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ ఇలియాస్ బాబా, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పెండింగ్ ఫీజు రీయంబర్స్ మెంట్ స్కాలర్ షిప్స్ తక్షణమే విడుదల చేయాలి

**సూర్య, జగిత్యాల అర్బన్**



పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో గురువారం కళాశాలలు బంద్ చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా జగిత్యాల జిల్లా కన్వీనర్ చంద్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మార్పు తెస్తామని గొప్పలు పలికి అధికారంలోకి వచ్చాక విద్యారంగ నిర్లక్ష్యం చేస్తున్నారు విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారు అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో గత ఆరేళ్ళ నుండి సుమారు 8 వేల కోట్లు పైగా బకాయిలు విడుదల చేయకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని విమర్శించారు. విద్యాసంస్థల యాజామన్యాలు బంద్ ప్రకటించి సంవత్సరం కాలంగా పోరాడితే 1200 కోట్లు ఇస్తామని చెప్పిన ప్రభుత్వం వారు ఇచ్చిన మాట కూడా నిలబెట్టుకోకుండా హామీ తప్పిందని అన్నారు. కనీసం యాజామన్యాలు ఫీజులు రాలేదని పేరుతో రీయంబర్స్ మెంట్స్, స్కాలర్ షిప్స్ ఫీజులు విద్యార్థుల నుండి బలవంతంగా వసూళ్లు చేస్తున్నారని పేద ఎస్.సి.,ఎస్టీ, వెనుకబడిన, మైనార్టీ వర్గాలు విద్యార్థుల లక్షలాది రూపాయలు చెల్లించాలని తీవ్ర ఒత్తిడి చేస్తున్నారని, ప్రభుత్వం విద్యార్థులకు భరోసా ఇచ్చేలా ఫీజుల చెల్లింపుకోసం గ్యారెంటీ ఇచ్చి జీ.వో. ఇచ్చి విద్యార్థులు భవిష్యత్ నష్టపోకుండా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. బెస్ట్ అవైలబుల్ స్కీం బకాయిలు, డైట్, కాస్మోటిక్ ఛార్జీలు బకాయిలు, ఫీజులు బకాయిలు, ఇలా తీవ్ర ఇబ్బందులు పడుతున్న రేవంత్ రెడ్డి స్పందించడం లేదని అన్నారు. తక్షణమే ముఖ్యమంత్రి విద్యారంగం సమస్యలు పై రివ్యూ చేసి నిధులు ఇచ్చి అభివృద్ధి చేయాలని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం నిధులు విడుదల చేయకుంటే ప్రభుత్వం నికి విద్యార్థి లోకం తగిన గుణం చెపుతారని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో నాయకులు రాహుల్, శివమణి, వినయ్, శ్రీజయ్, శ్రీరామ్, కార్తిక్, చంటి,బన్నీ,ఐనాన్,ముజాఫ్,నిషన్,పాల్గొన్నారు.

## రత్నాపూర్ లో పౌరహక్కుల దినోత్సవం

**సూర్య, సెంటినరీ కాలనీ**

రామగిరి మండలం రత్నాపూర్ గ్రామంలో గురువారం పౌర హక్కుల దినోత్సవం జరిగింది. స్థానిక అంబేద్కర్ భవన్ లో రామగిరి తహసీల్దార్ పర్నంది సుమన్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం నిర్వహించారు. పౌరుల హక్కులకు ఎవరైనా భంగం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని రామగిరి ఆర్.ఐ కే.మహేష్, హెడ్ కానిస్టేబుల్ బొట్ల షేరాలు అన్నారు. దళితుల పట్ల వివక్ష చూపవద్దని హెచ్చరించారు. కుల వివేక్షత పాటిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. ప్రభుత్వం, ప్రజలు స్వేచ్ఛగా జీవించే హక్కును కల్పించిందన్నారు. ఈ కార్యక్రమంలో జీపీఓ వెంకటేశ్వర్లు, ఏఎన్ఎం మన్నాల నాగరాణి, ఆశావర్కర్లు మేడ స్వరూప, గడ్డం సునీత, పంజా శాంత, బోగే సతీష్, కొండు అంజన్న, బోగే ప్రకాష్, మన్నాల సతీష్, ఒరేమ్ అనిల్, బెజ్జాల ఓం ప్రకాష్, బెజ్జాల అనిల్, కండె గట్టయ్య, బెజ్జాల రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.



# అర్బన్ బ్యాంకును లాభాల బాట పట్టించా

## - మాజీ ఛైర్మన్, డైరెక్టర్ అభ్యర్థి కర్ర రాజశేఖర్

**సూర్య కరీంనగర్**

అర్బన్ బ్యాంకును లాభాల బాటాపట్టించాను అని ఆ బ్యాంకు మాజీ ఛైర్మన్, డైరెక్టర్ అభ్యర్థి కర్ర రాజశేఖర్ అన్నారు. నష్టాల్లో ఉన్న బ్యాంకును వందల కోట్ల టర్నోవర్‌కు చేర్చానని, చేసిన పను లే గెలిపిస్తాయని వివరించారు. గురువారం కరీం నగర్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. కొందరు ఓటమి భయంతో తనపై ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. ఈసారి ఓటర్లు మళ్లీ అవకాశం ఇస్తే బ్యాంకును రాష్ట్రంలోనే ఆద ర్శంగా నిలుపుతాయనన్నారు. తన ప్యానెల్‌ను గెలిపించాలని కోరారు. సమావేశంలో డైరెక్టర్ అభ్యర్థులు ఎడబోయిన



శ్రీనివాస్‌రెడ్డి, తాటికొండ భాస్కర్, తాడ వీరారెడ్డి, దేశ వేదాద్రి, బండి ప్రశాంత్‌దీపక్, బాశెట్టి కిషన్, బొమ్మరాతి సాయికృష్ణ, యం.డి.షమీయొద్దీన్, ముద్దసాని క్రాంతి, వరాల జ్యోతి, సరిళ్ల రతన్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

# కొనుగోలు వేగవంతం చేయాలి...

## - మ్యాచురల్ చూడకుండానే ధాన్యం కొనుగోలు చేయాలి.. - బిజెపి మండల ప్రధాన కార్యదర్శి పిట్ల నాగరాజు

**సూర్య వీర్నపల్లి**

వీర్నపల్లి మండలంలోని బుధవారం అకాల వర్షంతో ధాన్యం తడిసి ముద్దయింది ఐకెపి వద్ద కొనుగోలు కేంద్రంను నేలకు ఒరిగిన పంట పొలాలను సందర్శించి పరిశీలించారు .బాధిత రైతులను కలిసి వారితో మాట్లాడి పరిస్థితి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా బిజెపి మండల ప్రధాన కార్యదర్శి పిట్ల నాగరాజు మాట్లాడుతూ.. పది రోజుల క్రితం వడ్లు కొనుగోలు కేంద్రాలు ఈ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసినప్పటికీ ఇప్పటివరకు నిన్నటి రోజున కురిసిన అకాల వర్షం కారణంగా వరి ధాన్యం కుప్పలు పూర్తిగా తడిసినందున వాతావరణం కూడా రైతులకు అనుకూలంగా లేదు కాబట్టి మ్యాచర్ కండిషన్ లేకుండా కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలని రైతులకు నష్టం కాకుండా చూడాలని



అదేవిధంగా కలెక్టర్ బాధ్యత తీసుకోవాలి రైస్ మిల్లర్లతోటి మాట్లాడాలి మాచర్ను పట్టించుకోకుండా రైతులందరికీ న్యాయం చేసే విధంగా తొందరగా కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలి ఇక్కడ పారాబైల్డ్ రైస్ కనుక తప్పకుండా రైతులందరికీ న్యాయం చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం గత రెండు సంవత్సరాలుగా రైతులకు క్వింటాలకు 500 బోనస్ ఇస్తాను ఇవ్వలేదు, రైతులకు పాలిథిన్ కవర్లు అందించాలని నేలకొరిగిన పంటలను రాష్ట్ర ప్రభుత్వం సర్వే చేయించి నష్టపోయిన రైతులకు పరిహారం అందించాలని రైతులను విస్మరించకూడదని రైతుల పక్షాన కోరుతున్నాం అదేవిధంగా ఈ లారీల సమస్యను కూడా ఎవరైతే టెండర్ చేశారో వాళ్లు పంపితే గాని లారీలు వచ్చే పరిస్థితి లేదు దానివల్ల కూడా రైతులకు ఆలస్యం అవుతుంది.కనుక రైతులందరికీ న్యాయం చేసే విధంగా ఈ మాచర్ను ఒకటి రైస్ మిల్లర్ల మీద ఒత్తిడి చేసి తొందరగా కొనుగోలు చేయాలని భారతీయ జనతా పార్టీ తరఫున డిమాండ్ చేస్తున్నాం అని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు మాడుగుల లింబాద్రి, బూత్ అధ్యక్షులు బోడ వెంకటేష్ ,తౌటు రాజు, మహేందర్ ,మామిళ్ళ మోహన్ ,రంజిత్ ,తౌటు గోవర్ధన్ , బిజెపి సీనియర్ నాయకులు కార్యకర్తలు రైతులు పాల్గొన్నారు.

# భారీ వర్షం.... నిండా మునిగిన కౌలు రైతులు

**సూర్య, హుజురాబాద్:(25,26,27)**

కుటుంబ పోషణకై ఇతరుల పొలాన్ని కౌలుకు తీసుకొని వ్యవసాయం చేసిన కౌలు రైతులను భారీ వర్షం నిండా ముంచింది. బుధవారం ఉదయం నుండి రాత్రి వరకు మొ%శీ%థా తుఫాన్ కారణంగా కురిసిన అతి భారీ వర్షం వల్ల హుజురాబాద్ పట్టణంలోని గుండ్ల చెరువు, మోడల్ చెరువు వరద నీటితో పొంగి పొర్లాయి. హుజురాబాద్ పట్టణంలో బుధవారం 24.5 సెంటీమీటర్ల వర్షం కురవడంతో చిలక వాగు ఉధృతంగా పొంగి ప్రవహించడంతో రంగనాయకుల గుట్ట సమీపంలో ఉన్న పలువురు కౌలు రైతుల పొలాలు నీటితో నిండిపోయాయి. మరో రెండు రోజులైతే వరి కోతలు చేసి తాము కౌలుకు తీసుకున్న దానికి ఫలితం ఉండేదని, రోజంతా కురిసిన వర్షంతో తాము మూడు నెలల పాటు పడిన కష్టం పొలం నీటితో నిండడంతో ఆశలు నిరాశలయ్యాయని అన్నారు. రైతులు పంట నష్టపోతే ప్రభుత్వం నుండి ఏదో రకంగా నష్టపరిహారం లభిస్తుంది కానీ కౌలు రైతులకు నష్టం జరిగితే వారికి ఎలాంటి నష్టపరిహారం ప్రభుత్వం ఇవ్వడం లేదు. దీంతో తాము ఆరుగాలం కష్టపడి పెట్టిన పెట్టుబడి అంతా నీటిలో కొట్టుకుపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు.



### ప్రభుత్వం ఆదుకోవాలి..

**- కౌలు రైతు శ్రీనివాస్...**

సెంటు భూమి లేకపోవడంతో జీవనోపాధి కోసం 4 ఎకరాలు కౌలుకు తీసుకొని వ్యవసాయం చేశానని, మొ%శీ%థా తుఫాన్ వల్ల తన పొలం పూర్తిగా నీటిలో మునిగిపోయిందని హుజురాబాద్ కు చెందిన కౌలు రైతు తొర్రి శ్రీనివాస్ అన్నారు. తుఫాన్ తో నష్టపోయిన తమను ప్రభుత్వం ఆదుకోవాలని అన్నారు.



## బార్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడుగా శ్రీనివాస్

**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్ బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఎర్రోళ్ల రమేష్ ఆధ్వర్యంలో గురువారం అత్యవసర సమావేశం నిర్వహించి నూతన అధ్యక్షులుగా నూతల శ్రీనివాస్ ను ఎంపిక చేశారు. కాగా అత్యవసర సమావేశంలో పలువురు న్యాయవాదులు మాట్లాడుతూ... అధ్యక్షుడు అరుణ్ కుమార్ న్యాయవాదుల సంక్షేమాన్ని విస్మరించి, ఒట్టెద్దు పోకడలు పోతుండడంతో ఆయన స్థానంలో ఉపాధ్యక్షులుగా ఉన్న నూతల శ్రీనివాస్ ను నూతన అధ్యక్షులుగా ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు అందె వెంకటేశ్వర రావు, బండి కళాధర్,



కడార్ల సాంబమూర్తి, ఏబూసి లింగారెడ్డి, కనకం తిరుపతి, మొలుగు కొండయ్య, బత్తుల తిరుపతి, కేశబోయిన అశోక్, సదయ్య, శ్రీధర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## సమీక్ష నిర్వహించిన జిల్లా పరిషత్ సీఈఓ

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ మండల పరిషత్ కార్యాలయంలో గురువారం జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి కాకర్ల నరేందర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. పంచాయతీ కార్యదర్శులు, మండల పరిషత్ సిబ్బంది, ఉపాధి హామీ సిబ్బందిలతో ఇందిరమ్మ ఇండ్లు, పారిశుధ్యం, ఉపాధి హామీ పనులు, ఇతర విషయాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. పనులపై నిర్లక్ష్యం వహించవద్దని సూచించారు. ఈ సమా వేశంలో నూతన ఎంపీడీవో సాధినేని ప్రియాంక, గత ఎంపీడీవో గంగాల లలిత, ఎంపీవో మారుతి, సీనియర్ సహాయకులు వంశీకృష్ణ, కార్యాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

## బిషప్ ఆమోసు కు మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ పరామర్శ

**సూర్య, చొప్పదండి**



జీసస్ మెర్సి ఫుల్ హెూమ్ మినిస్ట్రీస్ చొప్పదండి వ్యవస్థాపకులు బిషప్ ఆర్. ఆమోసు తల్లి రాయల అమృతమ్మ మృతి చెందగా చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ పలువురు బిఆరెస్ నాయకులతో కలిసి గురువారం సాయంత్రం భూపాలపట్నంలో పరామర్శించారు.ఈ సందర్భంగా అమృతమ్మ చిత్ర పటానికి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ ఆరెల్లి చంద్రశేఖర్ గౌడ్, మాచర్ల వినయ్ కుమార్, మాజీ వైస్ చైర్మన్ కొత్త గంగారెడ్డి,సిపెల్లి గంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఇంద్ర సేన ఆధ్వర్యంలో ప్రెస్ క్లబ్ ప్రింట్ మీడియా మాజీ అధ్యక్షుడు ఆగ సురేష్ జన్మదిన వేడుకలు..

**సూర్య మెట్‌పల్లి:-**



టీయూడబ్ల్యూజే(ఐజేయు) మెట్‌పల్లి ప్రెస్ క్లబ్ ప్రింట్ మీడియా మాజీ అధ్యక్షుడు ఆగ సురేష్ జన్మదిన వేడుకలు గురువారం ఇంద్ర సేన సభ్యులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సురేష్ తో కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంద్రసేన ఉపాధ్యక్షులు అమ్ముల పవణ్, పొట్ట రేవంత్, అసతి నాగరాజ్, నీరటి అభిషేక్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఎంపిడిఓకు గణ సన్మానం

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ మండలానికి నూతనంగా వచ్చిన బాధ్యతలు చేపట్టిన ఎంపిడిఓ సాధినేని ప్రియాంక ను కారోబార్లు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కమాన్ పూర్ మండల కారోబార్ల సంఘం మండల అధ్యక్షుడు బర్ల భూమయ్య, మంగ సంతోష్, రాచకొండ భీమరాజు, బూస సాకేత్, దుర్గం రాజు, సాగర్ల నరేష్ ,అగ్గిమల సతీష్ ,మేడ గోన శ్రీనివాస్ ,నల్లవెల్లి సత్యనారాయణ, ఓదెలు, మరాల రమేష్, ఇరుగురాల శంకరయ్య, మండల విజేందర్ రెడ్డి, అన్ని గ్రామ పంచాయతీల కారోబార్లు పాల్గొన్నారు.

## సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రం ప్రారంభించిన ఎమ్మెల్యే సత్యం

**సూర్య, చొప్పదండి**



చొప్పదండి మండలం రుక్మాపూర్ లో సీసీఐ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జిన్నింగ్ మిల్లులో పత్తి కొనుగోలు కేంద్రాన్ని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం గురువారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడు తూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రైతు సంక్షేమమే ధ్యేయం గా పని చేస్తుందన్నారు.పత్తి తేమ శాతం ఎక్కువగా కొనుగోలు చేసేందుకు సీసీఐ అధికారులతో ప్రభుత్వం కృషి చేస్తున్నదని తెలిపారు. అనంతరం చొప్పదండి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కళ్యాణలక్ష్మీ/షాది ముభరక్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి హాజరై 26,03,016 రూపాయిల విలువ చెక్కులను స్థానిక నాయకులతో కలిసి పంపిణీ చేశారు.ఈ కార్యక్రమం లో మార్కెట్ చైర్మన్ కొత్తూరి మహేష్,మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, తహసీల్దార్ నవీన్ కుమార్, నాయకులు,అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

# మొంథా తుఫాన్ ప్రభావంతో నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

## - సెస్ డైరెక్టర్ ఆకుల గంగారాం, మాజీ ఎంపీపీ గంగం స్వరూపరాణి

**సూర్య రుద్రంగి**

మొంథా తుఫాన్ ప్రభావంతో నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని, తడిచిన వరిధాన్యంను వెంటనే కొనుగోలు చేయాలని సెస్ డైరెక్టర్ ఆకుల గంగారాం, మాజీ ఎంపీపీ గంగం స్వరూపరాణి ప్రభుత్వాన్ని, అధికారులను డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు దయ్యాల కమలాకర్ ఆధ్వర్యంలో గురువారం రుద్రంగి మండల కేంద్రంలో కొనుగోలు కేంద్రాల్లో వర్షానికి తడిచిన ధాన్యంను, ఈదురు గాలుల వర్షానికి నేలకొరిగిన వరి పంటను సెస్ డైరెక్టర్ ఆకుల గంగారాం, మాజీ ఎంపీపీ గంగం స్వరూపరాణి, బీఆర్ఎస్ నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొంథా తుఫాన్ ప్రభావంతో మండలంలో రైతులు అనేక విధాలుగా నష్టపోయారన్నారు. కొనుగోలు



కేంద్రాల్లో మ్యాచర్ వచ్చిన ధాన్యం వర్షానికి తడిచిన పరిస్థితి ఏర్పడిందన్నారు. కాంగ్రెస్ పాలనలో రైతులకు సరైన సమయంలో యూరియా అందక దిగుబడి తగ్గిందని, దీనికి తోడు అకాల వర్షాలకు కొనుగోలు కేంద్రాల్లో ఆరబోసిన ధాన్యం తడిసి ముద్దయి రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. అధికారులు, నాయకులు కొనుగోళ్లు ప్రారంభించారే కాని ఇప్పటి వరకు ఒక్క గింజను కొనుగోలు చేయలేదన్నారు. గత ప్రభుత్వంలో వర్షాల నేపథ్యంలో రైతులు నష్టపోకుండా ప్రతి రైతుకు టార్పలిన్ కవర్లు అందించి కొనుగోళ్లు వేగవంతం చేయడం జరిగిందన్నారు. స్థానిక ఎమ్మెల్యే ప్రత్యేక చొరవ తీసుకొని అకాల వర్షాలకు తడిచిన, మొలకలు వచ్చిన, రంగు మారిన ధాన్యంను ఎలాంటి కోతలు లేకుండా వెంటనే కొనుగోలు చేసేలా చూడాలన్నారు. ఈదురు గాలుల వర్షానికి నేలకొరిగిన వరి పంటను అధికారులతో సర్వే నిర్వహించి రైతులకు నష్ట పరిహారం అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు గంగం మహేష్, మంచె రాజేశం, చెప్యాల గణేష్, బోయిని చంద్రయ్య, కాదాసు లక్ష్మణ్, కొడగంటి శ్యామ్, ఉప్పులూటి గణేష్, గెంటె ప్రశాంత్, ఆకుల గంగాధర్, దయ్యాల పెద్దులు, బాబా, రైతులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న మండల నాయకులు

**సూర్య, వీణవంక**



వీణవంక మండలం వల్బాపూర్ గ్రామానికి చెందిన పల్లెబోయిన లత - శ్రీనివాస్ దంపతుల కూతురు సుప్రియ - రాకేష్ యాదవ్ వివాహం తాజ్ గార్డెన్ అబాది జమ్మికుంట నందు గురువారం జరిగింది. వారి వివాహానికి గంగాడి తిరుపతి రెడ్డి, గెల్లు శ్రీనివాస్ యాదవ్, ప్రభాకర్, బావు రాకేష్ తదితరులు హాజరై నూతన వధువరులను ఆశీర్వదించారు.

## నేడు వీణవంకలో 2కె రన్

**సూర్య, వీణవంక**



పోలీస్ అమర వీరుల సంస్మరణ వారోత్సవాలను పురస్కరించుకొని నేడు వీణవంక మండలం కేంద్రం నుండి నర్సింగాపూర్ గ్రామం వరకు 2కె రన్ నిర్వహించబడునని ఎస్ఐ ఆవుల తిరుపతి గురువారం తెలిపారు. దీనికి మండలంలోని మండల స్థాయి అధికారులు, ప్రభుత్వ ఉద్యోగులు, మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, యువతి, యువకులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని కోరారు.

## అడ్రియాల గని కార్మికుడికి అస్వస్థత

**సూర్య, సెంటినరీ కాలనీ**



ఏపీఏ డివిజన్ అడ్రియాల లాంగ్ వాల్ ప్రాజెక్ట్ లో పనిచేసే కార్మికుడు తోట రవి గురువారం అస్వస్థతకు గురయ్యారు. 'పీ' షిఫ్టులో పనిచేస్తున్న సపోర్ట్ మెన్ తోట రవి 86 లెవెల్ వద్ద అస్వస్థతకు గురయ్యారు. తోటి కార్మికులు గమనించి అధికారులకు సమాచారం ఇచ్చి ఉపరితలంపైకి తరలించారు. అంబులెన్స్ లో సెంటినరీ కాలనీ డిస్పెన్సరీకి తరలించగా, ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం గోదావరిఖని సింగరేణి ఏరియా ఆసుపత్రికి తరలించారు.

## అశోక్ లీలాండ్ సంస్థ చే ఐ- అలర్ట్ డివైజ్ పై అవగాహనా కార్యక్రమము

**సూర్య, కరీంనగర్**



డా. బి.ఆర్. అంబేద్కర్ బస్ స్టేషన్ కరీంనగర్ ఆవరణలోని సమావేశ మందిరములో గురువారం కరీంనగర్ రీజనల్ మేనేజర్ బి. రాజు, డిప్యూటీ రీజనల్ మేనేజర్ (మెకానికల్) పి. మల్లేశం సమక్షములో అశోక్ లీలాండ్ సంస్థకు చెందిన సర్వీస్ ఇంజనీయర్లు సూర్యనారాయణ, శివగోపాల్ రెడ్డిలచే ఐ - అలర్ట్ డివైజ్ పై రీజియన్ పరిధిలోని అన్ని డిపోలకు చెందిన డిపో మేనేజర్లు, మెకానిక్ సూపర్వైజ ర్స్, సేఫ్టీ డ్రైవింగ్ ఇన్స్ట్రక్టర్స్, కేఎంపీఎల్ మెకానిక్ కు, రీజనల్ దయా గ్నోటిక్ టెక్నీషియన్స్ల అవగాహనా కార్యక్రమం నిర్వహించడంతో సంద ర్భంగా రీజనల్ మేనేజర్ మాట్లాడుతూ ఈ పరికరం అమర్చడం వల్ల డ్రైవర్లపై ఎల్లవేళలా పర్యవేక్షణ వుంటుందని దీని వల్ల బస్సు యొక్క డిఫెక్ట్ ఎప్పటికప్పుడు తెలుసుకునే వీలుంటుందని అన్నారు. ఈ పరికరం వల్ల కేఎంపీఎల్ పెరిగి డీజిల్ ఎక్కువగా ఆదా అయి సంస్థకు లాభం చేకూరు తుందని అన్నారు.ఈ డివైజ్ వల్ల బస్సు ఎంత స్పీడులో వెళ్లుచున్నది, ఎక్కడ వున్నది అనే సమాచారం తెలుసుకునే వీలుందని అన్నారు.అశోక్ లీలాండ్ సంస్థ సర్వీసు ఇంజనీయర్స్ అవగాహనా కార్యక్రమానికి హాజరై న అధికారులు, సూపర్ వైజర్లు, సేఫ్టీ డ్రైవింగ్ ఇన్స్ట్రక్టర్లు, కేఎంపీఎల్ మెకానిక్లకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పరికరమును వినియోగించే విధా నాన్ని వివరించ దం జరిగింది.

## శ్రీశైలం పుణ్యక్షేత్రం సందర్శన కు ప్రత్యేక బస్సు

**- ఆర్టీసీ డిపో మేనేజర్ నాగభూషణం**

**సూర్య-గోదావరిఖని**



శివుడికి అంకితం చేయబడిన పన్నెండు జ్యోతిర్లింగాలలో ఒకటైన ప్రసిద్ధ శ్రీశైలం పుణ్యక్షేత్రం సందర్శన నిమిత్తం నవంబర్ 6న గోదావరిఖని నుండి ప్రత్యేక సూపర్ లగ్జరీ బస్సు సర్వీసు ఏర్పాటు చేయడం జరిగిందని ఇక్కడి ఆర్టీసీ డిపో మేనేజర్ నాగభూషణం తెలిపారు. రాత్రి 8 గంటలకు గోదావరిఖని డిపో నుండి ఈ బస్సు ప్రారంభమవుతుందని, ఏడవ తారీఖు శ్రీశైలంలోని శ్రీమల్లికార్జున స్వామి జ్యోతిర్లింగ దర్శనం, శ్రీభ్రమరాంబికా దేవి శక్తిపీఠ దర్శనం, పాలధార, పంచదార, శిఖరం, పాతాళగంగ ముఖ్య ప్రాంతాల దర్శనం ఉంటుందని తెలిపారు. ఏడవ తారీకు సాయంత్రం శ్రీశైలం నుండి బయలుదేరి 8వ తారీఖు ఉదయం గోదావరిఖనికి ఆ బస్సు చేరుకుంటుందని చెప్పారు. గోదావరిఖని నుండి బయలుదేరేవారికి బస్సు చార్జి రూ.2,200, పెద్దపెల్లి నుండి రూ.2,100, కరీంనగర్ నుండి రూ.2,000 నిర్ణయించినట్లు డిపో మేనేజర్ తెలిపారు. ఈ సదవకాశాన్ని భక్తులు సంపూర్ణంగా వినియోగించుకోవాలని కోరారు.

## రుద్రంగి పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన ఏఎస్పీ

**సూర్య రుద్రంగి**



ప్రజలకు అందుబాటులో ఉంటూ సత్వర న్యాయం జరిగేలా చూడాలని ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి పోలీసులకు సూచించారు. గురువారం రుద్రంగి మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ను ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి సందర్శించారు. అనంతరం పోలీస్ స్టేషన్ పరిసరాలు, సిబ్బంది పని తీరు, స్టేషన్లో నమోదు అవుతున్న కేసుల వివరాలు, పెండింగ్ కేసుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా విలేజ్ పోలీస్ అధికారులు తరుచు గ్రామాలు పర్యటిస్తూ ప్రజలతో మమేకం అవుతూ ప్రజలకు సైబర్ నేరాలు, ట్రాఫిక్ నియమాలు, బెట్టింగ్ యాప్స్ వంటి అంశాలపై అవగాహన కల్పించాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతీ రోజు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించాలని, పాత నేరస్తుల కదలికలపై నిఘా పెడుతూ పెట్రోలింగ్ ముమ్మరం చేయాలని, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించకుండా చర్యలు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సీఐ వెంకటేశ్వర్లు, ఎస్ఐ శ్రీనివాస్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## జీఎం ఆర్ అండ్ డి కి ఘన సన్మానం

**సూర్య, సెంటినరీ కాలనీ**



ఆర్జీ-3 డివిజన్ ఓసీపీ-2 ప్రాజెక్ట్ ఆఫీసర్ గా విధులు నిర్వహిస్తున్న చిట్టా వెంకటరమణ శర్మకు జీఎం (ఆర్&డీ) గా పదోన్నతి లభించింది. ఈ మేరకు గురువారం అడ్రియాల ప్రాజెక్ట్ ఆఫీసర్ కోడేం జనార్ధన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఆయనకు పదోన్నతి లభించినందుకు హార్థిక శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ ఆఫీసర్ కోడెం జనార్ధన్, సేఫ్టీ ఆఫీసర్ కటకం కమలాకర్, వెంటిలేషన్ ఆఫీసర్ సంపత్, స్ట్రాట మానిటరింగ్ ఆఫీసర్ కె.అనిల్, తదితరులు పాల్గొన్నారు.

## వీర్నపల్లి రేపు పోలీస్ ఆధ్వర్యంలో 2కె రన్

**సూర్య వీర్నపల్లి**



వీర్నపల్లి మండల కేంద్రంలో రేపు పోలీస్ ఆధ్వర్యంలో 2కె రన్ నిర్వహిస్తున్నట్లు ఎస్సై వేముల లక్ష్మణ్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రేపు ఉదయం ఏడు గంటలకు వీర్నపల్లి బస్టాండ్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులు యువతీ యువకులు వాకర్స్ క్రీడాకారులు పెద్ద ఎత్తున పాల్గొని రేపు 2కె రన్ విజయవంతం చేయాలని అన్నారు.

## పంట పొలాలను పరిశీలించిన మండల వ్యవసాయాధికారి

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ మండలం లో నష్టపోయిన పంట పొలాలను గురువారం మండల వ్యవసాయా ధికారి గిరి రామకృష్ణ పరిశీలించారు. గత రెండు రోజులుగా కురిసిన భారీ వర్షాలకు వరి పొలాలు నష్టపోయామని రైతులు ఫిర్యాదు చేయగా ఆయన పరిశీలించారు. రైతులకు పలు సూచనలు చేశారు.

## రైతులకు సమస్యలు తలెత్తకుండా తగిన చర్యలు తీసుకోవాలి

**- కల్లాలను పరిశీలించిన జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బిఎస్ లత**

**సూర్య,రాయికల్**



జిల్లాలో గత రెండు రోజులుగా కురుస్తున్న అకాల వర్షానికి ధాన్యం తడవకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవిన్యూ) బిఎస్ లత తెలిపారు. రాయికల్ మండలం లోని అల్లీపూర్, సింగారావుపేట లో గల ప్యాక్స్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను అదనపు కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలకు తీసుకొచ్చిన వరి ధాన్యాన్ని అకాల వర్షాలతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆమె తెలిపారు.రైతులకు సమస్యలు తలెత్తకుండా కొనుగోలు కేంద్రం నిర్వాహకులు అన్ని రకాల చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.అలాగే తేమ శాతం పరిశీలించిన తర్వాతే వరి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని అదనపు కలెక్టర్ కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు సూచించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్ కన్నం హరిణి,డిఎం సివిల్ సప్లై జితేంద్ర ప్రసాదం,రెవెన్యూ,పాక్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మల్కాపూర్ లక్ష్మీ హోమ్స్లో నీట మునిగిన ఇళ్లను పరిశీలించిన సుడా చైర్మన్

**సూర్య కరీంనగర్**



కరీంనగర్ మల్కాపూర్లోని లక్ష్మీ హోమ్స్ కాలనీలో వర్షపు నీటితో ఇళ్లు మునిగిన పరిస్థితిని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కాలనీవాసులతో మాట్లాడిన ఆయన, తాత్కాలికంగా నీటిని బయటకు పంపించేందుకు తక్షణ చర్యలు చేపట్టామని, సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించేందుకు సమగ్ర ప్రణాళిక సిద్ధం చేస్తున్నామని తెలిపారు.వర్షాల సమయంలో మలిన జలాలు, వర్షపు నీరు కలిసి ఇళ్లలోకి చేరే పరిస్థితి రాకుండా డ్రైనేజీ వ్యవస్థను సవరించేందుకు సుడా ఆధ్వర్యంలో చర్యలు తీసుకుంటామని చెప్పారు. ప్రజల సమస్యలను క్షణక్షణం పర్యవేక్షిస్తూ అవసరమైన మౌలిక సదుపాయాలను మెరుగుపరుస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సుడా అధికారులు, స్థానిక నాయకులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

## చైల్డ్ హెల్ప్ లైన్ 1098 గురించి అవగాహన సదస్సు

**సూర్య కరీంనగర్**



బ్యాంకు కాలనీలో గల దీన్ దయాల్ ఉపాధ్యాయ గ్రామీణ కౌసల్య యోజన (DDU-GKY) పథకం ద్వారా వోక్సీ టెక్నాలజీ ప్రైవేట్ లిమిటెడ్ వారి స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ సెంటర్లో శిక్షణ పొందుతున్న యువతకు మహిళా శిశు సంక్షేమ శాఖ లోని చైల్డ్ హెల్ప్ లైన్ 1098 విభాగం వారు గురువారం అవగాహన సదస్సు ఏర్పాటు చేసి, చైల్డ్ హెల్ప్ లైన్ 1098 నెంబర్ యొక్క సేవల గురించి, వివిధంగా ఉపయోగించుకోవాలో, బాల్య వివాహాల గురించి, బాలల పై జరుగుతున్న ఆగాయిత్యాల గురించి 1098 కి ధైర్యంగా ఫోన్ చేసి తెలుపాలనీ చైల్డ్ హెల్ప్ లైన్ 1098 సుందరగిరి సాయికిరణ్ గౌడ్, ప్రియాంక తెలిపారు.ఈ కార్యక్రమంలో సెంటర్ మేనేజర్ మమత, శిక్షకులు జక్కుల రాజు, స్పందన, శ్రీనివాస్,యువత విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# విజిలెన్స్ నిత్య జీవితంలో భాగంగా కావాలి

- ప్రతి అంశాన్ని మానవీయ కోణంలో చూడాలి - శతాబ్దాలుగా నీతి, నిజాయతీల ఆవశ్యకత భారతీయ ఆత్మలో మమేకమై ఉంది

- సాంకేతికత వినియోగంతో పారదర్శకత, సులభతర సేవలు

- దోషులను పట్టుకోవడమే కాదు౦ తప్పులను ముందుగానే నివారించడమే నిజమైన విజిలెన్స్

- సింగరేణి లో విజిలెన్స్ అవగాహన వారోత్సవాల్లో విజిలెన్స్ డీజీ శిఖా గోయల్

**సూర్య, సెంటినరీ కాలనీ 01 :**

ప్రతి వ్యక్తి కేవలం వృత్తి జీవితంలోనే కాకుండా నిత్య జీవితంలోనూ నీతి, నిజాయితీల అత్యున్నత ప్రమాణాలను పాటించినప్పుడే అన్ని వ్యవస్థలు సక్రమంగా పని చేయడమే కాకుండా ప్రజలకు పారదర్శక సేవలు అందించడం సాధ్యమవుతుందని రాష్ట్ర విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ జనరల్, ఎక్స్ అఫీషియో ప్రిన్సిపల్ సెక్రటరీ శిఖా గోయల్ పేర్కొన్నారు. భారతీయ ఇతిహాసాల తో పాటు శతాబ్దాలుగా వస్తున్న వారసత్వ విలువల్లోనూ సత్య, ధర్మ మార్గంలో వెళ్లాల్సిన ఆవశ్యకతను ప్రబోధించిన విషయాన్ని ఆమె గుర్తు చేశారు. విజిలెన్స్ అవగాహన వారోత్సవాల సందర్భంగా హైదరాబాద్ సింగరేణి భవన్ లో నిర్వహించిన కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగించారు. విజిలెన్స్ వారోత్సవాలను కేవలం వారం రోజులకు పరిమితం చేయకుండా అన్ని రోజులు కూడా నిబద్ధతతో పని చేయాలన్నారు. నీతి, నిజాయతీ, పారదర్శకత పాటించడం వల్ల కష్టాలు మాత్రమే మిగులుతాయని, పనులు పూర్తి కావన్న అపనమ్మకాన్ని దూరం చేసుకోవాలన్నారు. ప్రతి ఒక్కరూ ప్రతి అంశాన్ని మానవీయ కోణంతో చూడాలన్నారు. నిజాయతీతో పనిచేయడం ద్వారా ఢిల్లీ మెట్రో రైలును సకాలంలో, తక్కువ ఖర్చుతో పూర్తి చేయగలమని శ్రీధరన్ నిరూపించారని, సహకార రంగంలో పారదర్శకతను పాటించడం ద్వారా అమూల్ ద్వారా క్షీర విప్లవాన్ని సృష్టించిన కురియన్లు కూడా నైతిక విలువలకు గొప్ప నిదర్శనమని పేర్కొన్నారు. ఇలా ఎందరో వ్యక్తులు నిజాయతీతో సేవలు అందించి ప్రజల మన్ననలు అందుకున్నారని తెలిపారు. అదే సమయంలో నిజాయతీగా ఉంటూ పనులు చేయకపోవడం కూడా నేరమే అన్నారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుంటూ పౌరులకు పారదర్శక సేవలు అందించడం ద్వారా అవినీతిని కట్టడి చేయడానికి ఆస్కారం ఉంటుందన్నారు. విజిలెన్స్ అంటే ప్రతీ ఒక్కరినీ నేరస్థులుగా చూడటం, నేరస్థులను పట్టుకోవడం కాదని, నేరం జరగకుండా, ఎవరూ నేరం చేయడానికి సిద్ధపడకుండా పకడ్బందీ వ్యవస్థను ఏర్పాటు చేయడమే విజిలెన్స్ ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. నిజాయతీగా పనిచేసిన వారి గొప్పతనం గురించి సమాజం ఎప్పుడూ గుర్తుంచుకుంటుందని, ఆత్మ సంతృప్తి కోసం అంతరాత్మను వంచించుకోకుండా పని చేయాలని పిలుపునిచ్చారు. దేశానికి వెలుగులు పంచుతున్న సింగరేణి ఉద్యోగులను ఉద్దేశించే అవకాశం కల్పించడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమానికి సీఎండీ నూనావత్ బలరాం నాయక్ అధ్యక్షోపన్యాసం చేస్తూ.. సింగరేణి 136 ఏళ్ల ప్రస్తానంలో సాధించిన విజయాలను, సింగరేణి ఆధ్వర్యంలో రానున్న రోజుల్లో చేపడుతున్న విస్తరణ ప్రణాళికలను, సింగరేణిలో మహిళా సాధికారత కోసం చేపట్టిన చర్యలను వివరించారు. అనంతరం శిఖా గోయల్ ను ఘనంగా సన్మానించారు. సంస్థ డైరెక్టర్లు ఎల్.వి.సూర్యనారాయణ(ఆపరేషన్స్), కొప్పుల వెంకటేశ్వర్లు(పి అండ్ పి), గౌతమ్ పోట్రు(పా), మొకాళ్ళ తిరుమల రావు(ఈ అండ్ఏం), ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కోల్ మూవ్ మెంట్, చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ బదావత్ వెంకన్న జాదవ్, జిఎం(కో-ఆర్డినేషన్) టి.శ్రీనివాస్, అన్ని ఏరియాల జీఎంలు, కార్పోరేట్ జీఎంలు, వివిధ విభాగాల అధిపతులు, అధికారులు పాల్గొన్నారు.

# అర్బన్ బ్యాంకును సమూలంగా ప్రక్షాళన చేస్తాం

## మంచి మెజార్టీతో మా ప్యానల్ ఘనవిజయం సాధిస్తుంది - వెలిచాల రాజేందర్ రావు

**సూర్య, కరీంనగర్**



గత పాలకవర్గాల వైఫల్యంతో అర్బన్ బ్యాంకు అధ్వాన స్థితికి చేరుకుందని, దాన్ని సమూలంగా ప్రక్షాళన చేసి ఆధునీకరించేందుకు కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు హామీ ఇచ్చారు.గురువారం కరీంనగర్ మైత్రి హోటల్లో అర్బన్ బ్యాంక్ నిర్మల భరోసా ప్యానల్ అభ్యర్థులతో కలిసి ప్రెస్ మీట్ నిర్వహించి ఆయన మాట్లాడుతూ అర్బన్ బ్యాంకును రాజకీయ జోక్యం లేకుండా పారదర్శకంగా నడిపిస్తామని, స్మార్ట్ బ్యాంకుగా తీర్చిదిద్దుతామని తెలిపారు.మేనిఫెస్టోలో ఐదు గ్యారంటీలు ప్రకటించారు. పారదర్శక పాలన, డిజిటల్ సేవలు, అవినీతి రహిత వ్యవస్థ, కొత్త బ్రాంచుల ఏర్పాటు, డిపాజిట్ల పెంపు.హుస్నాబాద్, హుజురాబాద్, జమ్మికుంట, చొప్పదండి, కరీంనగర్, జగిత్యాలలో కొత్త బ్రాంచులను ప్రారంభించి మూడు సంవత్సరాల్లో డిపాజిట్లు ?72 కోట్ల నుంచి ?200 కోట్లకు, అడ్వాన్సులు ?58 కోట్ల నుంచి ?150 కోట్లకు పెంచుతామని రాజేందర్ రావు తెలిపారు.లారీ అసోసియేషన్, ఆటోనగర్ అసోసియేషన్, హమాలీ సంఘం, పద్మశాలి సంఘం, కాపు, రెడ్డి, గౌడ, విశ్వబ్రాహ్మణ, ఐఎంఏ డాక్టర్స్ అసోసియేషన్, బార్ అసోసియేషన్తో పాటు దాదాపు 20కి పైగా సంఘాలు స్వచ్ఛందంగా మద్దతు ప్రకటించాయని చెప్పారు.మంత్రులు పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వరరావు, విప్ ఆది శ్రీనివాస్, ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ఆశీస్సులతో ముందుకు సాగుతున్నామని తెలిపారు.మూల వెంకట రవీందర్ రెడ్డి, ఇ. లక్ష్మణ్ రాజు, అనురాసు కుమార్, వజీర్ అహ్మద్, ఉయ్యాల ఆనందం, చిందం శ్రీనివాస్, నార్ల శ్రీనివాస్, మన్నె అనంత రాజు, మునిఫల్లి ఫణిత, దామెర శ్రీలత రెడ్డిలను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మల్లికార్జున రాజేందర్, ఆకుల నరసన్న, పంజాల స్వామి గౌడ్, అనంతుల రమేష్, బట్టు వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. అర్బన్ బ్యాంకు మెంబర్లు మార్పు కోసం నిర్మల భరోసా ప్యానల్కు ఓటు వేసి గెలిపించాలని వెలిచాల రాజేందర్ రావు విజ్ఞప్తి చేశారు.

# మేడిపల్లి శివారులో ఎకరాకు రూ.25 లక్షల నష్టపరిహారం

- పట్టాదారుల సమ్మతి పత్రంపై సంతకం చేస్తే త్వరితగతిన నష్టపరిహారం - కలెక్టర్ ఆదేశాలతో ప్రకటించిన ఆర్డీఓ సురేష్, తహసీల్దార్ సుమన్

**సూర్య, సెంటినరీ కాలనీ**



పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం లోని రత్నాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని మేడిపల్లి(రామగిరి ఖిల్లా) గ్రామ శివారులో ఎకరం భూమికి రూ.25 లక్షల నష్టపరిహారం చెల్లించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష నిర్ణయించారు. ఈ మేరకు మంథని ఆర్డీవో కాసబోయిన సురేష్, రామగిరి తహసీల్దార్ పర్నంది సుమన్ వెల్లడించారు. ఈ ప్రాంతంలో 210.27 ఎకరాల భూమిని ప్రజాప్రయోజన నియమిత్తం ఎస్టాబ్లిష్మెంట్ ఆఫ్ ఇండస్ట్రియల్ పార్క్/ఎంఎస్ఎంఈ పార్క్ భూసేకరణ చేయుటకై ప్రతిపాదించబడినది. ఇట్టి భూముల నష్టపరిహారం చెల్లింపులకు సంబంధించి ధర నిర్ణయించుటకు భూసేకరణ పునరుపాది, పునరావాస కల్పనలకు పారదర్శకత,హేతుబద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు (తెలంగాణ సవరణ) చట్టం 2016 ( 21/2017) సవరించబడినది. కేంద్ర భూసేకరణ చట్టం-2013 (చట్టం నెం. 30/2013), జీవో ఏంఎస్ -20, రెవెన్యూ(జెఏ, ఎల్ఏ) డిపార్ట్మెంట్ తేది 30-06-2017 , సంప్రదింపుల కమిటీ %�d% పెద్దపల్లి కలెక్టర్ అధ్యక్షతన జరిగిన జిల్లా స్థాయి సంప్రదింపుల కమిటీ సిఫారసుల క్రమము ప్రతిపాదిత భూముల పరిహారాన్ని ఎకరానికి రూ.25,00,000/- (రూపాయలు ఇరవై ఐదు లక్షలు మాత్రమే) గా ఏకమొత్తం ప్యాకేజీగా చెల్లించుటకు ఆమోదించడం జరిగింది. కావున సంబంధిత భూ-యజమానులు ఇట్టి పరిహారం పొందుటకై వ్యక్తిగతముగా ఆధారముల యుక్తముగా రామగిరి తహశీల్దార్ కార్యాలయం పని వేళలో హాజరై, సమ్మతి పత్రముల యందు సంతకాలు చేసిన యెడల వారికి చట్ట ప్రకారం అతి త్వరితముగా నష్టపరిహారం చెల్లించబడునని తెలిపారు.

# గీతా కార్మికునికి గాయాలు

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండలం మీర్జంపేట్ గ్రామానికి చెందిన గౌడ కులస్తులైన దేశిని రాజు గౌడ్ కులవృత్తిలో భాగంగా తాడిచెట్టు ఎక్కబోయే క్రమంలో ప్రమాదవశాత్తు తాడిచెట్టు పై నుండి పడిపోవడంతో గాయాలయ్యాయి.రాజు గౌడ్ ను తోటి గీతా కార్మికులు హుటాహుటిన శ్రీరాంపూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించే మార్గంలో మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ పరామర్శించి, ప్రభుత్వ వైద్యుడు తో మాట్లాడి ప్రథమ చికిత్స అందించి, తక్షణమే మెరుగైన వైద్యం కోసం పెద్దపెల్లి , కరీంనగర్ కు గాని తరలించాలని కోరారు. సారయ్య గౌడ్ వెంట గాజనవేన సదయ్య, మార్కెట్ వైస్ చైర్మన్ సబ్బని రాజమల్లు, తదితరులు ఉన్నారు.

## అయ్యప్ప స్వామి శిఖరం కలశం కోసం లక్ష 18 వేల విరాళం

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న అయ్యప్ప స్వామి దేవాలయ నిర్మాణంలో భాగంగా శిఖరము కలశం కోసం శ్రీమతి కుమ్మరి కుంట అరుణ- మహేష్, కుమ్మరి కుంట సౌమ్య- తరుణ్ లు ఒక లక్ష 18 వేల 116 రూపాయలను విరాళంగా అందజేశారు. ఆలయ నిర్మాణం కోసం తమ వంతు ఆర్థిక సహాయంగా శిఖరం కలశం కోసం ఆర్థిక సహాయం అందించిన కుమ్మరి కుంట కుటుంబ సభ్యులను హరిహరపుత్ర అయ్యప్ప స్వామి కరుణ కటాక్షాలు శుభాశీస్సులు ఎల్లవేళలా ఉండాలని అయ్యప్ప స్వామి సేవా సంఘం సభ్యులు మనస్ఫూర్తిగా కోరారు. ఈ సందర్భంగా దాతలను శాలువాలతో సత్కరించారు.




## ఫ్రెండ్స్ కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రెస్ క్లబ్ ప్రింట్ మీడియా మాజీ అధ్యక్షుడు ఆగ సురేష్ జన్మదిన వేడుకలు..

**సూర్య మెట్పల్లి:-**

టీయూడబ్ల్యూజే(ఐజేయు) మెట్పల్లి ప్రెస్ క్లబ్ ప్రింట్ మీడియా మాజీ అధ్యక్షుడు ఆగ సురేష్ జన్మదిన వేడుకలు గురువారం ఫ్రెండ్స్ కల్చరల్ అసోసియేషన్ సభ్యులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ద్యావనపెల్లి గణేష్ హాజరై సురేష్ తో కేక్ కట్ చేయించి శాలువతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు. ఫ్రెండ్స్ కల్చరల్ అసోసియేషన్ అధ్యక్షుడు బిట్లుకు కార్తీక్, పారిపెల్లి రాజు, కమటం భరత్, వాల్గోట్ నరేష్, కట్ట లక్ష్మణ్, గడ్డం మల్లేష్, కోట రాజేందర్, ఆర్మూర్ శివ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ, అమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రెస్ క్లబ్ మాజీ అధ్యక్షుడి జన్మదిన వేడుకలు..

**సూర్య మెట్పల్లి:-**



టీయూడబ్ల్యూజే(ఐజేయు) మెట్పల్లి ప్రెస్ క్లబ్ ప్రింట్ మీడియా మాజీ అధ్యక్షుడు ఆగ సురేష్ జన్మదిన వేడుకలు గురువారం ప్రెస్ క్లబ్ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ మాజీ అధ్యక్షుడు మహ్మద్ ఖుతూబోద్దీన్ పాషా, అమ్మ చారిటబుల్ ట్రస్ట్ పౌండర్ %d% చైర్మన్ పుల్ల శ్రీనివాస్ గౌడ్ ల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సురేష్ తో కేక్ కట్ చేయించి. ఘనంగా సన్మానించారు.

## ప్రెస్ క్లబ్ సభ్యులను సన్మానించిన పాషా..

**సూర్య మెట్పల్లి:**



టీయూడబ్ల్యూజే(ఐజేయు) మెట్పల్లి ప్రెస్ క్లబ్ ప్రింట్ మీడియా ఉపాధ్యక్షుడు, జంగం విజయ్, ఈసీ మెంబర్ పోనగాని మహేందర్, మాజీ అధ్యక్షుడు ఆగ సురేష్ ల పుట్టిన రోజు, మహ్మద్ అఫ్రోజ్ ఇటీవల ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ పట్టణ మాజీ అధ్యక్షుడు మహ్మద్ ఖుతూబోద్దీన్ పాషా ప్రెస్ క్లబ్ కార్యాలయంలో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

# సమాజ హితంలో... పోలీసుల పాత్ర ఎనలేనిది

## - పోలీసుల రక్తదాన శిబిరానికి భారీ స్పందన

**సూర్య, హుజురాబాద్**

సమాజం కోసం రోజులో 24 గంటలు శ్రమించే ఉద్యోగుల్లో పోలీసులు కూడా ఒకరిని, సమాజ హితం కోసం పోలీసులు చేస్తున్న పాత్ర ఎనలేనిదని హుజురాబాద్ ఏసిపి వాసంశెట్టి మాధవి అన్నారు. గురువారం పోలీసులు అమరవీరుల వారోత్సవాన్ని పురస్కరించుకొని హుజురాబాద్ పట్టణంలోని వివిఎల్ఆర్ ఫంక్షన్ హాల్‌లో పోలీసుల ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం జరిగింది. ఈ సందర్భంగా ఏసిపి మాధవి మాట్లాడుతూ... గతంలో పోలీసులు అనగానే ప్రజల్లో ఒక రకమైన భయంతో కూడిన భావన ఉండేదని, కానీ ప్రస్తుత సమాజంలో పోలీసులు కేవలం శాంతి భద్రతల పరిరక్షణ విషయంలోనే కాకుండా అనేక సమాజ అభివృద్ధి కార్యక్రమాల్లో పాలు పంచుకుంటూ సమాజాన్ని బాగు చేసే మంచి పౌరుని పాత్రలో ఉన్నారని అన్నారు. పోలీసుల ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాలు, శ్రమదానాలు, చట్టాల పై అవగాహన శిబిరాలు, మహిళల సంక్షేమం కోసం షీ టీం ల ఏర్పాటు, సైబర్ క్రైముల నియంత్రణకు చర్యలు, మద్యం మత్తులో జరిగే రోడ్డు ప్రమాదాల నివారణకు చేపట్టే



చర్యలు తీసుకోవడం ద్వారా ప్రజల్లో పోలీసుల గౌరవం పెరిగిందని అన్నారు. ఎంతో మంది పేదవారు రోడ్డు ప్రమాదాలు జరిగిన సందర్భంలో, శస్త్ర చికిత్సలు జరిగే సందర్భంలో రక్తం దొరకక డబ్బులు లేక ఇబ్బంది పడుతున్నారని, వారికి రక్తం అందించే ఉద్దేశంతో పోలీసుల ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం వహించినట్లు తెలిపారు. హుజురాబాద్ డివిజన్ లోని హుజురాబాద్, జమ్మికుంట, వీణవంక, ఇల్లందకుంట, సైదాపూర్, శంకరపట్నం మండలాల నుండి 72 మంది యువకులు రక్తదానం చేయడానికి ముందుకు వచ్చారని అన్నారు. ఇతరులకు చెప్పడమే కాకుండా, ఆచరణలో తాము సైతం ఉండాలనే ఉద్దేశంతో పోలీసు అధికారులందరూ మొదట రక్తదానం చేసినట్లు ఆమె తెలిపారు. రక్తదాన శిబిరంలో పాల్గొని పేదలకు రక్తం అందించే కార్యక్రమంలో పాల్గొని ఉన్న ప్రతి ఒక్కరికి ఆమె ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ ఆర్డీవో సిహెచ్. రమేష్ బాబు, తహశీల్దార్ కే. కనకయ్య, రక్తదానం చేసిన వారిలో ఏసిపి మాధవి తో పాటు టౌన్ సిఐ టి. కరుణాకర్, రూరల్ సిఐ పులి వెంకట్ గౌడ్, హుజురాబాద్ మున్సిపల్ కమిషనర్ కేంసారపు సమ్మయ్య, జమ్మికుంట టౌన్ సిఐ రామకృష్ణ, రూరల్ సిఐ లక్ష్మీనారాయణ, ఎస్ఐ యూనస్ అలీ, ఏఎస్ఐ కమల, పోలీసులు మహేందర్, రాజాబాబు, కృష్ణ, రాజు, రవి, ఐసిటిఎస్ కౌన్సిలర్ సుజాత, శ్రీకాంత్, మహిళా హక్కుల నాయకురాలు పులుగు లత, భూపాల్ రెడ్డి, బి. కిరణ్, నేరెళ్ల మహేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# గ్రామాలలో నీట మునిగిన పంటలను ప్రభుత్వం ఆదుకోవాలి

## - నిధులు మంజూరు చేసిన బ్రిడ్జిలు నిర్మించడంలో నిర్లక్ష్యం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

## - వరదలో మృతి చెందిన పాడి ఆవుల రైతుకు 3లక్షలు పరిహారం ఇవ్వాలి

**సూర్య, చిగురుమామిడి**

చిగురుమామిడి మండలంలోని 17గ్రామాల్లో కురిసిన భారీ వర్షాలకు రైతులు పెద్ద ఎత్తున నష్టపోయారని,ప్రభుత్వం వెంటనే సర్వే చేసి బాధితులను అన్ని విధాల ఆదుకోవాలని సిపిఐ పార్టీ మండల కార్యదర్శి నాగెల్లి లక్ష్మారెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మామిడి అంజయ్యలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మండలంలోని పలు గ్రామాల్లో వర్షాలకు నేలకొరిగిన వరి పంటలను,పత్తి, మొక్కజొన్న పంటలను,దెబ్బ తిన్న రహదారులను, వరదలో కొట్టుకపోయి మృతి చెందిన పాడి పశువులను,వాగులు వంకలను పరిశీలించారు. అనంతరం సిపిఐ,బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ రేకొండ గ్రామంలో గందె రాజేశ్వరి,దుడ్డేల లక్ష్మీనారాయణ,రొంటాల రాజయ్య,గుర్రాల మహేందర్ రెడ్డిల పంట పొలాలను పరిశీలించినట్లు చెప్పారు.ఏరుకొండ రమేష్ కు చెందిన 4ఆవులు వాగులో మృతి చెందగా వారి కుటుంబాన్ని



పరామర్శించినట్లు చెప్పారు.రాష్ట్ర ప్రభుత్వం వెంటనే గ్రామాల్లో నష్టపోయిన రైతుల పంట వివరాలు సర్వే చేసి బాధిత రైతులను వెంటనే అన్ని విధాల ఆదుకోవాలని కోరారు.నష్టపోయిన వరి పంటకు ఎకరాన 50వేలు,పత్తి పంటకు 40వేలు,మొక్కజొన్న పంటకు 30వేల రూపాయలు నష్టపరిహారం చెల్లించాలని వారు డిమాండ్ చేశారు.రేకొండ నుండి ఎక్లాస్ పూర్ వెళ్లే దారిలో బ్రిడ్జి నిర్మించేందుకు మాజీఎమ్మెల్యే సతీష్ కుమార్ 2కోట్ల 27లక్షలు మంజూరు చేస్తే 2సంవత్సరాలు అవుతున్న అతి గతి లేదని మండిపడ్డారు.రేకొండ గ్రామం జలదిగ్బంధంలో చిక్కుకుపోయిందని ప్రజలను పట్టించుకునే వారే లేరని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మామిడి అంజయ్య,సిపిఐ మండల కార్యదర్శి నాగెల్లి లక్ష్మారెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ ముద్రకోల రాజయ్య,రైతు సంఘం మండల అధ్యక్షుడు కోమటిరెడ్డి జైపాల్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ సభ్యురాలు మామిడి రాజేశ్వరి,అల్లెపు సంపత్, సిపిఐ మండల సహాయ కార్యదర్శి పైడిపల్లి వెంకటేష్, బోయిని పటేల్, మొగిలి ఓదెలు, విలాసాగరం అంజయ్య, తమ్మిశెట్టి రవీందర్, మాజీ ఎంపీటీసీ పరకాల కొండయ్య తదితరులు ఉన్నారు.



## మెడికల్ క్యాంప్‌ను సద్వినియోగం చేసుకోవాలి

**- డిజిఎం పి.అరవింద్ రావు**

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి సంస్థ ఆర్జీ-1 ఏరియా లోని సింగరేణి ఏరియా హాస్పిటల్ లో నవంబర్-02వ తేదీన మెడికల్ క్యాంపు నిర్వహించనున్నట్లు ఏరియా అధికార ప్రతినిధి & డిజిఎం (పర్సనల్) పి.అరవింద్ రావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మెడికల్ క్యాంప్‌లో ఒమేగా హాస్పిటల్ నుండి సూపర్ స్పెషాలిటీ వైద్యుల చే ఉద్యోగులకు వైద్య పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా న్యూరాలజీ, కార్డియాలజీ, గ్యాస్ట్రో ఎంటరాలజీ, యురాలజి విభాగాలకు సంబంధించిన వైద్యులు పాల్గొంటారని తెలిపారు. ఈ వైద్య శిబిరం లో అధికారులు, ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు, సిపిఆర్ఎంఎస్ మెడికల్ కార్డులు కలిగిన రిటైర్డ్ ఉద్యోగులు, అధికారులకు కూడా అవకాశం కల్పించినట్లు తెలియజేశారు.



## వృత్తి శిక్షణ కోర్సులకు శిక్షకుల ఎంపిక

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థ ఆర్జీ-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకర రావు ఆదేశాల మేరకు సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో 2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను నిర్వహించనున్న వివిధ వృత్తి శిక్షణ కోర్సులకు శిక్షకుల ఎంపిక కోసం గురువారం సెంటినరీ కాలనీ లోని సేవా భవన్ నందు ఎస్వోటు జిఎం ఎం.రామ్మోహన్, ఇతర కమిటీ సభ్యులు ఐఈడీ డిజిఎం మురళి కృష్ణ, ఫైనాన్స్ డిజిఎం సి.జె.సురేఖ, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, కోఆర్డినేటింగ్ ఆఫీసర్ పి.రాజేశం ముఖాముఖిలు (ఇంటర్వ్యూలు) నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్వోటు జిఎం మాట్లాడుతూ ఈ ముఖాముఖిలో ఆర్జీ-3 ఏరియా ఉద్యోగుల మహిళా కుటుంబ సభ్యులు, పరిసర ప్రాంతాల మహిళలు 31 మంది హాజరయ్యారని, అందులో నుండి అనుభవం, నైపుణ్యం, అర్హతల ఆధారంగా శిక్షకులను ఎంపిక చేయనున్నట్లు తెలిపారు.

## పంట నష్ట పరిశీలనకు అధికారుల పర్యటన

**సూర్య, శంకరపట్నం**



మొంథా తుఫాన్ ప్రభావంతో కురిసిన భారీ వర్షాల కారణంగా మండల వ్యాప్తంగా పంటలు దెబ్బతిన్నాయి. ఈ నేపథ్యంలో నష్టాన్ని అంచనా వేయడానికి గురువారం రెవెన్యూ, వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించారు. తహశీల్దార్ కే. సురేఖ కేశవపట్నం మార్కెట్ యార్డులో నీట మునిగిన వరి ధాన్యాన్ని పరిశీలించారు. పక్కనే ఉన్న గ్రామాల్లో పంట పొలాలు మునిగిపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వ్యవసాయ శాఖ అధికారి వెంకటేష్, వ్యవసాయ విస్తరణాధికారులు కలిసి పలు గ్రామాల్లో పంట నష్టాన్ని అంచనా వేస్తున్నారు. సుమారు 2,000 ఎకరాల్లో పంటలు నీట మునిగినట్లు అధికారులు ప్రాథమికంగా గుర్తించారు. రైతుల పొలాలను వ్యక్తిగతంగా పరిశీలించి వివరాలు నమోదు చేస్తున్నారు. ప్రభుత్వ ఆదేశాలు వచ్చిన వెంటనే పూర్తిస్థాయి నివేదికను సిద్ధం చేస్తామని వెంకటేష్ తెలిపారు. పంట దిగుబడి పై స్పష్టమైన సమాచారం సేకరించి, రైతులకు సరైన నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకుంటామని అధికారులు హామీ ఇచ్చారు.

## వాకర్స్ డే ను జయప్రదం చేయండి

**సూర్య కొత్తపల్లి**

**సూర్య కరీంనగర్ రూరల్**

వాకర్స్ ఇంటర్నేషనల్ డే వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ సుంకరి అల్వార్ దాస్ 96వ జన్మదిన సందర్భంగా 304 డిస్టిక్ కరీంనగర్ జోన్ లో వాకర్స్ డే ఉత్సవాలు ఘనంగా జరుపుకోవాలని కరీంనగర్ 304 జోన్ గవర్నర్ అన్నమనేని సుధాకర్ రావు సమావేశంలో తెలిపారు. ఈ కార్యక్రమంలో గుడిపాటి రమణారెడ్డి, డిజిఈ గొట్టిముక్కల రవీందర్ క్యాబినెట్ సెక్రటరీ బుర్ర జగదీశ్వర్ గౌడ్ చీఫ్ కోఆర్డినేటర్ డిప్యూటీ గవర్నర్లు గడప కోటేష్ కుమార్ సమ్మిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రైతులను ఇబ్బందులు కలిగిస్తే చర్యలు తప్పవు

**- మార్కెట్ చైర్మన్ పుల్లూరి స్వప్న**

**సూర్య జమ్మికుంట**



జమ్మికుంట మార్కెట్ పరిధిలో పరిధిలో రైతులను ఇబ్బందులకు గురి చేస్తే వ్యాపారులపై తగిన చర్యలు తీసుకుంటామని మార్కెట్ చైర్పర్సన్ పుల్లూ రు స్వప్న హెచ్చరించారు భారీ వర్షాలు నే పద్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆమె పరిశీలించారు రైతులు ఎలాంటి ఆందోళనకు గురికావద్దని కొనుగోలు ప్రక్రియలో సమస్యలు ఎదురైతే తమకు సమాచారం అందించాలని సూచించారు ధాన్యం పత్తి విక్రయాలలో వ్యాపారులు నిబంధనలు పాటించాలని సూచించారు రైతులను ఇబ్బందులకు గురి చేయాలని చూస్తే నిబంధన ప్రకారం వారిపై చర్యలు ఉంటాయని తెలిపారు వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో రైతులు తమ సరుకులను ఇంటి వద్దనే నిల్వ చేసుకోవాలని సూచించారు వర్షాలు తగ్గినానంతరం అరబెట్టి శుభ్రపరచిన అనంతరం విక్రయానికి తీసుకురావాలని సూచించారు ఆమె వెంట మార్కెట్ కార్యదర్శి మల్లేశం సిబ్బంది ఉన్నారు.

## పంట నష్టపోయిన రైతులను వెంటనే ఆదుకోవాలి

**- ఎనుగుల అనిల్ డిమాండ్**

**సూర్య, శంకరపట్నం**

మొంథా తుఫాన్ ప్రభావంతో బుధవారం కురిసిన అకాల వర్షాల కారణంగా మండలంలోని పలు ప్రాంతాల్లో రైతులు తీవ్రంగా నష్టపోయారని, పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని బిజెపి మండల అధ్యక్షుడు ఎనుగుల అనిల్ డిమాండ్ చేశారు. గురువారం ఆయన మండల కేంద్రంలోని మార్కెట్ యార్డును సందర్శించి, వర్షపు నీటిలో కొట్టుకుపోయిన ధాన్యాన్ని పరిశీలించి రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తెలుసుకున్నారు. యార్డులో నీరు చేరి రైతుల ధాన్యం మొత్తం తడిసి నష్టపోవడంతో రైతులు విలపించగా వారిని ఓదార్చారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి నష్టపోయిన రైతులను ఆదుకోవాలని, తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని కోరారు.



# రైతులను ప్రభుత్వము ఆదుకోవాలి

**- అకాల వర్షాలకు దెబ్బతిన్న పంట పొలాలు, తడిసిన ధాన్యాన్ని పరిశీలించిన బిజెపి శ్రేణులు**

**సూర్య చందుర్తి**

అకాల వర్షాల వల్ల నష్టపోయిన రైతులను ప్రభుత్వము ఆదుకోవాలని చందుర్తి మండల బిజెపి శ్రేణులు అన్నారు. చందుర్తి మండల కేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాలలో బుధవారం రాత్రి కురిసిన అతి భారీ వర్షానికి తడిసి ముద్దయిన ధాన్యాన్ని వర్షాలకు దెబ్బతిన్న పంట పొలాలను పత్తి పంటను చందుర్తి మండల బిజెపి అధ్యక్షులు మొకిల విజేందర్ ఆధ్వర్యంలో బిజెపి శ్రేణులు గురువారం రోజున పరిశీలించారు. ఈ సందర్భంగా పలువురు వ్యక్తులు మాట్లాడుతూ అకాల వర్షాలతో తడిసిన ధాన్యాన్ని అరబెట్టు కోవడానికి కూడా స్థలాలు లేక రైతులు నానా ఇబ్బందులు పడుతున్నారని ఇంత జరిగినా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వము మొద్దు నిద్రలో ఉన్నదని కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడం మట్టికే



ఉండి ఇప్పటివరకు తూకం వేసిన పాపాన లేదని వరి కోతలు ప్రారంభమై నెల రోజులు గడుస్తున్నా కాంగ్రెస్ ప్రభుత్వము కొనుగోలు విషయంలో ఎందుకు జాప్యం చేస్తుందో తెలువదని ఇప్పటికైనా కళ్లు తెరిచి రైతుల కష్టాలను గుర్తించి కొనుగోలు వేగవంతం చేసి తడిసిన ధాన్యాన్ని సైతం కూడా మిల్లర్లతో మాట్లాడి కొనుగోలు చేయాలని లేనిపక్షంలో రైతుల పక్షాన బిజెపి ధర్నాలు రాస్తారోకలు నిర్వహించి పోరాటాలు చేస్తామని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అకాల వర్షాలకు దెబ్బతిన్న పంట పొలాలను పత్తి పంటలను పరిశీలించి నష్టపోయిన రైతులకు ఎకరానికి 20 వేల రూపాయలు నష్టపరిహారం అందించి రైతులను ఆదుకోవాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వడ్ల కుప్పల పై వాన నీళ్లు ఎలా ఉన్నాయో రైతుల కళ్ళల్లో కన్నీళ్లు అలా ఉన్నాయని రైతుల బాధలు చూడలేకపోతున్నామని ఈ సందర్భంగా ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అల్లాడి రమేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి సిరికొండ శ్రీనివాస్, అసెంబ్లీ కన్వీనర్ మార్త సత్తయ్య, జిల్లా కౌన్సిల్ మెంబర్ పొంచేటి రాకేష్, మండల ప్రధాన కార్యదర్శి పెరుక గంగరాజు, నాయకులు చింతకుంట సాగర్, పెరుక రంజిత్, బోర్ గాయ తిరుపతి, చిర్రం తిరుపతి, తదితర నాయకులు పాల్గొన్నారు.

## నవంబర్ 1న ఛలో హైదరాబాద్ ను విజయవంతం చేయాలి

**- వేములవాడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం**

**సూర్య, వేములవాడ**




భారత అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బి ఆర్ గవాయిపై దాడిని ఖండిస్తూ నవంబర్ 1న తలపెట్టిన చలో హైదరాబాదును ప్రతి ఒక్కరు విజయవంతం చేయాలని వేములవాడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాటాడుతూ పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు హైకోర్టు మాజీ జిపి, బార్ కౌన్సిల్ మెంబర్, మాదిగ లాయర్ ఫెడరేషన్ జాతీయ బృందం న్యాయవాదులు గురువారం వేములవాడ బార్ అసోసియేషన్ కు విచ్చేసి, చలో హైదరాబాద్ ను విజయవంతం చేయాలని కోరడం జరిగిందని, వారి విజ్ఞప్తి మేరకు చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో హైకోర్టు మాజీ జిపి బైరపాక జయకర్, మాదిగ లాయర్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు వి వి రత్నం, వేములవాడ న్యాయవాదులు పొత్తూరు అనిల్ కుమార్, గుండ రవి, నక్క దివాకర్, బొడ్డు గంగరాజు, బీమా మహేష్ బాబు, గుడిసె సుదర్శన్, పొత్తూరు మల్లేశం తదితరులున్నారు.

## భారీ వర్షాల నేపథ్యంలో మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**- కాల్వ శ్రీరాంపూర్ మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్**

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



బంగాళాఖాతంలో అల్ప పీడనంగా ఏర్పడి మోంథా తుఫాన్ ప్రభావంతో రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కాల్వ శ్రీరాంపూర్ మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ అన్నారు.గత నాలుగు రోజుల నుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల పట్ల వాతావరణ శాఖ పెద్దపల్లి జిల్లాకు ఆరంజ్ అలర్ట్ జారీ చేసిన నేపథ్యంలో సాధారణ పరిస్థితి వచ్చేంత వరకు మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సారయ్య గౌడ్ పేర్కొన్నారు. భారీ వర్షాల కారణంగా లోతట్టు ప్రాంతాలకు వరద నీరు చేరి ఇబ్బందులు ఏర్పడిన సందర్భంలో అధికారులకు గాని, తమకు సమాచారం అందించాలన్నారు. ద్విచక్ర వాహనదారులు వరద నీరు వెళ్లే ప్రాంతంలో కల్వర్టులు మరియు రోడ్లపై నీటిమట్టాన్ని చూసి జాగ్రత్తగా దాటా లన్నారు. అవసరమైతే తప్ప ఎట్టి పరిస్థితుల్లో ప్రజలు బయటకు రావద్దని, చెరువులు,కుంటలు, వాగులు, డ్యాం ల వద్దకు చేపల వేటకు వెళ్లవద్దని సూచించారు. చెట్ల కింద, కూలిపోయే పాత ఇండ్ల కింద, శిదిలావస్థలో ఉన్న భవనాల్లో ఉండరాదన్నారు. రైతులు ఎట్టి పరిస్థితుల్లో పొలాల వద్ద విద్యుత్ స్తంభాలను, స్టార్టర్లను ముట్టుకోవద్దని, సాధారణ పరిస్థితి ఏర్పడేంతవరకు ప్రజలు అన్ని విధాలుగా జాగ్రత్తలు పాటించాలని సారయ్య గౌడ్ సూచించారు.

## అకాల వర్షానికి పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకుంటుంది

**- మాజీ ఎంపిపి గోపగోని సారయ్య గౌడ్**

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వశ్రీరాంపూర్ మండలంలోని ఆయా గ్రామాల్లో అకాల వర్షాలకు పంట నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకుంటుందని కాలు శ్రీరాంపూర్ మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ అన్నారు. గురువారం ఆయన స్థానిక నాయకులతో కలిసి మండలంలోని ఇప్పలపల్లి శ్రీరాంపూర్ గంగారం తదితర గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలను సంద ర్శించి తడిసిన ధాన్యాన్ని పరిశీలించారు. అదేవిధంగా పలు గ్రామాల్లో నీట మునిగిన వరి పంటలను సారయ్య గౌడ్ పరిశీలించారు.ఈ సందర్భంగా గోపగోని సారయ్య గౌడ్ మాట్లాడుతూ ఎమ్మెల్యే చింతకుంట విజయ రమ ణారావు ఆదేశాల మేరకు అకాల వర్షానికి నష్టపోయిన పంటలను పరిశీలించడం జరుగుతుందన్నారు. సంబంధిత వ్యవసాయ అధికారులతో పంటలను పరిశీలించి నష్టపోయిన పంటలు ప్రతిపాదనలు సిద్ధం చేసి అట్టి పంట నష్టపోయిన రైతుల ప్రతిపాదనలను ఎమ్మెల్యేకు నివేదిక అందజేస్తా మన్నారు. ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు పంట నష్టపోయిన రైతుల ప్రతిపాదనలు ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయి పంట నష్టపరిహారం అందించేందుకు ప్రత్యేకం గా కృషి చేయనున్నట్లు తెలిపారు. విజయ రమణా రావు గతంలో ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో నీలం తుఫాన్,ఫైలన్ తుఫ్ఫాన్‌లకు రైతులకు పంట నష్టపరిహారం ఇప్పించిన ఘనత ఎమ్మెల్యే విజయ రమణారావుకే దక్కిందన్నారు. రైతుల సంక్షేమమే లక్ష్యంగా ఎమ్మెల్యే పనిచే స్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు గాజనవేన సదయ్య, మండల వ్యవసాయ అధికారి డినాగార్జున, మార్కెట్ వైస్ చైర్మన్ సబ్బని రాజమల్లు,మాజీ సర్పంచులు పాల్గొన్నారు.

## అకాల వర్షానికి ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిండా మునిగిన రైతులు

**- బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాజన్న**

**సూర్య తంగళ్లపల్లి**



తంగళ్ళపల్లి మండలం బస్వాపూర్ గ్రామంలో పంట నష్టాన్ని పరిశీలించిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గజ బింకర్ రాజన్న మాట్లాడుతూ 20 రోజుల నుంచి కోతలు కోసి వడ్ల ఆరబోస్తే ఇప్పటివరకు ప్రభుత్వం రైతుల ధాన్యాన్ని కొనకపోవడం అన్యాయమని,అకాల వర్షానికి ప్రభుత్వం నిర్లక్ష్యానికి నిండా మునిగిన రైతులు,ప్రజా ప్రభుత్వమని చెప్పుకుంటూ రైతుల పట్ల నిర్లక్ష్య ధోరణి అవలంబిస్తూ ఇప్పటివరకు ధాన్యం కొనుగోలు చేయకపోవడం వల్ల నిన్న కురిసిన అకాల వర్షానికి వందలాది క్వింటాళ్ల ధాన్యం నీళ్లపాలు అయిందని,అలాగే చాలా ధాన్యం నాని మొలకెత్తే పరిస్థితి ఏర్పడిందని ఇప్పటికైనా ప్రభుత్వం,అధికారులు స్పందించి తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలి,నీళ్లలో కొట్టుకపోయిన ధాన్యానికి నష్టపరిహారం చెల్లించాలని,తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని, మండలంలో చాలా గ్రామాల్లో ముఖ్యంగా బస్వాపూర్, కట్కూర్, రామచంద్రపుర్, జిల్లెల్ల గ్రామాలలో రైతులు తీవ్రంగా నష్టపోయారని రైతులకు నష్టపరిహారం చెల్లించాలని బిఆర్ఎస్ పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ కర్నె బాలయ్య,మాజీ సర్పంచ్ గౌడిసల ఎల్లం,కందుకూరి రామ గౌడ్, లక్ష్మారెడ్డి,తిరుపతి,బాబు తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిత్యావసర సరుకుల పంపిణీ

**సూర్య, సెంటినరీ కాలనీ**




లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీ కాలనీ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాల్లో భాగంగా నిత్యావసర సరుకుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఎన్.ఆర్.ఐ లు అడ్డూరి శేషి కుమార్, గంజి సాయి కుమార్ లయన్స్ క్లబ్ చేస్తున్నసేవా కార్యక్రమాలను గమనించి కో-ఆర్డినేటర్ మొల్మూరి శ్రీనివాస్ ని సంప్రదించి సహాయం చేయడానికి ముందుకు వచ్చారు. వారి సహకారంతో రత్నాపూర్ గ్రామపంచాయితీ పరిధిలోని రాంనగర్‌లో నివసిస్తున్న నిరుపేద కుటుంబానికి నిత్యావసర సరుకులు, పిల్లలకు బట్టలు అందజేయడం జరిగింది. అనంతరం, క్లబ్ డైరెక్టర్, మాజీ జడ్పీటీసీ గంట వెంకటరమణ రెడ్డి మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ఎల్లప్పుడూ సమాజ సేవలో ముందుంటుంది. అవసరంలో ఉన్న కుటుంబాలకు అండగా నిలవడం మా క్లబ్ యొక్క ప్రధాన బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అడ్మినిస్ట్రేటర్ డాక్టర్ శరణ్య యాదవ్, డైరెక్టర్ దొడ్ల శ్రీనివాస్, కొంక రాజు, దొంతుల సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## పట్ట నష్టపోయిన పొలాలను పరిశీలించిన వ్యవసాయ విస్తరణ అధికారి

**సూర్య వీర్నపల్లి**



వీర్నపల్లి మండల కేంద్రంలోని కంచర్ల గ్రామంలో తుఫాన్ ప్రభావంతో ఈదురు గాలులతో కూడిన కురిసిన భారీ వర్షాలకు వరి పంట నేలమట్టం అయ్యింది, గురువారం వ్యవసాయ విస్తరణ అధికారి ఫజిల్ నేడు కంచర్లలో నేల వాలిన వరి పంటను పరిశీలించారు. ఈ సందర్భంగా వ్యవసాయ విస్తరణ అధికారి ఫజిల్ మాట్లాడుతూ..ఈ సమస్యను పై అధికారుల దృష్టికి తీసుకువెళ్తానని రైతులకు తెలిపారు. వారి వెంట రైతు సంక్షేమ మండల అధ్యక్షుడు మాచర్ల హరీష్, రైతులు తదితరులు ఉన్నారు.

## వెంటనే గంజి వాగు వద్ద గల హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలి

**సూర్య బోయినపల్లి**



గత రెండు రోజులుగా కురుస్తున్న మొంథా తుఫాన్ కారణంగా బోయినపల్లి మండలం స్తంభంపెల్లి గంజి వాగు హై లెవెల్ వంతెన వద్ద తాత్కాలికంగా ఏర్పాటుచేసిన కల్వర్టు కుంగిపోయి ప్రమాదంగా ఉన్నది. బోయినపల్లి నుండి స్తంభంపల్లి మీదుగా వేములవాడకు వెళ్లే ప్రధాన రహదారిపై ప్రయాణం చేసే ప్రజలు జాగ్రత్తగా ఉండాలని బిఆర్ఎస్ నాయకులు అక్కేన పెల్లి కరుణాకర్ తెలిపారు. ముఖ్యంగా హెవీ వెహికిల్స్ మాత్రం ఎట్టి పరిస్థితుల్లో ఈ మార్గం గుండా రాకపోవడం మంచిది అని సూచించారు.ఈ సమస్యపై పలుమార్లు అధికారుల దృష్టికి స్థానిక ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం దృష్టికి తీసుకువెల్లిన ఏలాంటి స్పందన లేకపోవడం ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారన్నారు. వెంటనే బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని కోరారు.

## ప్రభుత్వం వెంటనే వారి ధాన్యం కొనుగోలు ప్రారంభించాలి

**- మాజీ ఎమ్మెల్యే రవిశంకర్**

**సూర్య బోయినపల్లి**



బోయినపల్లి మండలం తడగొండ గ్రామంలోనీ వడ్ల కొనుగోలు సెంటర్ పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్.ఈ సందర్భంగా సుంకే రవిశంకర్ మాట్లాడుతూ అకాల భారీ వర్షాలతో ఒకవైపు చేతికొచ్చిన పంటలు నేలకొరిగి నాశనమై రైతన్నలు తల్లడిల్లుతుంటే మరోవైపు ధాన్యం కొనుగోళ్లలో కాంగ్రెస్ సర్కార్ నిర్లక్ష్యం వల్ల కల్లాల్లో ఉన్న ధాన్యం వర్షంపాలై కన్నీళ్లు పెడుతుంటే జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో బిజీ బిజీగా ఉన్నారు. కనికరం లేని కాంగ్రెస్ మంత్రులు ఇప్పటికైనా ప్రభుత్వం మొండి వైఖరి మానుకొని వడ్లు కొనుగోలు చేయాలని ఆయన తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న మాజీ జడ్పీటీసీ ఉమ కొండయ్య,మాజీ వైస్ ఎంపీపీ కొనుకటి నాగయ్య,మాజీ రైతు సమన్వ య సమితి అధ్యక్షుడు కొనుకటి లచ్చిరెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సత్యనారాయణ రెడ్డి, కవ్వంపెల్లి రాములు,మాజీ సర్పంచులు చిందం రమేష్, గుంటి శంకర్, బిఆర్ఎస్ నాయకులు నిమ్మ శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

# అకాల వర్షాల నష్టం పై ప్రభుత్వం భాద్యత వహించాలి

## -తిమ్మాపూర్ బీజేపీ అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి

**సూర్య తిమ్మాపూర్**

మొంతా తుపాన్ వల్ల కురిసిన అకాల వర్షాలతో తీవ్రంగా జరిగిన నష్టం పై రాష్ట్ర ప్రభుత్వం భాద్యత వహించాలని తిమ్మాపూర్ బీజేపీ అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరా చారి గురువారం నాటి ప్రకటన లో డిమాండ్ చేసారు.కోత కు వచ్చిన వరి పంట లు పూర్తిగా నీట మునిగాయని అటువంటి వరి ధాన్యం చేతికి రాని పరిస్థితుల వల్ల రైతులు తీవ్రంగా నష్టపోయే పరిస్థితి ఉందని పేర్కొన్నారు. ఇప్పటికే కోసి కొనుగోలు కేంద్రాల్లో కుప్పలుగా పోసిన ధాన్యం తూకం వేయకపోవడం తో తడిసిన ధాన్యాన్ని కూడా కోర్రీ లు లేకుండా కొనుగోలు చేయాలని కోరారు.కేవలం ప్రాథమిక అంచనాలు కాకుండా రైతువారిగా వివరాలు సేకరించేలా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. మొంతా తుపాన్ హెచ్చరి కలున్నప్పటికి ప్రభుత్వం నిర్లక్ష్యం గా వ్యవహరించడం వల్లనే కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం వర్షార్పణం అయిందని ఆరోపించారు. దీనికి ప్రభుత్వమే భాద్యత వహించి అట్టి రైతులకు కూడా



బేషరతుగా డబ్బులు చెల్లించాలని డిమాండ్ చేసారు.కొనుగోలు కేంద్రాల్లో రైతులకు అవసరమయ్యే వసతులను కల్పించకుండా అధికార యంత్రాంగం నిర్లక్ష్యం వహించడం పై కూడా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు.వరి తో పాటుగా ఆరుతడి పంటలైటువంటి మొక్కజొన్న, వేరుశనగ ఇతరత్రా పంటలు వేసిన వారితో పాటుగా కూరగాయలు పంటలు నష్ట పోయిన వారికి కూడా నష్టపరి హారం అందించాల్సిందేనని డిమాండ్ చేసారు. పంటలే కాకుండా పశు నష్టం, ఆస్తి నష్టం పై కూడా సమగ్ర విచారణ జరిపి భాధితులకు పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని, ఇందుకు స్థానిక ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ పూర్తి చొరవ తీసుకోవాలని కోరారు.భాధితుల పక్షాన అండగా బీజేపీ అండగా ఉంటుందని పేర్కొన్నారు.తుపాన్ దాటికి నష్టపోయిన వారందరికీ న్యాయం జరిగేలా భాదితులను వెంటతీసుకొని శుక్రవారం స్థానిక తహసీల్దార్ ను కలిసి వినతిపత్రం ఇవ్వనున్నట్లు ప్రకటన లో తెలిపారు.

# మొంథా తుఫాన్ ఉధృతి

- వరద నీటిలో మునిగిన ధాన్యం
- ఆవేదనలో నష్టపోయిన రైతులు

**సూర్య, శంకరపట్నం**



శంకరపట్నం మండలంలో మొంథా తుఫాన్ ప్రభావం తీవ్రంగా కనిపిస్తోంది. బుధవారం రాత్రి కురిసిన భారీ వర్షాలకు కేశవపట్నం, తాడికల్, ముత్తారం గ్రామాల్లోని పంట పొలాలు వరద నీటితో మునిగిపోయాయి. పై గ్రామాల్లోని ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోకి కూడా వరద నీరు చొచ్చుకుపోయింది. రైతులు కష్టపడి కోసి... నిల్వ చేసిన వరి ధాన్యం వర్షపు నీటిలో తడిసి, కొంత భాగం వరద ప్రవాహానికి కొట్టుకుపోయింది. తమ ఏడాది కష్టానికి నీరు పోయిందని రైతులు కన్నీరు మున్నీరై ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కేశవపట్నం వాగులో నీటి ప్రవాహం అత్యధికంగా పెరగడంతో వాగు ఒడ్డున ఉన్న పంట పొలాలు పూర్తిగా నీటమునిగాయి. వరద నీటి తీవ్రతకు రైతుల కరెంటు మోటార్లు, సాగు పరికరాలు కూడా కొట్టుకుపోయాయి. కేశవపట్నం గ్రామానికి చెందిన రైతు తిరుపతి కి చెందిన రెండు గేదెలు వాగులో కొట్టుకుపోయి. గల్లంతైన ఘటన స్థానికంగా విషాదాన్ని కలిగించింది. భారీ వర్షాల కారణంగా గద్దపాక ఎస్సీ కాలనీ, అరకండ్ల, మెట్ పల్లి గ్రామాలకు రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. గ్రామాల్లో రహదారులు చెరువుల్లా మారిపోవడంతో ప్రజలు ఇళ్లలోనే చిక్కుకుపోయారు. వర్షపు నీరు ఇళ్లల్లోకి చేరి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. విద్యుత్ సరఫరా కూడా అంతరాయం కలిగినందున రాత్రి వేళ పరిస్థితి మరింత దారుణంగా మారింది. పంటలు, పశువులు, ధాన్యం నష్టపోవడంతో రైతులు తీవ్ర నిరాశలో ఉన్నారు. "మా కష్టం అంతా నీటిలో కలిసిపోయింది" అంటూ ప్రభుత్వం వెంటనే సహాయ చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేస్తున్నారు.





# నేడు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో 2కే రన్

**సూర్య, వేములవాడ**

వేములవాడ పోలీస్ వారి అధ్యర్యంలో శుక్రవారం సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా రాష్ట్రీయ ఎక్త దివాస్ -2025- రన్ ఫర్ యూనిటీ - 2 కె రన్ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ రన్ మల్లారం రోడ్డు చౌరస్తా వద్ద నుండి ఉదయం 7 గంటలకు ప్రారంభం అవుతుందని పేర్కొన్నారు. వేములవాడ పట్టణ మండల ప్రింట్ మీడియా, ఎలక్ట్రానిక్ మీడియా, యువకులు, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గోని, కార్యక్రమం విజయవంతం పిలుపునిచ్చారు.




# అకాల వర్షానికి నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

## - బిజెపి జిల్లా అధ్యక్షుడు కృష్ణారెడ్డి

**సూర్య, హుజురాబాద్ రూరల్**



అకాల వర్షానికి జిల్లా వ్యాప్తంగా నష్టపోయిన రైతులను యుద్ధ ప్రాతిపదికన ఆదుకోవాలని, తడిసిన ధాన్యం ఏ కండిషన్ లో ఉన్న కూడా రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేయాలని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి అన్నారు. గురువారం హుజురాబాద్ మండలం జూపాక గ్రామంలో అకాల వర్షానికి దెబ్బతిన్న రోడ్లను, పంట పొలా లను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అకా ల వర్షానికి చేతికి వచ్చిన పంట పూర్తిగా దెబ్బతిందని, అనేక ప్రాంతా ల్లో పంట పొలాలు నీటిలో మునిగిపోయి రైతాంగానికి తీవ్ర నష్టం వాటిల్లిం దన్నారు. అనేక ప్రాంతాల్లో వడ్ల కుప్పలు వర్షాలకు కొట్టుకపోయాయని తెలిపారు. కొనుగోలు కేంద్రాలకు పంటను తీసుకువచ్చిన అటువైపుగా అధికారులు రాలేని పరిస్థితులు, పంట కొనుగోలు చేయలేని దుస్థితి ఉంద న్నారు. రాష్ట్ర ప్రభుత్వం పంట కొనుగోలు పై చేస్తున్న అలసత్వం, నిర్లక్ష్యం కారణంగా నేడు రైతులు తీవ్రంగా నష్టపోయే పరిస్థితి తలెత్తింద న్నారు. జిల్లా వ్యాప్తంగా పంట నష్టపోయిన రైతులను ఆదుకోవడానికి తక్షణం చర్య లు చేపట్టాలని, అలాగే తాలు, తరుగు, తేమ పేరిట రైతాం గాన్ని వేధిం చకుండా, ఇబ్బంది పెట్టకుండా పంట ఏ స్థితిలో ఉన్న కొను గోలు చేయా లని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు రాముల కొమురయ్య, ప్రధాన కార్యదర్శి మోడెపు వినయ్, ఉపాధ్యక్షులు ముప్పు మహేష్, కార్యదర్శి చిదురా శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు కేసిరెడ్డి విజేందర్ రెడ్డి, యువ మోర్చా అధ్యక్షులు నరెడ్ల చైతన్య రెడ్డి, జూపాక బూత్ అధ్యక్షులు తాళ్ళపల్లి శ్రీనివాస్, పంజాల గణేష్ పాల్గొన్నారు.

# విజిలెన్స్ అవగాహన వారోత్సవాలు

**సూర్య, హుజురాబాద్**




హుజురాబాద్ ఆర్టీసీ డిపోలో గురు వారం విజిలెన్స్ అవగాహన వారోత్సవాలను నిర్వహించారు. ఈనెల 27 నుండి నవంబర్ 2వ తేది వరకు వీటిని నిర్వహిస్తారని, ఆర్టీసి సిబ్బందికి అవగాహన కల్పించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్ర మంలో జోన్ విజిలెన్స్ ఆఫీసర్ ఎం. రవీందర్, డిపో మేనేజర్ వి. రవీంద్ర నాథ్, డిపో హెడ్ కానిస్టేబుల్ బి. రవిందర్ రెడ్డి, ఎస్టిఐ లోకిని సారయ్య, సూపర్ వైజర్ ఎల్.వి. రాజం, కానిస్టేబుల్ స్రవంతి, గ్యారేజ్ ఉద్యోగులు కుడికాల అశోక్ బాబు, అశోక్ పాల్గొన్నారు.

# పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ను కలిసిన పాషా

**సూర్య మెట్‌పలి**

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ను పట్టణ మాజీ కాంగ్రెస్ అధ్యక్షుడు మహ్మద్ ఖుతూబోద్దిన్ పాషా మర్యాదపూర్వకంగా కలిశారు. గురువారం సాయంత్రం పట్టణంలో ఓ ప్రైవేట్ కార్యక్రమానికి హాజరయ్యేందుకు వచ్చిన మహేష్ కుమార్ గౌడ్ పాషా కలసి శాలువాతో సన్మానించారు ఈ కార్యక్రమంలో పలువురు ఉన్నారు.

# ప్రభుత్వాలు మారినా పోలంపల్లి పరిస్థితి మారలేదు

## - సిపిఐ నాయకుడు బోయిని తిరుపతి

**సూర్య తిమ్మాపూర్**



కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం పోలంపల్లి గ్రామంలో నిన్నటి నుండి కురుస్తున్న భారీ వర్షాల కారణంగా వరద ఉధృతికి ఎస్సీ కాలనీ సమీపంలోని లో లెవెల్ బ్రిడ్జి అడుగుభాగం పూర్తిగా కొట్టుకుపోయి, ఇసుక ట్రాక్టర్ మధ్యలోనే ఇరుక్కుపోయింది.ఈ బ్రిడ్జి గతంలోనూ వరదల వల్ల దెబ్బతిన్నా, అధికారులు తాత్కాలికంగా మట్టి పోసి రోడ్డు చదును చేసి నిర్లక్ష్యంగా వది లేశారని సిపిఐ తిమ్మాపూర్ మండల కార్యదర్శి బోయిని తిరుపతి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయన మాట్లాడుతూ, "ప్రభుత్వాలు మారుతు న్నాయి కానీ పోలంపల్లి సమస్య మాత్రం అలాగే ఉంది. మానకొండూర్-హుస్నాబాద్ ప్రధాన రహదారిపై ఉన్న ఈ బ్రిడ్జి వల్ల మొగిలిపాలెం, మన్నెంపెల్లి, బొమ్మ నపల్లి, పోలంపల్లి గ్రామాల ప్రజలు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుత ున్నారు. రైతులు, పశువుల కాడిదారులు నిత్యజీవనంలో కష్టాలు ఎదుర్కొం టున్నారు," అన్నారు.అధికారులు, ప్రజా ప్రతినిధులు తక్షణమే స్పందించి స్థిరమైన పెద్ద బ్రిడ్జి నిర్మాణం చేప ట్టాలని బోయిని తిరు పతి డిమాం డ్ చేశారు.ఈ కార్యక్రమంలో గొట్టిపర్తి సమ్మయ్య, ఉప్పారపు సంపత్ రెడ్డి, సంపత్, పడాల సది, దోబ్బల రాజమల్లు పాల్గొన్నారు

# వర్షాలకు నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

## - బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు సంపత్ రావు

**సూర్య జమ్మికుంట**

రెండు రోజులుగా కురిసిన భారీ వర్షాలతో జిల్లాలో పంటలు నీట మునిగి అనేకమంది రైతులు తీవ్రంగా పోయారని, వారిని రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు కోరారు. ప్రభుత్వ రంగ సంస్థల ద్వారా వరి ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని చెప్పిన రాష్ట్ర ప్రభుత్వం సెంటర్లను ఓపెన్ చేసి చేతులు దులుపుకుందని సంపత్ రావు దుయ్యబట్టాడు. రైతులకు కావలసిన కనీస సదుపాయాలు కల్పించ డంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. గతంలో వరి ధాన్యం కొనుగోలు సమయంలో వర్షాలు పడి ధ్యానం మొత్తం తడిసి రైతులు త్రీవ్రంగ నష్టపోయారని, దాన్ని దృష్టిలో ఉంచుకొని ఈసారి కొనుగోలు సెంటర్లకు వరి ధాన్యం తెచ్చిన రైతులకు సరిపడా టార్పాలిన్ లు ఇవ్వవలసి వుండేదని, కానీ ఆ రకంగా రాష్ట్ర ప్రభుత్వం ఆలోచించ కపోవడం దురదృష్టకరమని అన్నారు. రెండు రోజులుగా కురిసిన వర్షాలతో రాష్ట్రంలోని రైతులు నష్టపోయి తీవ్ర ఆందోళన చెందుతుంటే, రాష్ట్ర ప్రభుత్వం మాత్రం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నదని, రైతు ప్రభుత్వం అంటే ఇదేనా అని సంపత్ రావు ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరిచి వెంటనే పంట నష్టం పై వ్యవసాయ అధికారులతో సర్వే చేపించి నష్టపోయిన రైతులను ఆదుకోవాలని కోరారు. లేనట్లయితే రైతాంగానికి అండగా బిజెపి ఉద్యమిస్తుందని సంపత్ రావు రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# వరి ధాన్యం కొనుగోలు సెంటర్లను సందర్శించిన మార్కెట్ కమిటీ

## - తిరుమల

**సూర్యరామడుగు**



చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆదేశానుసారం మొంథా తూఫాన్ కారణంగా కురిసిన భారీ వర్షాల వల్ల ఐకెపి సింగిల్ విండో కోనుగోలు కేంద్రాలలో వర్షం వల్ల తడిసిన వరి దాన్యం కుప్పలను గోపాల్రావుపేట మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మర వేణి తిరుమల తిరుపతి గోపాలరావు పేట లక్ష్మీపూర్ రామడుగు వెంకట్రావుపల్లి ధాన్యం కొనుగోలు కేంద్రాలనుసందర్శించారు. తడిసిన దాన్యం వల్ల రైతులు ఆందోళన చెందవద్దని తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కోనుగోలు చేయలని కలెక్టర్ దృష్టికి తీసుకవేళ్తామని రైతులకుధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆధికారి సుధారాణి కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రదాన కార్యదర్శి పంజాల శ్రీనివాస్ గౌడ్ నాయకులు శనిగరపు స్వామి, కత్తి మధు, మార్కొండ నర్సింహరెడ్డి, కటుకం మనీష్ చింతపంటి ఆశోక్ పూసాల వేణు వర్ధన్ వినయ్ శనిగరపు సంతోష్ పాలోన్నారు.

# విగ్రహాల ఊరేగింపులో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలి

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలోని పాండవుల గుట్టపై నూతనంగా నిర్మించి అయ్యప్ప స్వామి తదితర విగ్రహాల ప్రతిష్ట కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఉదయము శ్రీరాంపూర్ మండల కేంద్రంలో విగ్రహాల ఊరేగింపు కార్యక్రమం కొనసాగుతుందని అందులో భక్తులు అధిక సంఖ్య లో పాల్గొనాలని అయ్యప్ప సేవా సంఘం సభ్యులు తెలిపారు.నవంబర్ మూడున ప్రతిష్టించబోతున్న అయ్యప్ప, గణపతి, మాలికాపురోత్తమాంబ ,నాగరాజు, సుబ్రహ్మణ్య స్వామి,నవగ్రహాలు,కరుప్ప స్వామి , అలాగే పంచముఖ హనుమాన్ విగ్రహాలను ఈనెల 31న శుక్రవారం ఉదయం 7 గంటల 30 నిమిషాలకు శ్రీరాంపూర్ లోని గ్రోమోర్ ఎదురుగాగల రెడ్డి కమ్యూనిటీ హాల్ నుండి అయ్యప్ప గుడి వరకువిగ్రహాల ఊరేగింపు ఉన్నందున భక్తులందరూ మంగళ హారతులతో, కొబ్బరికాయలతో ఈ విగ్రహాల ఊరేగింపులో పాల్గొని సకల దేవతల కృపకు పాత్రులు కాగలరని అయ్యప్ప సేవా సంఘం సభ్యులు కోరారు.